జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 01 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 85 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:43 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృడ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## శశిథరూర్ దౌత్య విజయం

**కొలంబియా సంతాప ప్రకటన వెనక్కు**

న్యూఢిల్లీ,మే31(ప్రజాజ్యోతి): ఉగ్రవాదంపై పాక్ వైఖరిని ఎండగడుతూ కొలంబియాలో పర్యటిస్తున్న భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందం దౌత్యం ఫలించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడిలో మరణించిన వారికి సంతాపం తెలిపిన

మిగతా 2లో..

## భారత్ బంద్‌కు పిలుపు

**మావోయిస్టులపై వేట.. నంబాల ఎన్‌కౌంటర్..**

**నిరసనగా జూన్ 10న భారత్ బంద్‌కు పిలుపు**

**మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ పేరుతో లేఖ విడుదల**

రాయ్‌పూర్,మే31(ప్రజాజ్యోతి): వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యమని కేంద్రం పనిచేస్తున్న విషయం తెలిసిందే.

మిగతా 2లో..



## పోరాటంలో నష్టం జరగడం సాధారణమే

- జెట్స్ కూలిపోవడం ముఖ్యమైన విషయం కాదు
- వెంటనే వ్యూహాన్ని మార్చి పైచేయి సాధించాం
- ఎయిర్ నష్టాలపై చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్
- పాక్ 600 డ్రోన్ల ప్రయోగం.. అన్నింటినీ కూల్చేశాం
- బీఎస్ఎఫ్ గుజరాత్ ఐజీ అభిషేక్ పాఠక్

న్యూఢిల్లీ,మే31(ప్రజాజ్యోతి): ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత్ కొన్ని ఎయిర్ నష్టాలను చవిచూసినట్లు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ శనివారం అంగీకరించారు. అయితే, భారత్‌కి చెందిన 6 ఫైటర్ జెట్స్‌ని కూల్చేశామనే పాకిస్తాన్ వాదనల్ని మాత్రం ఆయన తిరస్కరించారు. అవి పూర్తిగా తప్పు అని చెప్పారు. తొలిసారిగా, సైన్యం భారత్ కొన్ని విమానాలు కోల్పోయినట్లు ధ్రువీకరించింది. పాకిస్తాన్‌తో జరిగిన ఘర్షణల్లో మొదటి రోజు ఎయిర్ నష్టాలను చవిచూసిన తర్వాత

మిగతా 12లో..



## అట్టహాసంగా అందాల పోటీలు ప్రారంభం

హైదరాబాద్,మే31(ప్రజాజ్యోతి): ప్రపంచ సుందరి-2025 ఫైనల్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. బాలీవుడ్ తారల ప్రదర్శనల నడుమ హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా అంగరంగ వైభవంగా ఈ పోటీలు మొదలయ్యాయి. మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని సొంతం చేసుకునేందుకు 108 దేశాల అందాల భామలు పోటీ పడిన విషయం తెలిసిందే. ఇప్పటికే పలు పోటీల్లో సత్తా చాటి 16 మంది క్వార్టర్స్‌కు ఎంపికయ్యారు. చివరి రౌండ్‌లో అమెరికా-కరేబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా-ఓషియానా ఖండాల నుంచి ఒక్కొక్కరిని ఎంపిక చేస్తారు. ఈ నలుగురిలో తుది ప్రశ్న ద్వారా న్యాయనిర్ణేతలు మిస్‌వరల్డ్‌ను ప్రకటించనున్నారు. ఫైనల్ పోటీలకు జడ్జిలుగా జడ్జిలుగా.. జూలియా మోర్లీ, సోనూ సూద్, సుధా రెడ్డి, రానా దగ్గుబాటి, జయేష్ రంజన్, మనూషి చిల్లర్, నమ్రత శిరోద్కర్, డోనా వాల్ష్ వ్యవహరిస్తున్నారు. తెలంగాణ చేనేత వస్త్రాలతో రూపొందించిన భారతీయ సంప్రదాయ వస్త్రాలతో కంటెస్టెంట్‌లు ఆకట్టుకున్నారు. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, సీఎం కుటుంబ సభ్యులు, రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం

**నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటిచెప్పాం**

ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధిచెప్పాం

భోపాల్ పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మోడీ




భోపాల్,మే31(ప్రజాజ్యోతి): పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీశక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశనాన్ని వారే కొనితెచ్చుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదులే కాదు.. వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రధాని పేర్కొన్నారు. మహిళల సిందూర్ తుడిచేస్తే ఏం జరుగుతుందో చేసి చూపామని అన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా..'ఆపరేషన్ సిందూర్'లో పలువురు మహిళా అధికారిణులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్

మిగతా 2లో..

## 4న సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన

**కొలిక్కి రానున్న పిసిసి కార్యవర్గ కూర్పు**

హైదరాబాద్,మే31(ప్రజాజ్యోతి): సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన జూన్ 4వ తేదీన ఉండనుంది. జూన్ 4వ తేదీన రావాలని సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌లకు ఏఐసిసి అగ్రనేతలు సూచించినట్టుగా సమాచారం. అదేరోజు పిసిసి కార్యవర్గ కూర్పుతో పాటు మంత్రివర్గ విస్తరణ ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు

మిగతా 12లో..

## గోసంరక్షణ, నిర్వహణ సులువుగా

# గోశాలల ఏర్పాటు

**రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ**

**పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి**

- కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి
- తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన చేయండి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్,మే 31(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ-పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు.

మిగతా 2లో..

# కేసీఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు

- కేసీఆర్‌కు జాగృతి, బీఆర్ఎస్ రెండు కళ్లు
- బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడీ
- ఎపికి అనుకూలంగా రేవంత్ మౌనం
- నోటీసులపై 4న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా
- తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ
- నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,మే31(ప్రజాజ్యోతి): కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని కవిత అన్నారు. కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై జూన్ 4న పెద్ద ఎత్తున ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తామని

మిగతా 12లో..




## కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

**వారితో ప్రజలకు ఏం ఉపయోగం?**

**కాంగ్రెస్ డైరెక్షన్‌లో నడుస్తున్న కల్వకుంట్ల వ్యవహారం**

**సైన్యం ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తున్న సీఎం రేవంత్**

**మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్**



కరీంనగర్,మే 31(ప్రజాజ్యోతి): భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ (అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా-భారాస ఎప్పుడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా ఉండేందుకు మా పార్టీతో కలిసేందుకు ప్రయత్నించారు. అవినీతి భారాసతో

మిగతా 12లో..

## కాళేశ్వరంపై 2న పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని బీఆర్ఎస్ నిర్ణయం**

హైదరాబాద్,మే31(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ

1

## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో స్కామ్

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్,మే 31(ప్రజాజ్యోతి): ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్కామ్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ ప్రభుత్వ పాలనలో గురుకులాలు

మిగతా 12లో..

## దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డల సేవలు

**తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే మా అభిమతం**

- ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మావిధానం
- ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ కార్యక్రమంలో కేటీఆర్



హైదరాబాద్,మే31(ప్రజాజ్యోతి): దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.

మిగతా 12లో..

# సంపాదకీయం

## తెలంగాణ అభివృద్ధి ఎజెండా కావాలి !

తెలంగాణ ఏర్పడి 11 ఏళ్లు పూర్తయ్యాయి. ఇంకా అనేకానేక సమస్యలు ఉన్నాయి. ఉమ్మడి ఎపితో పోలిస్తే సమస్యలు కూడా బాగా పెరిగాయి. అప్పుల భారం ప్రభుత్వాన్ని కదలనీయడం లేదు. ఉన్నంతలో మెరుగైన పాలన ఇవ్వాల్సిన అవసరం సిఎం రేవంత్ రెడ్డిపై ఉంది. ఎప్ఉడూ రాని అవకాశం రేవంత్ రెడ్డికి వచ్చింది. దీనిని అవకాశంగా తీసుకుని తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా పనిచేయాలి. అయితే కాంగ్రెస్‌లో పేరుకే మంత్రులు అయినా..అంతా ముఖ్యమంత్రి లాగే వ్యవహరిస్తారు. సిఎంకు ఇవ్వాల్సిన గౌరవం అంతంత మాత్రమే. ఈ క్రమంలో పార్టీపైనా, ప్రభుత్వంపైనా రేవంత్ రెడ్డి ఇంకా పట్టు సాధించలేదు. దుబారా ఖర్చులపై కెసిఆర్‌ను నిందించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడుచేస్తున్నది కూడా అదే. దుబారా ఖర్చులను తగ్గించకుంటే అప్పుల ఊబిలోంచి బయటపడలేం. ఓటు బ్యాంక్ రాజకీయాలు పక్కన పెట్టి నేలపై నడిచేలా చేసుకోవాలి. జూన్ 2న అవతరణ దశాబ్ది దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ కఠిన నిర్ణయాలతో తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ముందుకు సాగాలి. వివిధ రంగాల్లో గట్టి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు వేయాలి. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూనే తెలంగాణ ముఖచిత్రం మార్చేలా నిర్ణయాలకు శ్రీకారం చుట్టాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన, అవలంబించిన అన్ని విధానాలను సమీక్షించుకుని ముందుకు సాగడం అలవర్చుకోవాలి. సిఎం రేవంత్‌పై ప్రజలు విశ్వాసాన్ని ఉంచినందున.. అందుకు తగ్గట్లుగా హామీలను నెరవేర్చే బాధ్యతలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. తెలంగాణ కోటి రతనాల వీణగా భాసిల్లా లంటే అందుకు కావలసిన సంకల్పబలాన్న చాటాలి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి.ఉచిత విద్యుత్ పథకం మంచిదే అయినా సమీక్షించుకుని పక్కాగా అమలు చేయాల్సి ఉంది. ఉచిత విద్యుత్‌కు విఘాతం కలిగించకుండా మీటర్లు పెట్టి విద్యుత్ వాడకాన్ని లెక్కించుకోవడం అన్నది అకౌంటబులిటీని తెలియ చేస్తుంది. ఇదే తరహాలో తెలంగాణలో మీటర్లు పెట్టి ఏ రైతులకు ఎంత పొలం ఉంది.. వారు ఏ పంటలు వేస్తున్నారో లెక్కలు తీయాలి. ఏ పంటకు ఎంత విద్యుత్ అసవరమో అన్నది గుణించాలి. అన్నింటికి మించి పాతబస్తీలో అక్రంగా వాడుతున్న కరెంట్‌పై కన్నేయాలి. ఇలా దౌర్జన్యం చేస్తున్న వారిని పట్టుకుని కేసులు పెట్టాలి. దొంగ కరెంట్ వాడకం అన్నది నేరంగా గుర్తించి, దీనిని అరికట్టగలగాలి. లేకుంటే బిల్లులు కట్టే వారిపైనే అధిక భారం పడుతూ పోతోంది. ఇదే సందర్భంలో ఖజనాకు భారంగాను, ప్రజలకు భారంగానూ మారుతున్న పథకాలను సమీక్షించుకోవడంలో తప్పులేదు. విద్యుత్ వాడకంపై నియంత్రణ లేకుంటే ఉచిత పథకాలు మెడకు చుట్టుకుంటాయి. ఇదే సందర్భంలో దుబారాను అరికట్టకపోతే మరింత భారం తప్పదు. ఇది ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్తిస్తుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నర పనితీరును పరిశీలిస్తే.. ప్రజా స్వామ్యయుతంగా ముందుకు సాగుతున్నదనే చెప్పాలి. కలిసి చర్చించిడం, ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. అలాగే పైనుంచి కాంగ్రెస్ అధిష్టానం కర్ర పెత్తనం కారణంగా స్వతంత్రించి నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోంది. తెలంగాణ ఏర్పడ్డ తొమ్మిదన్నరేళ్ల కెసిఆర్ పాలనలో అఖిలపక్షాలు లేవు. సంప్రదింపులు లేవు. చర్చలు లేవు. ఏదైనా ఏకపక్ష నిర్ణయాలు... ఫామ్‌హౌజ్ చర్చలు అన్నచందంగా పాలనసాగింది. ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన కల్వకుంట్ల వారు ఇప్పుడు ప్రజల గురించి మాట్లాడడం ప్రజలు కూడా జీర్ణించుకోలేక పోతున్నారు. ఇకపోతే ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని చర్చించాలి. ప్రజలకు తెలియచేయాలి. ఏకపక్ష నిర్ణయాలు సరికాదని గుర్తించాలి. సిఎం రేవంత్ రెడ్డి కూడా మున్ముందు మరింత పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా నిర్ణయాలు తీసుకుని ఆదర్శ పాలనకు శ్రీకారం చుట్టాలి. పథకాలతో పాటు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని సిఎం రేవంత్ పలుసందర్భాల్లో ప్రస్తావిస్తూనే ఉన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకునే పథకాలు సాగాలి. దుబారా ఖర్చులు తగ్గించాలి. ఇక పాలనా పరంగా ఉన్న అనేకానేక సమస్యలను కూడా ప్రజా ప్రతినిధులు, క్షేత్రస్థాయి నాయకులతో చర్చించి నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మేలు జరిగేలా చేయాలి. ఏయే అంశాలపై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో వాటిని ముందుకు చర్చించాలి. తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత దశాబ్ద కాలం పరిశీలిస్తే సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజలకు సంబంధం లేకుండా పాలన చేశారు. దీంతో అప్పులు చేసి తెలంగాణను అథఃపాతాళానికి నెట్టారు. కాళేశ్వరం లాంటి నిర్మాణాలు గుదిబండగా మారాయి. దీనిపై మాట్లాడితే.. తెలంగాణ పరువు తీస్తున్నారని కెటిఆర్, హరీష్ రావులు అంటున్నారు. అప్పులు చేసినట్లు చెబితే తప్పెలా అవుతుందో చెప్పాలి. ప్రధానంగా సాగునీటి రంగంలోనూ, విద్యుత్ రంగంలోనూ కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పి, ఆయా రంగాల్లో పెద్ద ఎత్తున అప్పులను చేశారు. ఆర్థిక పరమైన నిర్ణయాల్లో విచ్చలవిడి కారణంగా రాష్ట్రంలో మరిన్ని సమస్యలకు దారితీసింది. ఇప్పుడు అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుదిబండగా మారింది. ఈ సమస్యలపై రేవంత్ ప్రత్యేక దృష్టి సారించాల్సి అవసరం ఉంది. ఇక రైతు రుణమాఫీ అన్నది కూడా నిరంతరాయంగా కొనసాగించడం సరికాదు. రైతులకు కావాల్సింది మాఫీలు కాదు.. పంటలు పండగానే కొనుగోలుచేసి వారు రోడ్డెక్కకుండా చేయగలగాలి. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా సాగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. రైతులు రోడ్డెక్కి ఆందోళనలుచేస్తుంటే అక్కడికి వెళ్లి రైతులను పరామర్శించి సమస్య తెలుసుకోవడంలో అధికారులు విఫలం అవుతున్నారు. ఇకపోతే వర్షాల సీజన్ త్వరగా ప్రారంభం అయినందున విత్తనాలు, ఎరువుల అందుబాటులో ఉంచాలి. ఏ పొలంలో ఏ పంట వేయాలన్నది క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారుల ద్వారా చెప్పించాలి.అదేపనిగా వరి వేయడం కాకుండా డిమాండ్ ఉన్న పంటలను పండించేలా..వాటిని కొనుగోలు చేస్తామన్న భరోసాను రైతులకు కలిగించాలి. మార్కెట్ యార్డులు, రైతు సంఘాలను బలోపేతం చేయాలి. కెసిఆర్ హయాంలో రైతుబంధు సమితి నేతలు ఏనాడూ క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతుల సమస్యలపై ఆరా తీయలేదు. అలాకాకుండా రైతులు ఏం కోరుకుంటున్నారో చేయగలగాలి. క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని పనిచేయని ఉత్సవ విగ్రహం లాంటి నేతలను పక్కన పెట్టాలి. అలాగే ఉచిత విద్యుత్‌పైనా నియంత్రణ ఉండాలి. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగాన్ని అంచనా వేయాలి. అలాగే వ్యవసాయానికి నిజంగానే ఎంత కరెంట్ అవసరమో అంతే ఉచితంగా ఇవ్వాలి. దుబారాకు కళ్లెం వేయకపోతే దాని ప్రభావం కూడా ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా ఉంటుంది. ఉచిత బస్సులను కూడా తాహతును బట్టి,పేద,బడుగు మహిళలకే పరిమితం చేయాలి. అప్పుడే దానికి అర్థం పరమార్థం ఉంటుంది.

## శశిథరూర్ దౌత్య విజయం

మొదటిపేజీ తరువాయి..

కొలంబియా ప్రభుత్వం తాజాగా యూటర్న్ తీసుకుంది. పాక్‌కు తెలియజేసిన సంతాప ప్రకటనను వెనక్కి తీసుకుంది. దీనిపై కొలంబియా టీమ్‌కు సారథ్యం వహిస్తున్న కాంగ్రెస్ నేత శశిథరూర్ సంతోషం వ్యక్తం చేసింది. అప్పట్లో పాక్‌కు సంతాపం తెలుపుతూ కొలంబియా చేసిన ప్రకటనపై శశిథరూర్ అసహనం వ్యక్తం చేశారు. శశిథరూర్ బృందం తమ పర్యటనలో భాగంగా కొలంబియా విదేశాంగ ఉప మంత్రి రోసా యెలాండ్ విల్లావెసెన్సియోతో భేటీ- అయింది. పహల్గాం ఉగ్రదాడి, భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ వివరాలను సమగ్రంగా తెలియజేసింది. దీంతో పరిస్థితులపై తమకు పూర్తి అవగాహన వచ్చినట్టు- యెలాండ్ ప్రకటించారు. పాక్‌పై చేసిన ప్రకటనను వెనక్కి తీసుకుంటున్నట్టు- తెలిపారు. కొలంబియా నిర్ణయంపై గన్ క్లబ్‌లో జరిగిన ది కొలంబియా కౌన్సిల్ ఆన్ ఇంటర్నేషనల్ రిలేషన్స్, సెలెక్ట్ పొలిటికల్ అనాలసిస్ట్ అండ్ డిఏ÷-లొమేట్స్ సమావేశంలో శశిథరూర్ కృతజ్ఞతలు తెలిపారు.



# పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం



మొదటిపేజీ తరువాయి..

మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో భారత కుమార్తెల బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులు చేసినప్పుడు అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని మహిళా బీఎస్ఎఫ్ (ఇ÷ూఎ) బృందం మూడు రోజుల పాటు- అఖ్నూర్‌లోని చూడలేదు. మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే



తమ ఫార్వర్డ్ పోస్టులపై పోరాడారని కీర్తించారు. మన సంప్రదాయంలో 'సిందూర్'.. 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల అతిపెద్ద విజయమని ప్రధాని వ్యాఖ్యానించారు.భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇండౌర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ- కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు. మధ్యప్రదేశ్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. కొన్నింటికి శంకుస్థాపన చేశారు.మధ్యప్రదేశ్‌లో తొలి మెట్రో రైలు సర్వీస్ ఇండోర్ మెట్రోను కూడా ఆయన ప్రారంభించారు. ఇందులో 28 స్టేషన్లు ఉన్నాయి. రూ.7,500 కోట్లతో ఈ ప్రాజెక్టుకు ఖర్చవుతుందని అంచనా. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులన్నీ మధ్యప్రదేశ్‌లో సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని అన్నారు.

## భారత్ బంద్‌కు పిలుపు

మొదటిపేజీ తరువాయి..

ఇందుకోసం ఆపరేషన్ కగార్‌ను ప్రారంభించింది. ఇది గతేడాది నుంచి ఆపరేషన్ ఊపందుకుంది. మావోయిస్టు కీలక నేతలను భద్రతా దళాలు మట్టబెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మావోయిస్టుల నుంచి ఓ లేఖ బయటకు వచ్చింది. ఆ లేఖలో మావోయిస్టు కేంద్ర కమిటీ జూన్ 10న భారత్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు- పేర్కొన్నారు. నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా భారత్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు రాసుకొచ్చారు.. మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ పేరుతో లేఖ విడుదల చేశారు. ఛత్తీస్‌ఘడ్‌లోని అబూజ్‌మడ్ అడవులు ఇన్నాళ్లు మావోయిస్టులకు కీలక స్థావరాలుగా ఉన్నాయి. కానీ అక్కడికి కూడా భద్రతా బలగాలు చొచ్చుకెళ్తున్నాయి. దట్టమైన అడవుల్లో అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ.. భద్రతా బలగాలు ముందుకెళ్తున్నాయి. ఫలితంగా తరచూ ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. పదుల సంఖ్యలో మావోయిస్టులు చనిపోతున్నారు. జవాన్లు వీరమరణం పొందుతున్నారు. కాగా.. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మే 21న మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు- పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ.1.5కోట్లు- రివార్డు ఉందని తెలిపారు.

### గోసంరక్షణ, నిర్వహణ సులువుగా

# గోశాలల ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు- చేయాలని సూచించారు.

ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుపోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి



మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు- చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు- చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సంధ్భంగా సీఎం వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు- చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# గిరిజనాభివృద్ధికి పెద్దపీట

### కాంగ్రెస్‌తోనే గిరిజనలకు మేలు

### రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

భద్రాద్రి కొత్తగూడెం,మే31(ప్రజాజ్యోతి): గిరిజన వర్గాల అభివృద్ధికి బాటలు వేస్తూ వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కాంగ్రెస్‌తోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని క్రీడా ఆశ్రమ పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ బునియాది కార్యకర్తల శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ...ఇందిరాగాంధీ పాలనలో గిరిజనుల అభివృద్ధికి సుమారు 25 లక్షల అసైన్డ్ భూములను పంపిణీ చేశారని తెలిపారు.ఆ భూములను ధరణి పేరుతో బిఆర్ఎస్ నాయకులు స్వాధీనం చేసుకొన్నారని ఆరోపించారు. భూ భారతి చట్టం ద్వారా ఆ భూములను సర్వే చేసి మళ్లీ గిరిజనులకు స్వాధీనం చేస్తామని అన్నారు. గిరిజన వర్గాల సంక్షేమానికి, అభివృద్ద్ధి కోసం కాంగ్రెస్ కొత్త విధానాలతో పథకాలను ప్రవేశ పెడుతున్నదని పేర్కొన్నారు. ప్రజల, ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఇచ్చిన హామీ మేరకు ధరణి స్థానంలో భూ భారతిని అమలు చేస్తున్నదని అన్నారు. గిరిజన ప్రజల హక్కులపై నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి గిరిజన బిడ్డ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముందుగా ఏఐసిసి సభ్యురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో కలిసి పాఠశాల ఆవరణంలో పిచ్చిమొక్కలను తొలగించి శ్రమదానం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, మహబూబాబాద్ ఎంపిలు రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, పినపాక, అశ్వారావుపేట, డోర్నకల్ ఎంఎల్ఏలు పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, డాక్టర్ జాటోత్ రాంచందర్‌నాయక్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై 2న పవర్ పాయింట్ ప్రజెంటేషన్

మొదటిపేజీ తరువాయి..

నేపథ్యంలో జూన్ 2న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరం కమిషన్ కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వడంతో ఈ అంశంపై ప్రజలకు వివరణ ఇవ్వాలని నిర్ణయించింది.


తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూ సేకరణ) శాఖ

**ఫారం - 6**
**(ప్రాథమిక ప్రకటన)**
(తెలంగాణ సవరణ చట్టం 2016లోని ఛాప్టర్ IIIఎలోని 10ఎ అనుసరించి)
(చట్టంలోని సెక్షన్-11 క్రింద దీనిలో 10ఎ మినహాయింపు కలదు)
(నిబంధన 6/12 చూడుము)

గెజిట్ నెం. 26/2025/ — తేది: 23.05.2025
జిల్లా కలెక్టరు యాదాద్రి భువనగిరి ఫైలు నెం. G/2397/2025 — తేది : 23.05.2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (L.A) యాదాద్రి భువనగిరి ఫైల్ నెం. A/19/2025 — తేది: .05.2025

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, అనాజిపూర్ గ్రామములో విస్తీర్ణం ఎ.11.20 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.

ప్రభుత్వము ఉత్తర్వుల నెం. 108 I&CAD (LA.R&R/A2) Department, తేది: 31.10.2017 ద్వారా బునాదిగాని కాలువ కొరకు భూసేకరణ నష్టపరిహారం మరియు పునరావాస కల్పన (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం-2013లోని ఛాప్టర్-II (సామాజిక ప్రభావ లెక్కింపు అధ్యయనం) మరియు ఛాప్టర్-III (ఆహార భద్రత పరిరక్షణ) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

ఇట్టి ప్రాజెక్టుకు పునరావాసం మరియు పునరుపాధి కల్పనకు అదనపు కలెక్టర్ (రెవిన్యూ) యాదాద్రి భువనగిరి గారిని కార్యనిర్వాహకునిగా (అడ్మినిస్ట్రేటర్)గా నియమించనైనది.

కావున, పైన తెలిపిన బునాదిగాని కాలువ నిర్మాణ నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, అనాజిపూర్ గ్రామములో విస్తీర్ణం ఎ.11.20 గుంటల భూమి యొక్క వివరములు ఈ దిగువ చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

జిల్లా : యాదాద్రి భువనగిరి — మండలం : భువనగిరి — గ్రామం : అనాజిపూర్

| సర్వే నెం./ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం.) | పట్టాదారు పేరు మరియు తండ్రి/భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి/ భర్త పేరు | విస్తీర్ణము (ఎ.గుం.) | చెట్లు / కట్టడములు |
|---|---|---|---|---|
| 208 ఖుష్కిపట్టా 0.09¼ | గోగు పోచయ్య తండ్రి : చిన్నపరి | గోగు పోచయ్య తండ్రి : చిన్నపరి | 0.07¼ | — |
| | పన్నాల నిరీక్ష భర్త : ఇంద్రసేనరెడ్డి | పన్నాల నిరీక్ష భర్త: ఇంద్రసేనరెడ్డి | 0.02 | -- |
| 209 ఖుష్కిపట్టా 0.32 | పన్నాల మల్లారెడ్డి తండ్రి : ప్రతాప్ రెడ్డి | పన్నాల మల్లారెడ్డి తండ్రి : ప్రతాప్ రెడ్డి | 0.13¾ | -- |
| | గోగు శ్రీహరి తండ్రి : మల్లయ్య | గోగు శ్రీహరి తండ్రి: మల్లయ్య | 0.11¼ | -- |
| | గోగు కొమురయ్య తండ్రి : మల్లయ్య | గోగు కొమురయ్య తండ్రి: మల్లయ్య | | -- |
| | ఎండి.జహంగీర్ తండ్రి : హాఫీజ్ | ఎండి.జహంగీర్ తండ్రి: హాఫీజ్ | 0.06½ | -- |
| | ఎండి.షేక్ మీరా తండ్రి : హాఫీజ్ | ఎండి.షేక్ మీరా తండ్రి: హాఫీజ్ | | -- |
| 219 ఖుష్కిపట్టా 2.08¾ | బొబ్బల రామచంద్రా రెడ్డి తండ్రి : గోపాల్‌రెడ్డి | బొబ్బల రామచంద్రా రెడ్డి తండ్రి : గోపాల్‌రెడ్డి | 1.16¼ | -- |
| | ఉస్కె వినోద భర్త : బాలకృష్ణారెడ్డి | ఉస్కె వినోద భర్త : బాలకృష్ణారెడ్డి | 0.32½ | -- |
| 220 ఖుష్కిపట్టా 0.17 | ఉస్కె రజిత భర్త : శ్రీధర్ రెడ్డి | ఉస్కె రజిత భర్త : శ్రీధర్ రెడ్డి | 0.12¾ | -- |
| | ఉస్కె సాయిరెడ్డి తండ్రి : లక్ష్మారెడ్డి | ఉస్కె సాయిరెడ్డి తండ్రి : లక్ష్మారెడ్డి | | -- |
| | ఉస్కె వెంకట్ రెడ్డి తండ్రి : భాస్కర్ రెడ్డి | ఉస్కె వెంకట్ రెడ్డి తండ్రి : భాస్కర్ రెడ్డి | 0.00½ | -- |
| | ఉస్కె భూపాల్ రెడ్డి తండ్రి : వాసుదేవ రెడ్డి | ఉస్కె వెంకట్ రెడ్డి తండ్రి : వాసుదేవ రెడ్డి | 0.03¾ | -- |
| 252 ఖుష్కిపట్టా 0.29¼ | కొనెడ్డి శ్రీహరి రెడ్డి తండ్రి : లక్ష్మారెడ్డి | కొనెడ్డి శ్రీహరి రెడ్డి తండ్రి : లక్ష్మారెడ్డి | 0.18¼ | -- |
| | బోయపల్లి ప్రవీణ్ రెడ్డి తండ్రి : సత్తి రెడ్డి | బోయపల్లి ప్రవీణ్ రెడ్డి తండ్రి : సత్తి రెడ్డి | 0.11 | -- |
| 251 ఖుష్కిపట్టా 0.22 | పన్నాల తరుణ భర్త : సత్యనారాయణ రెడ్డి | పన్నాల తరుణ భర్త : సత్యనారాయణ రెడ్డి | 0.22 | -- |
| | పన్నాల వెంకట్ రెడ్డి తండ్రి : అనంతరెడ్డి | పన్నాల వెంకట్ రెడ్డి తండ్రి : అనంతరెడ్డి | | -- |
| | పన్నాల రమేష్‌కుమార్ రెడ్డి తండ్రి : అనంత రెడ్డి | పన్నాల రమేష్‌కుమార్ రెడ్డి తండ్రి : అనంత రెడ్డి | | -- |
| 250 ఖుష్కిలావుని పట్టా 1.28¾ | గజ్జి కృష్ణ తండ్రి : రామయ్య | గజ్జి కృష్ణ తండ్రి : రామయ్య | 0.06¾ | -- |
| | మారేపల్లి నర్సింహా తండ్రి : మల్లయ్య | మారేపల్లి నర్సింహా తండ్రి : మల్లయ్య | 0.09 | -- |
| | కదారి కృష్ణవేణి భర్త : రాజమల్లు | కదారి కృష్ణవేణి భర్త : రాజమల్లు | 1.13 | -- |
| | బానగిరి నర్సమ్మ భర్త : సత్తయ్య | బానగిరి నర్సమ్మ భర్త : సత్తయ్య | | -- |
| | కదారి మంగమ్మ భర్త : అయిలయ్య | కదారి మంగమ్మ భర్త : అయిలయ్య | | -- |
| | గంగబోయిన పాండు తండ్రి : పోచయ్య | గంగబోయిన పాండు తండ్రి : పోచయ్య | | -- |
| 249 ఖుష్కిపట్టా 0.18¾ | అయ్యాడపు చంద్రకళమ్మ భర్త : హన్మంత్ రెడ్డి | అయ్యాడపు చంద్రకళమ్మ భర్త : హన్మంత్ రెడ్డి | 0.18¾ | -- |
| 218 ఖుష్కిపట్టా 0.01¼ | కదారి రాజమల్లు తండ్రి : కె.బుచ్చి రాములు | కదారి రాజమల్లు తండ్రి : కె.బుచ్చి రాములు | 0.01¼ | -- |
| 295 ఖుష్కిపట్టా 0.04¼ | అయ్యాడపు చంద్రకళమ్మ భర్త : హన్మంత్ రెడ్డి | అయ్యాడపు చంద్రకళమ్మ భర్త : హన్మంత్ రెడ్డి | 0.04¼ | -- |
| 300 ఖుష్కిపట్టా 0.18½ | కదారి రంజిత్ కుమార్ తండ్రి : కృష్ణారావు | కదారి రంజిత్ కుమార్ తండ్రి : కృష్ణారావు | 0.13 | — |
| | ముద్దబోయిన సత్తయ్య తండ్రి : లింగయ్య | ముద్దబోయిన సత్తయ్య తండ్రి : లింగయ్య | | — |
| | రాయపురం యాదయ్య తండ్రి : నర్సయ్య | ముద్దబోయిన సుశీలమ్మ | 0.05½ | -- |
| 300 ఖుష్కిసీలింగ్ పట్టా 0.11¼ | మనుపాటి లక్ష్మయ్య తండ్రి : రాజయ్య | మనుపాటి లక్ష్మయ్య తండ్రి : రాజయ్య | 0.02¼ | — |
| | రాయపురం చిన్న నర్సింహా తండ్రి : రామస్వామి | రాయపురం చిన్న నర్సింహా తండ్రి : రామస్వామి | 0.05¼ | — |
| | మహమ్మద్ గౌసియా భర్త : ఇంబెల్లి | మహమ్మద్ గౌసియా భర్త : ఇంబెల్లి | 0.02 | — |
| | ఆంగోటి సత్తయ్య తండ్రి : ఇస్తారి | ఏదునూరి ఆగయ్య తండ్రి : నర్సయ్య | 0.01¾ | — |
| 303 ఖుష్కిపట్టా 0.01¾ | ఏదునూరి దశరథ తండ్రి : నర్సయ్య | ఏదునూరి దశరథ తండ్రి : నర్సయ్య | 0.00¾ | — |
| | ఏదునూరి బిక్షపతి తండ్రి : నర్సయ్య | ఏదునూరి బిక్షపతి తండ్రి : నర్సయ్య | 0.00¾ | — |
| | కాటబత్తిని సత్యనారాయణ తండ్రి : సిద్ధయ్య | కాటబత్తిని సత్యనారాయణ తండ్రి : సిద్ధయ్య | 0.00¼ | — |
| 304 ఖుష్కిపట్టా 0.07½ | కాటబత్తిని రాజారం తండ్రి : సిద్ధయ్య | కాటబత్తిని రాజారం తండ్రి : సిద్ధయ్య | 0.02 | — |
| | గుత్తి ప్రభాకర్ రెడ్డి తండ్రి : నర్సింహా రెడ్డి | గుత్తి ప్రభాకర్ రెడ్డి తండ్రి : నర్సింహా రెడ్డి | 0.02 | — |
| | కొక్కుల బుచ్చయ్య తండ్రి : వీరయ్య | కొక్కుల బుచ్చయ్య తండ్రి : వీరయ్య | 0.01 | -- |
| | ఏదునూరి దశరథ తండ్రి : నర్సయ్య | ఏదునూరి దశరథ తండ్రి : నర్సయ్య | 0.02½ | — |
| 302 ఖుష్కిలావుని పట్టా 0.04½ | వెలిశాల కొండల్ తండ్రి : దశరథ | వెలిశాల కొండల్ తండ్రి : దశరథ | 0.03¾ | — |
| | కోమిటాల బ్రహ్మచారి తండ్రి : బాలరాజు | కోమిటాల బ్రహ్మచారి తండ్రి : బాలరాజు | 0.00¾ | — |
| 302 ప్రభుత్వ భూమి 0.01¾ | రోడ్డు | రోడ్డు | 0.01¾ | — |
| 308 ఖుష్కిపట్టా 0.37 | పన్నాల సుమతీ భర్త: సుధాకర్ రెడ్డి | పన్నాల సుమతీ భర్త: సుధాకర్ రెడ్డి | 0.37 | — |
| 311 ఖుష్కిపట్టా 0.23 | పన్నాల సుమతీ భర్త: సుధాకర్ రెడ్డి | పన్నాల సుమతీ భర్త: సుధాకర్ రెడ్డి | 0.23 | — |
| 312 ఖుష్కిపట్టా 0.02 | సుడి గీతా రెడ్డి భర్త: కృష్ణారెడ్డి | సుడి గీతా రెడ్డి భర్త: కృష్ణారెడ్డి | 0.02 | — |
| 313 ఖుష్కిపట్టా 0.05½ | మీర్జా యూసఫ్ బేగం భర్త : సాలెబేగ్ | మీర్జా యూసఫ్ బేగం భర్త : సాలెబేగ్ | 0.01½ | — |
| | కరిపే శ్రీశైలం తండ్రి : చిన్న నారాయణ | కరిపే శ్రీశైలం తండ్రి : చిన్న నారాయణ | 0.00¾ | -- |
| | కోనన మల్లయ్య తండ్రి : ఎల్లయ్య | కోనన మల్లయ్య తండ్రి : ఎల్లయ్య | 0.00½ | — |
| | ముంత ఆంజనేయులు తండ్రి : నర్సయ్య | ముంత ఆంజనేయులు తండ్రి : నర్సయ్య | 0.01½ | — |
| | రాసాల శేఖర్ తండ్రి : వీరయ్య | రాసాల శేఖర్ తండ్రి : వీరయ్య | 0.01¼ | — |
| 316 ఖుష్కిపట్టా 0.04 | కోనన మల్లయ్య తండ్రి : ఎల్లయ్య | కోనన మల్లయ్య తండ్రి : ఎల్లయ్య | 0.02¾ | — |
| | కోనన వెంకటేష్ తండ్రి : రాములు | కోనన వెంకటేష్ తండ్రి : రాములు | 0.01¼ | — |
| 314 ఖుష్కిపట్టా 1.12 | కోనన హరిత భర్త : వెంకటేశం | కోనన హరిత భర్త : వెంకటేశం | 0.08½ | — |
| | పిట్టల యాదగిరి తండ్రి : నర్సయ్య | పిట్టల రాములు | 0.02 | — |
| | | పిట్టల ముత్తయ్య | 0.02 | -- |
| | | పిట్టల చంద్రయ్య | 0.02¼ | — |
| | | పిట్టల కృష్ణ | 0.01¼ | — |
| | వనమాల ప్రవీణ్ కుమార్ తండ్రి : నర్సింగరావు | వనమాల ప్రవీణ్ కుమార్ తండ్రి : నర్సింగరావు | 0.36 | — |
| | | మొత్తం | 11.20 | |

భూసేకరణ పునరావాసం మరియు పునరావాసనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) యొక్క నిబంధనలను అనుసరించి సంబంధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకుగాను ఈ ప్రకటన జారీచేయడమైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పని వేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియు ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే.), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయంలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి గారు ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే.), విభాగము-2, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి నోటిఫికేషన్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు/తాకట్టు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సదరు చట్టములోని సెక్షన్ (15) అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏదైనా అభ్యంతరాలు గానీ, ఆక్షేపణలు గానీ ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా, పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితులయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి 60 (అరవై) దినముల లోపు జిల్లా కలెక్టరు/ అధీకృత అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/-.ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా

సం/- అదనపు కలెక్టర్, యాదాద్రి భువనగిరి

సం/-. జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR RO.NO: 174/LA/PP/Advt/Pub/2025-26

# సినీరంగంలో చెన్నూరు యువ వికాసం..





**– పాటలు, లఘు చిత్రాలతో ఆకట్టుకుంటున్న వికాస్ రెడ్డి**
**– ఇటీవలే ఉత్తమ దర్శకుడుగా పలు అవార్డులు**
**– త్వరలో 'యే పేగు బంధమో' పాటతో ప్రేక్షకుల ముందుకు**

**ప్రజాజ్యోతి మే 31(చెన్నూరు) :** వెండితెరపై దర్శకుడిగా ఓ వెలుగు వెలగాలన్నదే అతని కల. ఆ కల సాకారం కోసం ఒక్కచాన్సు ఒక్కచాన్సు అంటూ నిర్మాతల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా చేసుకోవద్దనే ఉద్దేశ్యంతో తనలో ఉన్న ప్రతిభను చాటి చెప్పడానికి చేసిన ఓ చిన్ని ప్రయత్నం ఎక్షిలెన్స్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కేలా చేసుకున్నారు మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణానికి చెందిన వికాస్ రెడ్డి మల్లెల. చిన్నతనంలోనే పాఠశాలల్లో వికాస్ రెడ్డి వేసిన చిన్న చిన్న నాటకాలు అతనిని సినీరంగంపై ఆసక్తిని పెంచాయి. పట్టణానికి చెందిన కరాటే మాస్టారు మధునయ్య, పిఈటీ కారెంగుల రామయ్య, చెన్నూరి శ్రీనివాస్, మల్లెల దామో దర్ రెడ్డి, నిర్మాత మహేందర్ రెడ్డి వంటి ప్రముఖులు అతనిలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించగా, తల్లిదండ్రులు మల్లెల రవీందర్ రెడ్డి, వసుమతిల సహకారంతో సినీరంగం వైపు అడుగులు వేశాడు.

తొలి ప్రయత్నంలోనే 'పోరు తెలంగాణ' చిత్రంలో నటించిన అనంతరం ప్రముఖ దర్శకులు అనిల్ కిన్నెర, అనిల్ ఆరుద్య వంటి వారి వద్ద అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేశాడు. వెండితెరపై సినిమా తీయడమే లక్ష్యంగా ముందుకు సాగుతూ, అవన్ ఫ్లిక్స్ సంస్థలో ప్రముఖ సినీనటి సుధతో రాతిగుండె నీది ఈశ్వరా, చెన్నూరు టాకీస్ సంస్థతో కలిసి తారలే తరంగమాడే వంటి పాటలు చిత్రీకరించి యూట్యూబులో ప్రసారం చేయగా ప్రేక్షకుల నుండి విశేష స్పందన లభించింది. అట్టి పాటలకు గానూ ఎక్షిలెన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కడంతో పాటు రాతిగుండె నీది ఈశ్వరా పాటకి గానూ బెస్ట్ ఆల్బమ్ సాంగ్ కేటగిరిలో ఐఎఫెచ్ నేషనల్ అవార్డుతో పాటు వికాస్ రెడ్డికి ఉత్తమ దర్శకుడిగా అవార్డులు తెచ్చిపెట్టాయి. ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ, నటి ఆషు రెడ్డిలతో ఓ షో సైతం రూపొందించగా ప్రస్తుతం పలు ఫ్లాట్ఫర్మ్ లలో ట్రేండింగ్ అవుతూ దర్శకుడిగా వికాస్ రెడ్డికి మంచి క్రియేటివ్ దర్శకుడిగా గుర్తింపు తీసుకువచ్చింది. మారుమూల ప్రాంతాల్లో ఉన్న తనలాంటి నైపుణ్యం కలిగిన కళాకారుల ప్రతిభను సమాజానికి పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో చెన్నూరు పట్టణానికి చెందిన చెన్నూరి శ్రీనివాస్ ప్రొద్భలంతో చెన్నూరు టాకీస్ అనే సంస్థ స్థాపించి ఓటీటీ వేదికగా పలు లఘు చిత్రాలు రూపొందిస్తూ, సినీరంగంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నాడు వికాస్ రెడ్డి.

**మరో పాటకు శ్రీకారం :** తనను తాను పరీక్షించుకోవడానికి యే పేగు బంధమో అనే పాటను ట్రూత్ ట్రస్ట్ చారిటేబుల్ ప్రెజెంట్స్ అనే సంస్థతో రూపొందిస్తున్నారు. ఈ పాటకు మ్యూజిక్ డైరెక్టర్ గా అభిషేక్ రూఫస్, సినిమాటోగ్రఫీ అరుణ్ కొలనూరి, పెంకే అభిషేక్ నిర్మాతగా వ్యవహరిస్తుండగా ప్రముఖ సినీనటి సుధ ప్రధాన పాత్ర పోసిస్తున్నారు. ఇటీవలే కేంద్రమంత్రి రాం మోహన్ నాయుడు, వైజాగ్ సీపీ శంకా బ్రాట బాగ్జీలతో ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. పాట చిత్రీకరణలో దాదాపు వంద మంది అనాథ పిల్లలను పరిచయం చేస్తూ, వారి ఆవేదనను కళ్ళకు కట్టినట్లుగా చూపించబోతున్నామని, చిత్రీకరణ పూర్తవగానే మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా పాటను విడుదల చేస్తామని దర్శకుడు వికాస్ రెడ్డి పేర్కొంటూ పాట అంచనాలను పెంచుతున్నారు.

దర్శకుడు త్రివిక్రమ్ వంటి వారే నాకు ఆదర్శం
– వికాస్ రెడ్డి మల్లెల, యువ దర్శకుడు

సినీరంగంలో రాణించాలనేదే నా జీవిత లక్ష్యం. మనలో ఉన్న ప్రతిభ ఆధారంగానే అవకాశాలు వస్తాయి అనేదే నా నమ్మకం. సినీరంగంలో అవకాశాల కోసం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నేడు వెండితెరపై ఓ వెలుగు వెలుగుతున్న దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ వంటి వారే నాకు ఆదర్శం. చెన్నూరి శ్రీనివాస్, శ్రీవాణిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెన్నూరు టాకీస్ సంస్థలో రూపొందించిన ఉత్కంఠ అనే లఘు చిత్రం, తారలే తరంగమాడే, అవన్ ఫ్లిక్స్ సంస్థ ద్వారా రూపొందించిన స్వీయ దర్శకత్వం వహించి నటించిన రాతిగుండె నీది ఈశ్వరా వంటి పాటలు మంచి గుర్తింపు తీసుకువచ్చాయి. ప్రస్తుతం రాం గోపాల్ వర్మ గారితో మంచి తత్సంబంధాలతో పాటు ఆయన ఆదరణ ఉంది. పెద్ద సినిమాను రూపొందించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అతి కొద్ది రోజుల్లోనే వికాస్ స్టూడియోస్ అనే సంస్థ స్థాపించి, కొత్త వాళ్ళను తెలుగు సినిమా ఇండస్ట్రీకి పరిచయం చేస్తూ ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తా.

## డిగ్రీ రెండవ విడత అడ్మిషన్లు ప్రారంభం

– ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్



**బెల్లంపల్లి, మే 31(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ విడత డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి అని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. అన్ని హంగులతో కొనసాగుతున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు ప్రారంభమయ్యాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కోరారు. దోస్త్ వెబ్సైట్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను అందజేస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఇప్పటికే మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ పూర్తికాగా.. రెండవ విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని... ఈనెల 8వ తేదీ వరకు కొనసాగుతుందని.. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కళాశాలలో బిఏ, బీకాం సీఏ, బీఎస్సీ లైఫ్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్ కోర్సులతో పాటు ఈ ఏడాది కొత్తగా బీకాం "బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇన్సూరెన్స్", బీకాం టాక్సేషన్ అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్, దోస్త్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి తెలిపారు. డిగ్రీ అడ్మిషన్ దోస్తు సందేహాలకు 9959269975 ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ గారిని సంప్రదించాలని తెలిపారు.

## బెల్లంపల్లిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు





**బెల్లంపల్లి, మే 31(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పుట్టిన రోజు వేడుకలు శనివారం రోజున పండుగలా జరిగాయి. బెల్లంపల్లి నియోజకవర్గవ్యాప్తంగా %ఔస్త్రఐ% పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో మాజీ ఎమ్మెల్యే ని కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# మాజీ శాసన సభ్యులు దుర్గం చిన్నయ్య పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**జనహిత అన్నపూర్ణ 341వ సారీ అన్నదానం**



**బెల్లంపల్లి, మే 31(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 341 వ సారి శనివారం రోజున బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ రోజు 341 వ సారి దాతల కోరిక మేరకు దాత బెల్లంపల్లి మాజీ శాసన సభ్యులు దుర్గం చిన్నయ్య గ పుట్టినరోజు సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ బెల్లంపల్లి పట్టణ యువజన అధ్యక్షుడు సబ్బని అరుణ్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ అభిమాన కార్యకర్తలు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బత్తుల సుదర్శన్, బి ఆర్ ఎస్ పార్టీ బెల్లంపల్లి పట్టణ యువజన అధ్యక్షుడు సబ్బని అరుణ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మద్దెల గోపి, ఖలీల్, కలీమ్, వెంకటేశ్, మచ్చ రాజేష్, రంగ మహేష్, సురేష్,ఆసాడి మధు, ధర్మేంధర్ మరియు జనహిత సేవా సమితి సహాయ కార్యదర్శి పంతంగి సంతోష్, కార్యవర్గ సభ్యులు పాతకాల కుమార్, నిచ్చకోల గురుస్వామి, సాయి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





## భూ భారతి రెవెన్యూ సదస్సును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

– తహసిల్దార్ మధుకర్



**కాగజ్ నగర్ రూరల్, మే 31 (ప్రజా జ్యోతి) :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ భూ భారతి సదస్సున్ను వచ్చేనెల 3 నుండి 20 తారీకు వరకు భూ భారతి రెవెన్యూ సదస్సున్ను నిర్వహిస్తున్నట్లు కాగజ్ నగర్ తహసిల్దార్ మధుకర్ తెలిపారు. భూ భారతి రెవెన్యూ సదస్సును కాగజ్ నగర్ మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## వేప చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



– అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకుని యువకుని మృతి

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి మే 31 :** బజార్ హత్నూర్ మండలంలోని వర్తమన్నూర్ గ్రామంలో ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో గిరిజన యువకుడు ఆత్మహత్య చేసుకొని మరణించిన సంఘటన శనివారం రోజు బజార్ హత్నూర్ మండలంలోని వర్తమాన్నూరు గ్రామంలో చోటుచేసుకొంది. సిడం అర్జున్(30) అనే యువకుడు వర్తమాన్నూరులో ఒక వేపచెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడు. సొంత ఊరు వర్త మన్నూర్ అయినప్పటికీ బోథ్ మండలంలోని సాంగి గ్రామం లో భార్య, ఇద్దరు చిన్న పిల్లలతో వ్యవసాయం చేసుకొంటూ ఉండేవాడని అతని గురించి తెల్సిన వర్త మన్నూర్ గ్రామ పెద్దల సమాచారం. ఇటీవల వర్తమాన్నూరుకు వచ్చి వ్యవసాయం కూలీ పనులు చేస్తుండేనని తెల్సింది.

సాంగిలో వ్యవసాయం చేసిన నష్టం వచ్చి ఆర్థికంగా దిగజారి, అనారోగ్యం పాలయి మద్యం సేవించి మద్యం మత్తులో నే ఈ ఆగాయిత్యంకు పాల్పడినట్లు తెలియ వచ్చింది. బజార్ హత్నూర్ పోలీస్ అధికారి లింబాద్రి నాయక్ సంఘటన స్థలానికి గ్రామస్తుల సమాచారం మేరకు వెళ్లి పూర్తి విచారణ చేసి పంచనామా చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

# ప్రభుత్వ బడిని కాపాడుకుందాం

**– పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పిద్దాం**
**– టిఎస్ యుటిఎఫ్**








**దండేపల్లి, మే 31 ప్రజాజ్యోతి :** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండారపు చక్రపాణి, గుర్రాల రాజావేణు పిలుపునిచ్చారు. శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతా దండేపల్లి మండలం లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. గుడి, మసీదు,చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు జూన్ 5 వరకు ప్రచారం నిర్వహిస్తాయని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని, చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు – మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది. కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని పిలుపునిచ్చారు. దండేపల్లి మండలం లలో కన్నెపల్లి, గూడెం, నంభాల, వెల్గనూర్, కాసిపేట్, కొండాపూర్, ద్వారక, ధర్మారావు పేట్, పెద్దపేట, మాదాపూర్, మ్యాదరిపేటలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి. చక్రపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రాజావేణు, జిల్లా ఉపాధ్యక్షులు వి. కిరణ్కుమార్, జిల్లా కార్యదర్శులు కే. చంద్రమౌళి, జి. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని విత్తనాలు ఎరువులు షాపులలో పోలీస్ రెవెన్యూ వ్యవసాయ శాఖల తనిఖీలు

– నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ కేసులు
– ఎస్పీ జానకి షర్మిల వెల్లడి





**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 31 (ప్రజాజ్యోతి) :** ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాలతో జిల్లాలోని విత్తనాలు ఎరువుల షాపులలో పోలీసు అధికారులు తహసిల్దార్, వ్యవసాయ అధికారులతో కలిసి సంయుక్తంగా శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ డా జి.జానకి షర్మిల మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ కేసులు పెట్టటం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు.

8712659599కు సమాచారం అందించాలని సూచించారు. నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు అని, కష్టానికి తగిన ప్రతిఫలం పొందాలంటే లైసెన్స్ ఉన్న దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనాలని సూచించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో బుశుతంగా సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు.

# తెలంగాణలో గిరిజన విద్యకు సర్కారు పెద్దపీట..!



**– విద్యతోనే ఆదివాసీల జీవితాలు మారుతాయి**
**– ఒడిశా రాష్ట్రంలోని ఓ కార్యక్రమంలో**
**– ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ మే 31 (ప్రజా జ్యోతి) :** ఆదివాసీల జీవితాల్లో మార్పు రావాలంటే అది కేవలం నాణ్యమైన విద్యతోనే సాధ్యమవుతుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శనివారం ఒడిశా రాష్ట్రంలోని కియోంఝర్ పట్టణ కేంద్రంలో గోండు సంస్కృతిక సమాజ్ ఆధ్వర్యంలో విద్య దాని ప్రాముఖ్యత అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అందిస్తున్న విద్యా సదుపాయాలను వివరించారు. రాష్ట్రంలో విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి సబ్బండ వర్గాలకు గుణాత్మక విద్యను అందించేందుకు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని, ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులను తరగతి గదులకు పరిమితం చేసే విధంగా అమలు చేస్తున్న విద్య విధానాన్ని ఆయన వివరించారు. ముఖ్యంగా ఆదివాసి ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ విద్యార్థిని,విద్యార్థులకు విద్య భోజన వసతి సౌకర్యాలు కల్పించడంతోపాటు ఆశ్రమ పాఠశాలలో చదువుకొనే విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య విషయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య పథకాలు ఆదివాసీ విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో ఆదివాసుల్లో అక్షరాస్యత శాతం మెరుగుపడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ... నాణ్యమైన ప్రమాణాలతో కూడిన గుణాత్మకమైన విద్యను అందిస్తుందని తెలిపారు. 2014 నుండి నేటి వరకు రాష్ట్రంలో గిరిజనుల కోసం ఆశ్రమ,గురుకులాలు, టిడబ్ల్యూఎస్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు సైనిక్ స్కూల్లను అందులో అధునాతన సైన్స్ ల్యాబ్ లు, లైబ్రరీలను ఏర్పాటు చేసి విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు. పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి గారు విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నారని, మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోనీ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, ఆదివాసీ యువత ఉన్నత చదువులు చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించి సమాజ హితం కోసం పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోండు సంస్కృతిక సమాజ్ ఒడిశా రాష్ట్ర అధ్యక్షుడు ఖాగేశ్వర్ నాయక్, ఉపాధ్యక్షుడు పూర్ణచందర్,ప్రధాన కార్యదర్శి జోగేంద్ర నాయక్, సంయుక్త కార్యదర్శి అర్జున్ చరణ్ నాయక్,ప్రముఖులు, విద్యావేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరపాలి

– జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల మే 31(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జూన్ 2న,రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ లో శనివారం జూన్ 2న,నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో ఉదయం 10:00 గంటలకు నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలు ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.పట్టణ కేంద్రంలోని స్మృతి వనం,పాత బస్టాండ్ వద్ద గల తెలంగాణ పోరాట యోధుల విగ్రహాల వద్ద,సభాస్థలి వేదికలను పూలతో అందంగా అలంకరించాలని,సభావేదిక,సీటింగ్ ఏర్పాట్లతో పాటు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీసు బందో బస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. బాల భవన్,పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓ కు సూచించారు.వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఆర్డిఓ శ్రీనివాసరావు,ఏ ఓ భూపాల్ రెడ్డి,డి.ఎస్.పి మొగులయ్య,తహసిల్దార్ మల్లికార్జున్,మున్సిపల్ కమిషనర్ దశరథ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆర్థిక వ్యవహారాలపట్ల అవగాహన పెంచుకోవాలి

– ఆర్థిక అక్షరాస్యత, బాల్య వివాహాలపై అవగాహన
– మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ



**వనపర్తి ప్రతినిధి, మే 31 (ప్రజా జ్యోతి):** ప్రజలు ఆర్థిక వ్యవహారాలపట్ల అవగాహన పెంచుకోవాలనీ కుటుంబ పోషణ, వ్యాపారాలు, ఇతర ఖర్చులపై క్రమశిక్షణ పాటిస్తూ పొదుపుకోసం కృషి చేయాలని మహిళా సాధికారత శాఖ కేంద్రం ఫైనాన్షియల్ లిట్రసి సుమ సూచించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సూచనల మేరకు మహిళా సాధికారత కేంద్రం అధ్వర్యంలో శనివారం పెద్ద మందడి మండలంలోని దొడగుంటపల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికులకు ఆర్థిక అక్షరాస్యత, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వాలు తక్కువ వడ్డీకే రుణాలను అందిస్తాయని, రైతులు, మహిళలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారికి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుకన్య సమృద్ధి యోజన, జన సురక్ష, పీఎం విశ్వకర్మ, ముద్ర, పీఎంఈజీపీ, పీఎం జీవన్ జ్యోతి, అటల్ పెన్షన్ యోజన, పీఎం ఎఫ్ఎంఈ, ఇతర వ్యవసాయ రుణాలపై రైతులకు ఇస్తున్న ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు వివరించారు. బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించి బాల్య వివాహ రహిత సమాజానికి కృషి చేస్తామని ఉపాధి హామీ కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ చంద్ర శేఖర్ గౌడ్, శాంతన్న, ఉపాధి హామీ కార్మికులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుతాలు సృష్టించారు

– కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు
– పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానం
– భారీగా హాజరైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు
– విద్యార్థులు దినపత్రికలు చదువాలి
– ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి






**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 31:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అద్భుతాలు సృష్టించారు అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ఐడిఓసి సమావేశ మందిరంలో శనివారం నాడు పదవ తరగతి పాసైన విద్యార్థులకు ఎమ్మెల్యే సౌజన్యంతో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి భారీగా విద్యార్థులు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవతరగతి లో సాధించిన ఫలితాలు కార్పోరేట్ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులతో సమానంగా వచ్చాయని ఆయన తెలిపారు. తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెంటనే నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి అక్కడ డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయడం.డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అందించడంతో 45% ఉన్న ఫలితాలు ఒకేసారి 20 నుంచి 30 % పెరిగాయని ఆయన తెలిపారు. ఈసారి మరింత శ్రద్ధ వహించి ఎంఈఓ సిఎంఓ డీఈవో లను కోఆర్డినేషన్ చేయడంతో గతంలో కంటే మెరుగ్గా ఉత్తీర్ణత శాతం పెరిగింది అని ఆయన అన్నారు. ఇంకా కొన్ని పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందని. అలాంటి పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.విద్యార్థులు తప్పకుండా దినపత్రికలు చదివే అలవాటు చేసుకోవాలని పత్రికలు చదివితే ఎన్నో పోటీ పరీక్షలకు ఉపయోగపడుతుందని, ఆయన అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలల్లో చేర్పిస్తే అత్యున్నతమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ కళాశాలల్లో నిష్ణాతులైన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని గత విద్యా సంవత్సరం మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు ఆధ్వర్యంలో ఇచ్చిన ఎప్సెట్ నీట్ కోచింగ్ పొందిన విద్యార్థులకు ఇంజనీరింగ్ అగ్రికల్చర్ ఫార్మసీ లలో 114 మందికి రాష్ట్ర స్థాయి ర్యాంకులు వచ్చాయని వచ్చే విద్యా సంవత్సరం రెండింతలు ర్యాంకు మన మహబూబ్ నగర్ బిడ్డలు సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ బిడ్డలకు కాస్త ప్రోత్సాహం ఇస్తే చాలు వారు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని రానున్న రెండు సంవత్సరాలు చదువుపైన శ్రద్ధ వహించి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ కళాశాలల్లో ఎలాంటి వసతులు కావాలన్నా తప్పక కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.అనంతరం 500 మార్కులు పైన వచ్చిన విద్యార్థులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి .డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ. డీఈవో ప్రవీణ్ కుమార్. డిఐఇఓ కౌసర్ జహాన్.బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి. సిఎంఓ బాలు యాదవ్.ఎంఈఓ డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 31:** ఘనంగా పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో ఎంతో కాలం సేవలందించి పదవీ విరమణ చేసిన %ఎఐ% 1703 వెంకట్రాములు గౌడ్ కు జిల్లా ఎస్పీ డి. జానకి. శనివారం నాడు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని.ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగణాంతరం వ్యక్తికి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని అన్నారు. పదవి విరమణ పొందుతున్న వెంకట్రాములు 34 సంవత్సరాలుగా పోలీసు శాఖకు సేవలయందించిన విధానం కృషి.నిబద్ధత పోలీస్ శాఖకు ఆదర్శంగా నిలిచాయి. ఆమె తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో అదనపు ఎస్పీ (ఏఆర్) సురేష్ కుమార్.డీఎస్పీలు వెంకటేశ్వర్లు రమణారెడ్డి (డిసిఆర్బి), శ్రీనివాసులు (ఏఆర్). %ఖాూ% రుక్మిణి భాయి.1 టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య.2 టౌన్ ఇన్స్పెక్టర్ ఎజాజుద్దీన్. రూరల్ సీఐ గాంధీ నాయక్. జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్. పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నకు అండగా మోదీ ప్రభుత్వం

– రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్న ఆశయం మోడీది
– బీజేపీ ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోళ్ల రవి కుమార్





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 31 (ప్రజా జ్యోతి):** మాగనూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మాగనూరు మండల శాఖ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోళ్ల రవి కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ బిజెపి శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోళ్ల రవి కుమార్ మాట్లాడుతూ ఈ దేశంలో అధికారం చేపట్టి 12 సంవత్సరాలు గడుస్తున్నా కాలంలో రైతు కోసం మరోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడం సంతోషకరమైన విషయమని చెప్పడం జరిగింది అంతేకాకుండా రైతు లేనిదే రాజ్యం లేదు రైతు బాగుపడతానే దేశం బాగుంటుందని ఒక ప్రధాన ఆశయంతోటి ఈరోజు నరేంద్ర మోడీ రైతులు పండించే వివిధ పంటలకు మన ప్రాంతంలో ఎక్కువ మొత్తంలో పండించే వరికి క్వింటాలకు 2369 రూపాయలు పెంచడం జరిగింది. ఈ దేశంలో పెట్టుబడిపై రైతులకు 50 శాతం లాభం ఉండేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. పంటలకు పెట్టుబడి పెట్టుట కోసం రైతులకు వడ్డీ రాయితీలుకై 15,642 కోట్ల నిధులు జమ చేయడం జరిగింది. ఇలాగా అన్నదాతకు మోడీ మద్దతు 14 ఖరీఫ్ పంటలకు ధర పెంపు చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కల్లూరి నాగప్ప,జిల్లా నాయకులు ప్రతాపరెడ్డి,మజ్జిగ సురేష్,మక్తల్ మాజీ మండల అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్,మాగనూరు మాజీ మండల అధ్యక్షుడు జి.నారాయణ,కృష్ణా మాజీ మండల అధ్యక్షుడు జి శ్రీనివాసులు,మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్,బిజెపి సీనియర్ నాయకులు దండు సాయిబన్న,మాజీ సర్పంచ్ నర్సింలు,డీలర్ వాబయ్య, కోమటి రాము, పెద్దింటి మారుతి, బీజేవైఎం నాయకులు, భరత్ కుమార్, సుమన్, అభి, సురేష్ గౌడ్, మధు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### పదవి విరమణ పొందిన ఎఎస్సైని
## సన్మానించిన జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు





**గద్వాల మే 31(ప్రజాజ్యోతి ప్రతినిధి):** పదవి విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు పోలీస్ శాఖ ఎప్పటికీ మరవదు అని,వారి శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో మరియు స్నేహితులతో ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు అన్నారు.జిల్లా లో సుమరు 37 సంవత్సరాలుగా వివిధ హోదాలలో పనిచేసి శనివారము పదవి విరమణ పొందిన కోదండపూర్ ఎఎస్సై ఎస్ కె సైఫుద్దీన్,సోఫీ నీ జిల్లా ఎస్పీ తన ఛాంబర్ లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వీస్ ను పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం ఏంతో అభినందనీయం అని,ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని అన్నారు.పోలీస్ విభాగంలో సుదీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవలను మరువవమని"పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే,కాని తన వ్యక్తిత్వానికి కాదు"అని కొనియాడారు.విధి నిర్వహణలో పగలనక, రాత్రనక,పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారని,వారు ప్రజలకు అందించిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుంటాయని అన్నారు,పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ సతీష్ కుమార్,ఆలంపూర్ సీఐ రవి బాబు మరియు ఏ.ఎస్సై కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అలుగు వర్షిణిని సస్పెండ్ చెయ్యాలి

– డాక్టర్ ప్రేమ్ కుమార్
– గురుకుల కార్యదర్శిగా ఉండి విద్యార్థులను చులకనగా చేస్తూ అహంకారమైన మాటలు మాట్లాడడం చాలా సిగ్గుచేటుగా ఉంది
– ఇలాంటి అహంకారమైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి ప్రభుత్వం
– ఒక కార్యదర్శిగా ఉండి పిల్లలకు మంచిగా విద్యను నేర్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అధికారి ఇలా అహంకారమైన మాటలు ఏమిటి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) 2025-5- మే 31:** సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు తమ పని తాము చెయ్యాలని వారితో టాయిలెట్స్ క్లీన్ చేయిస్తూ పాఠశాల విద్యార్థులు చే అన్ని రకాల పనులు చేయిస్తూ గురుకుల పాఠశాలను శారీరకంగా,మానసికంగా హింసిస్తున్న గురుకుల కార్యదర్శిని నాలుగు వర్షిని వెంటనే సస్పెండ్ చెయ్యాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చదువుకునే విద్యార్థుల జీవితాలతో ఆడుకునే మనస్తత్వం ఉన్న ఇలాంటి అధికారిని వెంటనే సస్పెండ్ చెయ్యాలని. చదువుకునే పిల్లలతో పని చేయించడం అంటే వాళ్ళ ఏకాగ్రత ను దెబ్బతీయడమే అని. వారిని చదువుకు దూరంగా ఉంచే ఉద్దేశ్యం తో అలుగు వర్షిణి వ్యవహార శైలి ఉందని విద్యార్థులకు చదువు మాత్రమే ముఖ్యం అని చదువుకోరకే వాళ్ళు స్కూల్ వస్తారే తప్ప పనులకు కాదని.అలుగు వర్షిణి గుర్తించాలనీ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ దగ్గర జరిగిన ప్రెస్ మీట్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆమెను వెంటనే సస్పెండ్ చెయ్యాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ డిమాండ్ చేస్తున్నారు.

## మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం

– ప్రజలందరూ మత్తు పదార్థాలకు బానిస కావద్దు




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 31:** ప్రజలందరూ మత్తు పదార్థాలకు బానిస కావద్దని మత్తు పదార్థాలపై కార్యక్రమం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శనివారం నాడు రామయ్య బౌలి కాలనీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సెకండ్ అడిషనల్ ఎక్సైజ్ జడ్జి రవిశంకర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రపంచ పొగాకు దినోత్సవం సందర్భంగా పొగాకు ఉత్పత్తి చేయడం మత్తు పదార్థాలు సేవించడం చాలా కుటుంబాలు నాశనం అవుతున్నాయని మానసికంగా ఆర్థికంగా ఆరోగ్యపరంగా నష్టపోతున్నారని వారు తెలిపారు. ఎన్నో సామాజిక సమస్యలు ఎదురవుతున్నాయని ఆయన తెలిపారు. సిగరెట్లు పొగాకు ఉత్పత్తుల చట్టం 2003 ప్రకారం 4.5.6.6ఏ.6బి7 సెక్షన్ ల ను వివరించారు. 2019 చట్టం ప్రకారం పొగాకు ఉత్పత్తులు వాడటం వలన ఊపిరితిత్తులు శరీర భాగాలకు క్యాన్సర్ లు వచ్చే ప్రమాదాలు ఉన్నాయని వారు తెలిపారు. పక్షవాతం రక్తపోటు మధుమేహం తదితర వ్యాధులు సంభవిస్తాయని అన్నారు. మత్తు పానీయాలకు ఎక్కువగా యువత ఆకర్షితులవుతున్నారని వారు తెలిపారు. ఈ మత్తు పానీయాలకు యువత బానిస కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ జాగ్రత్త తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశికాంత్. భాస్కర్ నాయక్. న్యాయ సేవాధికార సంస్థ రవీంద్ర నాయక్. యోగేశ్వర్ రాజ్. మల్లారెడ్డి. సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పయ్య. హెల్త్ ఎడ్యుకేటర్ రాజగోపాల చారి. నాగరాజు శెట్టి. భాస్కర చారి. మాస్ మీడియా అధికారి మంజుల. ఏఎన్ఎంలు. ఆశ వర్కర్లు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

– వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత




**వనపర్తి ప్రతినిధి, మే 31 (ప్రజా జ్యోతి):** పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని ఇలాంటి దుర్వ్యసనాల వలన కుటుంబాలు ఎన్నో వీధిన పడ్డాయని వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునిత అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో పొగాకు రహిత సమాజాన్ని నిర్మించడంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు దూరంగా ఉండి సమాజానికి సానుకూల ఆదర్శవంతులుగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ధూమపానం చెయ్యమని పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంటామని కుటుంబ సభ్యులను స్నేహితులను పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంచడానికి ప్రేరేపిస్తామని న్యాయవాదులు, కోర్టు సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ జి కళార్చన, జూనియర్ సివిల్ జడ్జ్ బి శ్రీలత కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ శక్తి కుట్టు సెంటర్లను పరిశీలించిన ఎస్ఇఆర్‌పి జాన్సన్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) 2025-5- మే 31:** అలంపూర్ నియోజక వర్గం ఎర్రవల్లి మండలం షేక్ పల్లి గ్రామంలో,మహిళా శక్తి కుట్టు మిషన్ సెంటర్లను సందర్శించిన ఎస్,ఇ,ఆర్ పి, అధికారులు స్కూల్ పిల్లల డ్రస్సులు కుట్టడం పరిశీలించి తగు సలహాలు డ్రస్సులు కు డుతున్న వారికి సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి,ఆర్,డి,ఓ ఎస్ ఇ ఆర్ పి,అధికారులు డి,పి,ఎం రామ్మూర్తి, ఏపిఎం, సీసీ వివో ఏలు, మాస్టర్ ట్రైనర్ పద్మావతి, మహిళ టైలర్లు పాల్గొన్నారు.

# హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించండి : వడ్లమూడి దుర్గాప్రసాద్

- మంత్రి శ్రీనివాసరెడ్డి,ఎమ్మెల్యే కోరం కనకయ్యకి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు
- సానుకూలంగా స్పందించిన మంత్రి, ఎమ్మెల్యే
- గార్ల మండలం,మండల నాయకులు అంటే వ్యక్తిగతంగా అభిమానం అని చెప్పిన మంత్రి తప్పకుండాహై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయిస్తా అని హామీ





**గార్ల,మే 31(ప్రజా జ్యోతి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో తెలంగాణ రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యలు కలిసి గార్ల మండలంలో ఉన్న సమస్యలను,గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ ,మండల కాంగ్రెస్ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,రైతు సోదరులు, కార్యకర్తలు కలిసి రాంపురం పాఖాల యేరు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించాలని వర్షాకాలంలో జూన్ నుంచి అక్టోబర్ వరకు నిత్యం నీరు ప్రవహించడం వలన ఆ ప్రాంత ప్రజలు మండల కేంద్రానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు, వైద్యం నిమిత్తం,రోజు వారీ పనులకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఎంతోమంది పాఖాల యేరు నీటి ప్రవాహములో కొట్టుకుపోయి చాలా మంది మరణించారు, మున్నేరు వద్ద చెక్ డ్యాం నిర్మాణం చేపట్టి కాలువల ద్వారా గార్ల మండలంలో ఉన్న ప్రతి ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేయాలని అదేవిధంగా క్రీడా మైదానానికి స్థలాన్ని కూడా కేటాయించాలని కోరుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయం పై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. గార్ల మండలం అన్న గార్ల నాయకులు అంటే నాకు వ్యక్తిగతంగా అభిమానం ఉన్నది తప్పకుండా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్,బట్టు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, మాజీ మార్కెట్ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు,గార్ల సొసైటీ డైరెక్టర్ శ్రీలం శెట్టి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సైదయ్య, జాస్తి సత్యనారాయణ, కీసర మోహన్ రెడ్డి, సంజీవరెడ్డి, రాంసింగ్, పార్థీయ కిషన్,రవి, గార్ల మాజీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, వెంకటరెడ్డి, సాగర్ బాబు,కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పఠ్య నరసయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా అశోక్, చాంద్ మాల్, కట్ల శీను, షైక్ యాకూబ్ పాషా, లెనిన్, మొయిన్, మోతిలాల్, సురేష్, భద్రాద్రి, రామ్ సింగ్, జాటోత్ రవి, నాగరాజు, వెంకయ్య, సురేష్, కడియం వెంకన్న ,ఎల్లంకి సాయి, లింగాల నాగేశ్వరరావు, షబీర్, అఫ్జల్, విజయ్, పాషా,మాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు

- ఫర్టిలైజర్ షాపుల్లో ఆకస్మికంగా తనిఖీలు



**ఆత్మకూరు, మే 31 (ప్రజాజ్యోతి) :** నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆత్మకూరు పోలీసులు హెచ్చరించారు. శనివారం సీఐ సంతోష్, వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. మండలంలోని పలు ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్ దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సి ఐ సంతోష్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని ఫర్టిలైజర్ షాపు యజమానులకు సూచించారు అగ్రి విత్తనాలు అమ్మినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ మేరకు మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. గుర్తింపు పొందిన సంస్థలకు సంబంధించిన విత్తనాలు మాత్రమే అమ్మాలని షాపు యజమానులకు సూచించారు. ఫర్టిలైజర్ షాపు యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సూచించారు. ఈ మేరకు షాప్ లోనే బిల్ బుక్స్ ఇతర సేల్స్ సంబంధించిన అమ్మకాలకు సంబంధించిన వివరాలను వ్యవసాయ అధికారులు, పోలీసు అధికారులు పరిశీలించారు. ఫర్టిలైజర్ షాపుల యూనియన్ సభ్యులు రైతుల పక్షాన ఉండాలని నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్తగా ఉండాలని రైతులను మోసం చేసేందుకు ప్రయత్నించే కంపెనీలను తిరస్కరించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ సభాపతి



**శాయంపేట మే 31 ప్రజా జ్యోతి:** తెలంగాణ మాజీ సభాపతి, ఎమ్మెల్సీ సిరి కొండ మధుసూదనా చారి మండల కేంద్రానికి చెందిన ఓ చిన్నారిని ఆశీర్వదించారు. మే రగుత్తి సరిత రాజేష్ కూతురైన జాహ్నవి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరయ్యారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారుడు పొడిశెట్టి గణేష్ తల్లి సంవత్సరీకము శుక్రవారం జరుపగా ఆ కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు గుర్రం రవీందర్, పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్, నాయకులు మహేందర్ రెడ్డి రాకేష్, శ్రీను, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అదనపు ఎస్పీగా ఏ. నరేష్ కుమార్ భాధ్యతలు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 31 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ గా ఏ. నరేష్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. పోలిసు శాఖలో 1991 సంవత్సరంలో ఎస్సైగా ఎంపికయిన అదనపు ఎస్పీ నరేష్ కుమార్, మొదట ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సుల్తానాబాద్,రాయకల్ , కోరుట్ల, వేములవాడ, కరీంనగర్ రూరల్ లో ఎస్సైగా విధులు నిర్వహించి, 2006 లో సీఐగా పదోన్నతి పొంది, సీఐడి వరంగల్, టేకులపల్లి, ఖమ్మం, కొత్తగూడెం, జగిత్యాల, ఖానాపూర్ సీఐ గా విధులు నిర్వర్తిస్తూ, 2017 లో డిఎస్పీ గా పదోన్నతి పొంది, మహబూబాబాద్, మామునూర్ ఏసిపి గా విధులు నిర్వర్తిస్తూ, 2023 లో అదనపు ఎస్పిగా ప్రమోషన్ పొంది, ఖమ్మం పోలీసు కమిషనరేట్ లో అదనపు డీసీపీ అడ్మిన్ గా విధులు నిర్వర్తిస్తూ, భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ గా బదిలీపై వచ్చారు. అదనపు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన ఏ. నరేష్ కుమార్ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ, ప్రజల రక్షణ కోసం సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.

# పొగాకు నియంత్రణలో యువత ప్రత్యేక పాత్ర పోషించాలి

- వరంగల్ ఎల్బి కళాశాలలో ఘనంగా యాంటీ టొబాకో దినోత్సవ వేడుకలు






**వరంగల్ బ్యూరో, మే 31 (ప్రజాజ్యోతి) :** పొగాకు నియంత్రణలో యువత ప్రత్యేక పాత్ర పోషించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు తెలిపారు. శనివారం స్థానిక లాల్ బహదూర్ కళాశాల ఎన్సిసి ఆర్మీ పదవ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో అంటి టొబాకో దినోత్సవాన్ని, పొగాకు నియంత్రణ దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు మాట్లాడుతూ.. నేడు దేశంలో లక్షలాదిమంది ధూమపానం, పొగాకు, సిగరెట్, బీడీలు చుట్టలు, వాడిన వారు మరియు ఆ పొగను పీల్చినవారు క్యాన్సర్ బారిన పడుతున్నట్లు తద్వారా లక్షల మంది చనిపోతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయని పొగాకు నియంత్రణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించడం కోసమే పొగాకు నియంత్రణ ప్రతిజ్ఞ మరియు కళాశాల నుండి ములుగు రోడ్డు కూడలి, కెఎంసి వరకు ర్యాలీ నిర్వహించినట్లు, ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని పొగాకు వాడడం, సిగరెట్లు వాడడంవలన లక్షలాదిమంది క్యాన్సర్ బారిన పడి మృత్యువాత పడుతున్నట్లు దీన్ని నివారించడానికి ప్రజలను మరింత చైతన్య పరచడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ఎం. సదానందం, భాగ్యలక్ష్మి, జూనియర్ అండర్ ఆఫీసర్, వెన్నెల, సాయి గణేష్, శివాని ఆర్ఏ, సాహిత్య, సోహెల్, హాస్య బేగం, రశ్మిత, మనుష్య, లోకేష్, శ్రీనివాస్ స్వామి పాల్గొన్నారు.

# ప్రమాణాలు పెరిగితేనే వైద్యం అందుతుంది

: డా"రాజ్ కుమార్ జాదవ్



**గార్ల, మే 31(ప్రజా జ్యోతి) :** గార్ల మండల పరిధిలోని ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య నోడల్ అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆధ్వర్యంలో హాస్పిటల్ డెవలప్మెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గార్ల ఎంపీడీవో, ఎమ్మార్వో , స్పెషల్ ఆఫీసర్ మహబూబ్, వైద్యాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందాలంటే ప్రభుత్వ ఆసుపత్రి ప్రమాణాలు మెరుగుపడాలని, ఆసుపత్రి అభివృద్ధి మరియు ఇతర ఆసుపత్రి అవసరాలు, రోగుల అవసరాల నిమిత్తం హాస్పిటల్ అభివృద్ధి సమీక్షా సమావేశంలో పలు తీర్మానాలు చేసి ఆమోదించటం జరిగింది. ప్రభుత్వ వైద్య నోడల్ అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ హాస్పిటల్ అన్ని విధాలుగా అభివృద్ధి జరిగితేనే రోగులకు నాణ్యమైన వైద్యం అందుతుందన్నారు. రాబోయే వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు అవగాహనతో పాటు నిత్యం నాణ్యమైన వైద్యం అందించేందుకు వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని, దానికి తగు జాగ్రత్తలు ఇప్పటినుండే తీసుకోవాలని, మరియు అన్ని విభాగాల అధికారులు ప్రజలకు ఆరోగ్య విషయంలో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మంగమ్మ, ఎమ్మార్వో శారద, ముల్కనూర్ వైద్య అధికారి డా.శివ కుమార్ రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ శ్రీరామ్ నాయక్,యుడిసి కుమార్, శ్రీహరి, విజయలక్ష్మి ,ఫార్మాసిస్ శ్రీదేవి, వెంకటేశ్వర్లు, అనిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి



**రాయపర్తి, మే 31, ప్రజా జ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని, ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం తొర్రూర్‌లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసు కోవాలి అని రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తొర్రూర్ పట్టణంలో హనుమాండ్ల రాజేందర్ రెడ్డి- ఝాన్సీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హాజరా హాస్పిటల్ యాజమాన్యం అందిస్తున్న ఉచిత వైద్య శిబిరం కోసం మండల స్థాయి సమీక్ష సమావేశం రాయపర్తి మండల కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరూ తొర్రూర్ పట్టణంలో హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని, నిష్ణాతులైన వైద్యులచే నిర్వహిస్తున్న ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో అన్ని రకాల దీర్ఘకాలిక రుగ్మతలకు సైతం మందులు అందించబడతాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మను కృష్ణారెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ కృష్ణమాచారి, వందన పేట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సభ్యులు మహేందర్ రెడ్డి,సభ్యులు,మండల ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు యాకుబ్‌ను పరామర్శించిన శ్రీనివాస్, ఏ 7రిపోటర్



**చెన్నారావుపేట మే31( ప్రజా జ్యోతి) :** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన జాటోతు యాకుబ్, తెలంగాణ సమాజం తెలుగు దినపత్రిక వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కీ నర్సంపేట ఏరియా సివిల్ హాస్పిటల్‌లో, చేతికి కంతి లాగా ఏర్పడగా, సర్జరీ అయినందున, తోటి జర్నలిస్టు మిత్రులు జన్ను శ్రీనివాస్ ఏ 7 ఉమ్మడి వరంగల్ జిల్లా రిపోర్టర్ యాకుబ్ ను వారి స్వగృహంలో పరామర్శించారు. భగవంతుడు మీరు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులకు జర్నలిస్టు మిత్రుడు యాకుబ్ కి మనో ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది

# పొట్లపల్లి వారి సేవలు ప్రజలకు ఎంతో అవసరం

- స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనయం - రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి



**రఘునాథపల్లి, మే 31( ప్రజాజ్యోతి) :** మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి మేము సైతం అంటూ ప్రజల కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సేవ సంస్థలు అభినందనీయమని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పొట్లపల్లి కమల మనోహర్ రావు ఫౌండేషన్ అశ్వరావు పల్లి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ప్యూరి ఫైర్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బస్టాండ్ సమీపంలో ప్రయాణికులకు ప్రజలకు మంచినీటి సరఫరా చేయడం చాలా సంతోషకరమని అన్నారు. పల్లె పల్లెల్లో అనేక సేవా కార్యక్రమం చేపట్టి ముందుకు వస్తున్న వారి సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ యజమాని పొట్లపల్లి కళాధర్ రావు, జనగామ డిపో మేనేజర్. స్వాతి,కుర్ర సురేందర్ గౌడ్,సంస్థ ప్రతినిధి రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు కావటి ముత్యాలు పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆరోగ్య అవగాహన సదస్సు




**వరంగల్ సిటీ, మే 31(ప్రజాజ్యోతి) :** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సహకారంతో శనివారం ఆరోగ్య అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పల్మోనాలజీ నిపుణులు డా. పూర్ణచంద్ పాల్గొని మాట్లాడుతూ, పొగాకు, గుట్కా వంటి ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలను పూర్తిగా దూరం పెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఊపిరితిత్తుల ఆరోగ్యం మన ఆరోగ్యానికి ముఖ్యమైన భాగమని, వాటి సంరక్షణకు అవగాహన అవసరమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయమూర్తి నిర్మలా గీతంబ మాట్లాడుతూ ప్రజలంతా పొగాకును మానుకుని ఆరోగ్యవంతమైన జీవన శైలిని అవలంబించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం కూడా మనకు బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికిపైగా ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి మెడికవర్ హాస్పిటల్ తరఫున ఉచిత ఓపీ కూపన్లు అందజేశారు. ఈ కూపన్లతో మెడికవర్ హాస్పిటల్ ను సందర్శించి ఉచితంగా వైద్యులను సంప్రదించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.

# యునాని వైద్యుడు శంకర్, ఆధ్వర్యంలో యోగపై అవగాహన కార్యక్రమం





**బయ్యారం, మే 31 ప్రజాజ్యోతి :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సిబ్బందికి జూన్ 21న ప్రపంచ ఆరోగ్య యోగా డే సందర్భంగా యునాని వైద్యుడు శంకర్ ఆధ్వర్యంలో యోగ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ పావని మాట్లాడుతూ... ప్రపంచంలో యోగా వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని, దీనివల్ల శరీరం ఆరోగ్యంగా మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారికి వీలైన సమయంలో యోగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,యునాని సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

- మరిపెడ ఎస్సై సంతోష్ - వ్యవసాయ అధికారి వీరా సింగ్



**మరిపెడ,మే31(ప్రజాజ్యోతి) :** నకిలీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మరిపెడ ఎస్సై సంతోష్ కుమార్ హెచ్చరించారు.రైతుల అమాయకత్వాన్ని ఆసరా తీసుకొని నకిలీ విత్తనాలు విక్రయిస్తే ఫర్టిలైజర్ వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మరిపెడ ఎస్సై సంతోష్ కుమార్,మరిపెడ వ్యవసాయ అధికారి వీరా సింగ్ అన్నారు.మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఉన్న ఫెర్టిలైజర్ షాపులను వారు శనివారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎరువులు,విత్తనాలు, పురుగుమందులు తీసుకునే ముందు ఫర్టిలైజర్ వ్యాపారుల వద్ద ఎమ్మార్పీ ధరల పట్టిక చూసి తీసుకోవాలని సూచించారు. ప్రతి షాపు నుంచి కచ్చితంగా రసీదులు తీసుకోవాలని సూచించారు.ఫర్టిలైజర్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే సహించే ప్రసక్తి లేదని హెచ్చరించారు. నాణ్యమైన విత్తనాలు వానాకాలం సీజన్లో రైతులకు అందించాలని,కాలం చెల్లిన విత్తనాలు అందించి రైతులను మోసం చేసే ఫర్టిలైజర్ వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని మరోసారి హెచ్చరించారు. ప్రతి ఫర్టిలైజర్ దుకాణంలో ధరల పట్టిక ఉండాలని,స్టాక్ రిజిస్టర్ మెయింటెనెన్స్ చేయాలని,ఎరువులు,విత్తనాలు బ్లాక్ మార్కెటుకు తరలిస్తే చూస్తూ ఊరుకోబోమని తెలిపారు.

# మదర్సా విద్యార్థులకు యూనిఫారం డ్రెస్‌లు ఉచితంగా అందించిన కేకే బ్రదర్స్



**మరిపెడ,మే31(ప్రజాజ్యోతి) :** మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఉన్న మదర్సా అరబియా ఇస్లదుల్ ఉలూమ్ బాలుర మదర్స లో శనివారం నన్నేసాబ్ గౌసియా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేకే బ్రదర్స్ సుమారు 60 మంది విద్యార్థులకు మదర్స యూనిఫారంలు అందించారు.ఈ సందర్భంగా మదర్సా ప్రిన్సిపాల్ బది ఉజ్జిమా మాట్లాడుతూ.. మా మదర్సా పిల్లలకు స్కూల్ యూనిఫారం స్కూల్ డ్రెస్సులు అందించడం సంతోషకరమైన విషయమని అన్నారు. నన్నేసాబ్ గౌసియా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ ఖలీల్ సాబ్ మాట్లాడుతూ ఈ మదర్సాలో పేద,బీద, అనాథ పిల్లలు ఉర్దూ తో పాటు ఇంగ్లీష్, తెలుగు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మా చారిటబుల్ ట్రస్ట్ తరఫున స్కూల్ యూనిఫామ్ అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ నేర్చుకోవాలని నిర్వాహకులు విద్యార్థులకు ఏమి అవసరం ఉందో అర్థం చేసుకొని,వారికి సమకూర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కేకే బ్రదర్స్, రజబ్ అలీ,జహంగీర్ సాబ్, అఫ్జల్ సాబ్,యాకుబ్ జానీ , సయ్యద్ సర్వర్ యాకూబ్ పాషా,సయ్యద్ లతీఫ్, అప్సర్, తదితరులు పాల్గొన్నారు.

# ముప్పిడి యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు లేతాకుల రంగారెడ్డి



**రాయపర్తి మే 31 ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముప్పిడి పెద్ద సంజీవ, సంపత్ తండ్రి ముప్పిడి యాదగిరి అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు మండల శ్రీధర్, పార్టీ ముఖ్య నాయకులు గుమ్మడిరాజ్ వెంకన్న, పిట్టల వెంకటయ్య, ముప్పిడి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలి ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పిలుపు



దేవరకొండ, మే 31(ప్రజాజ్యోతి): నల్గొండ జిల్లా వ్యాప్తంగా జూన్2 న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.....14 ఏళ్ల అలుపెరగని పోరాటంతో, ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.నియోజకవర్గ కేంద్రాలలో, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాల కేంద్రాలలో జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఎగురవేసి, పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలి అని ఆయన కోరారు.పార్టీ నాయకులు, శ్రేణులంతా పాల్గొనాలని, ప్రజలతో కలిసి అవతరణ వేడుకలు ఘనంగా జరపాలి అని ఆయన తెలిపారు.అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సాకారం అయిందని ఆయన గుర్తు చేశారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర సర్కార్ కు కూడా దిక్సూచిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ గడ్డపై పురుడు పోసుకున్న రైతు బంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికే దారిచూపే దీపస్తంభంలా నిలవడం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని ఆయన స్పష్టం చేశారు.

## ఆలేరు మండల రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ

ఆలేరు, మే 31 (ప్రజా జ్యోతి): రైతుల పచ్చిరొట్టు సాగుకు అవసరమైన జీలుగ విత్తనాలు ఆలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (కో ఆపరేటివ్ బ్యాంకు)లో 50% సబ్సిడీతో అందుబాటులో ఉన్నాయని కొలనుపాక వ్యవసాయ విస్తరణ అధికారిశనివారం విలేకరులకు తెలియజేశారు. ప్రతి 30 కిలోల విత్తన సంచి ధర రూ.4,275 కాగా, ప్రభుత్వం అందిస్తున్న రూ.2,137.50 సబ్సిడీతో, రైతులు కేవలం రూ.2,137.50 మాత్రమే చెల్లించి ఈ విత్తనాలు పొందవచ్చు అన్నారు. విత్తనాల సంఖ్య పరిమితంగా ఉన్నందున, అర్హులైన రైతులు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలియజేశారు.విత్తనాలు పొందదానికి రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్ జిరాక్స్ ప్రతుల తోపాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఆలేరు కార్యాలయాన్ని సంప్రదించాలని అన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

## అంగన్వాడీ టీచర్ పదవి విరమణ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 31(ప్రజాజ్యోతి): గత 26 సంవత్సరాలుగా ఐసిడిఎస్ అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహించిన సరోజినీ శనివారం పదవి విరమణ చేశారు.శనివారం చివ్వెంల మండలం దురాజ్ పల్లి సెక్టార్ కుడకుడ అంగన్వాడి సెంటర్ 1 లో ఆమెను తోటి అంగన్వాడీ టీచర్లు





ఘనంగా సన్మానించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన పలువురు ప్రముఖులు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహించే ఉద్యోగులకు ఉద్యోగ పదవి విరమణ సహజమని అన్నారు.ఈ కార్యక్రమంలో సిడిపిఒ శ్రీవాణి,ఏసిడిపిఒలు సాయిగీత,సూపర్వైజర్లు సునీత,శ్రీదేవి,దురాజ్ పల్లి సెక్టర్ అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుజ్జ గ్రామానికి లింకు రోడ్డు వేయండి

### గ్రామ యువకుల నిరసన

సంస్థాన్ నారాయణపురం, మే 31, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామం నుంచి ఇతర గ్రామాలకు వెళ్లే రోడ్డు పూర్తి చేయడం లేదని ఆ గ్రామ యువకులు శనివారం గ్రామపంచాయతీ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. అంతకుముందు గుజ్జ గ్రామము నుంచి ఇతర





గ్రామాలకు వెళ్లే రోడ్డ వెంట పాదయాత్రలు చేసి నిరసన వ్యక్తం చేశారు. గుజ్జ గ్రామంలో నుంచి చల్మెడ, గుజ్జ నుంచి ఏపూర్, గుజ్జ నుంచి లింగవారి గూడెం, గుజ్జ నుంచి కోతులాపురం గ్రామాలకు వెళ్లే రోడ్లను పూర్తి చేయకపోవడంతో మా గ్రామానికి వచ్చిపోయే ప్రజలకు రవాణా సౌకర్యం సరిగ్గా లేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని విమర్శించారు. ప్రతి ఎన్నికల సమయంలో నాయకులు వచ్చి గ్రామాభివృద్ధిని చేస్తామని రోడ్లు పూర్తి చేస్తామని హామీలు ఇచ్చి వెళ్లిపోవడం తప్ప పూర్తిచేసిన దాఖలాలు లేవని ఆరోపించారు. హామీలు ఇచ్చి వెళ్లిపోయే నాయకులు ఇకనైనా ఆలోచించి మా గ్రామం నుంచి ఇతర గ్రామాలకు వెళ్లే లింకు రోడ్లన్నింటినీ పూర్తి చేసి గ్రామాభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడైనా మా గ్రామ సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ యువకులు ఎలిజాల శ్రీను, చిన్నం ప్రశాంత్ కుమార్, బొద్దుల సాంబశివరావు, పగిళ్ల శ్రీకాంత్, ఏసురుల బాబు, చిన్నం రాజేష్, పరసనబోయిన శంకర్, బంగారు వేణు, శ్రీపతి నమరసింహారెడ్డి, పోలోజు ప్రకాష్, వెలిజాల శ్రీకాంత్, పదననబోయిన లింగస్వామి, దోటి సీతారాం, గోపరాజు మని, వెలిజాల మహేష్ పోలోజు శివ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 20లక్షల విలువగల 115 మొబైల్ ఫోన్లను రికవరీ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 31(ప్రజాజ్యోతి): శనివారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల



నుండి వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 20 లక్షల రూపాయల విలువ గల 115 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్పీ నరసింహ చేతుల మీదుగా సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు (బాధితులకు) అందజేయడం జరిగింది.అధనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, సూర్యాపేట డి.ఎస్.పి ప్రసన్నకుమార్ తో కలిసి బాధితులకు మొబైల్స్ అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మధ్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు.సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డి ఓ టి (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్) సి ఈ ఐ ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని,ఈపోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని ఎస్పీ వివరించారు.ఎవరైన మొబైల్



పోగొట్టుకున్న లేదా దొంగలించబడిన వెంటనే %ఖఆ×=% పోర్టల్ ( %హ్ట్టూ://ఏఏఏ.ఛెఇఋ.గ్వ్.ఇన%% ) నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా దరఖాస్తు సంబంధిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు, వినియోగదారులు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్



దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు.ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ మొబైల్స్ రికవరీ చేయడం కోసం పోలీసు శాఖ కృత నిశ్చయంతో పని చేసినారు, ఒక్కో ఫోన్ రికవరీ కోసం చాలా కృషి చేశారు,ప్రజల కోసం పోలీసు ఎప్పుడు అందుబాటులో అంటారు,సమస్యలు వస్తే పోలీసు సేవలు వినియోగించుకోవాలి, పోలీసులు మనకోసం అన్నారు అని భావన ప్రతి ఒక్కరిలో ఉండాలి అన్నారు.జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని,పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసుల టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంతోషిత బాధితులు జిల్లా ఎస్పీ కి,పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఫోన్ పోగానే బ్యాంకింగ్ కు సంబంధించి అన్ని బ్లాక్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి,డి.ఎస్.పి ప్రసన్న కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగబూషణ రావు,సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్,ఐ టి కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్,ఐటి కోర్ సిబ్బంది,పోలీస్ స్టేషన్ సిబ్బంది మొబైల్ పోగొట్టుకున్న బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సభకు భారీగా తరలిన దేవరకొండ జర్నలిస్టులు

దేవరకొండ, మే 31(ప్రజా జ్యోతి ): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫోరం (టీయూడబ్ల్యూజే 143) రజతోత్సవ వేడుకలు హైదరాబాద్‌లోని జలవిహార్‌లో ఘనంగా జరిగాయి. ఫోరం 25 వసంతాలు పూర్తిచేసుకున్న చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని ఈ భారీ సభను నిర్వహించారు. టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పిలుపు మేరకు, దేవరకొండ నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ఈ ఉత్సవంలో పాలుపంచుకునేందుకు తరలివెళ్లారు. దేవరకొండ నియోజకవర్గ టీయూడబ్ల్యూజే అధ్యక్షులు కొమ్మినేని అంజనేయులు యాదవ్ నేతృత్వంలో నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులందరూ ఏకతాటిపై ఈ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొమ్మినేని అంజనేయులు మాట్లాడుతూ, "జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటుడుతున్న ఏకైక బలమైన వేదిక టీయూడబ్ల్యూజే 143. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంలో ఈ ఫోరం కీలక పాత్ర పోషిస్తుందన్న నమ్మకం మాకుంది," అని



పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి, వారి వృత్తిపరమైన అభివృద్ధికి టీయూడబ్ల్యూజే 143 అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ రజతోత్సవ సభ, జర్నలిస్టుల ఐక్యతను, వారి వృత్తి పట్ల నిబద్ధతను మరోసారి చాటిచెప్పిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ ఈ కార్యక్రమంలో వాంకునావత్ సుభాష్ నాయక్ జిలాని ,సముద్రాల వేణు,, భాను, సాయి,మణికంఠ, రమేష్,నారాయణ, విష్ణు, రాజేష్, వెంకటరమణ, అంజి,శంకర్, హుస్సేన్ .రాంబాబు, మహేష్, యాదగిరి, శ్రీను, వినయ్,మహేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు

## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

**ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి :కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్**

కోదాడ టౌన్, మే 31 ( ప్రజా జ్యోతి): మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద వాహనదారులకు అవగాహన నిర్వహించి అనంతరం ఆయనమాట్లాడుతూ. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని. ఈ సందర్భంగా త్రిబుల్ రైడింగ్ చేస్తున్న



వాహన చోదకులకు జరిమాన విధించడం జరిగిందని తెలిపారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ప్రమాదాల నివారణ కోసమే పోలీసులు పని చేస్తున్నారని, వాహనదారులు ట్రాఫిక్.నియమాలుఉల్లంఘించవద్దని అన్నారు. సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు, సురక్షితమైన డ్రైవింగ్ గురించి తగు జాగ్రత్తలు తెలిపారు. ఆయన వెంట కానిస్టేబుల్ ఉపేందర్ గౌడ్, భద్రాచలం పోలీస్ సిబ్బంది, వాహనచోదకులు ఉన్నారు.

## మానసిక, శారీరక వికాసానికి క్రీడలు ఎంతో అవసరం: ధనుంజయులు

### సారాజిపేటలో ఉచిత వేసవి వాలీబాల్ శిబిరం విజయవంతంగా ముగింపు

ఆలేరు, మే 31 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ, జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో సారాజిపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత వేసవి వాలీబాల్ శిక్షణా శిబిరం శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పరి జ్యోతి రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కే. ధనుంజయులు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక, శారీరక వికాసానికి దోహదపడతాయి. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ఉద్యోగాలలో





రెండు శాతం రిజర్వేషన్ కల్పిస్తోంది. క్రీడలు మాత్రమే కాకుండా క్రమశిక్షణ, సహనశీలత వంటి విలువలు కూడా విద్యార్థుల్లో పెంపొందిస్తాయి. యువ క్రీడాకారులు ప్రతిభను చాటుతూ జిల్లాకు పేరు తీసుకురావాలి అన్నారు. మాజీ ఎంపీటీసీ రచ్చ కావ్య రామ్ నర్సయ్య మాట్లాడుతూ ఈ శిబిరంలో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి నేను వ్యక్తిగతంగా క్రీడా దుస్తులు అందిస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత అధికారి నికిత, పుష్ప మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, మాజీ సర్పంచ్ బండ పద్మ, పర్యతాలు స్కూల్ చైర్మన్ పుట్టల జ్యోతి రామ్ నరసయ్య, ఫిజికల్ డైరెక్టర్ నదనంతల మధుసూదన్, ఇతరులు దివాకర్, రాకేష్, ప్రణయ్, ఎల్లేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

- విశ్రాంత ఉద్యోగుల సమూహిక జన్మదిన వేడుకలు
- పెన్షనర్స్ భవన్ లో ఘనంగా సామూహిక జన్మదిన వేడుకలు
- రాష్ట్రంలోనే ఆదర్శంగా కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం
- రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య

కోదాడ టౌన్ ,మే 31 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోనే కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య అన్నారు.హో శనివారం కోదాడ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్ లో 26వ



జన్మదిన వేడుకలను కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన మే నెలలో జన్మించుకునేవారివిశ్రాంత ఉద్యోగులకుపొట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉండటే ఆరోగ్యానికి మంచిదని ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కోదాడ సంఘం వారు చేసే కార్యక్రమాలను చూసి రాష్ట్రవ్యాప్తంగా ఇతర పెన్షనర్లు అనుసరిస్తున్నారని ఇది తమ సంఘానికి ఎంతో గర్వకారణం అన్నారు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు,రఘువర ప్రసాద్, విద్యాసాగర్, ,పొట్ల జగన్మోహన్ రావు,అమృత రెడ్డి, వరప్రసాద్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో సందడి చేసిన బద్మాషులు చిత్ర బృందం

### రాఘవ థియేటర్లో జిందగీ బిలాలే సాంగ్ విడుదల

మిర్యాలగూడ, మే 31,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలో శనివారం బద్మాషులు




సినిమా చిత్ర బృందం సందడిచేసింది. పట్టణంలోని రాఘవ థియేటర్ వద్దకు వెళ్లి ప్రేక్షకులతో ముచ్చటించింది. తొలుత స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి జూన్ 6న విడుదల కానున్న బద్మాషులు సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు.కథానాయకులు చింతల మహేష్, విద్యాసాగర్ కారంపూరి, మురళీధర్ గౌడ్, దర్శకుడు శంకర్ చేగూరి లు సినిమాలోని సంభాషణలను చెప్పి ప్రేక్షకులను కొంతసేపు అలరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్మాషులు సినిమా ప్రొమోషన్ సాంగ్ జిందగీ బిలాలే సాంగ్ విడుదల చేయడం జరిగిందని ఈ సాంగ్కు,సినిమా టీజర్ కు మంచి రెస్పాన్స్ వస్తుందన్నారు.మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపూరి, మురళీధర్ గౌడ్ లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'బద్మాషులు' శంకర్ చేగూరి దర్శకత్వంలో బి. బాలకృష్ణ, ఇ.రామ శంకర్ నిర్మించారనితెలిపారు.ఇది మన ఊరి కథ అనే విధంగా ఈ చిత్రంలో పాత్రలు చాలా సహజంగా ఉంటాయని అన్నారు దైరెక్టర్ శంకర్ చేగూరి. వంద శాతం జనాలను రెండు గంటలు నవ్వించాలనే ఉద్దేశ్యంతో బద్మాషులు చిత్రాన్ని తెరకెక్కించామని తెలిపారు.తమ సినిమాని జూన్ 6న థియేటర్లో చూసి ప్రేక్షకులు విజయవంతం చేయాలని కోరారు. కథానాయకుడిగా నటించిన మహేష్ చింతల ఇదే నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలానికి చెందిన వ్యక్తి కావడం, అతను మిర్యాలగూడ లోనే విద్యాభ్యాసం చేయడంతో అతని మిత్రులంతా మహేష్ ను ఘనంగా సన్మానించారు. సినిమా విజయవంతమై మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.




## తప్పిపోయిన వృద్ధురాలు



మిర్యాలగూడ, మే 31,( ప్రజాజ్యోతి ): మండలంలోని యాద్గార్ పల్లి కి చెందిన 60 సంవత్సరాల వృద్ధురాలు అన్న పూరి ఎల్లమ్మ ఈనెల 27 నుండి కనిపించకుండా పోయినట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య శనివారం తెలిపారు. గత రెండు నెలలుగా వయోభారంతో మతిస్థిమితం కోల్పోయిన వృద్ధురాలు ఈనెల 27న ఇంటి ముందర మెట్లపై కూర్చుని ఉండడం తో కుటుంబ సభ్యులు ఎవరి పనుల్లో వాళ్ళు ఉన్నారని, అనంతరం పరిశీలించగా వృద్ధురాలు ఎటో వెళ్లిపోయినట్లు గుర్తించారు. ఆమె ఆచూకీ కోసం పలుచోట్ల వెతికినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో మనవడు అన్న పూరి జయంత్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వృద్ధురాలి ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందజేయాలని ఎస్సై లక్ష్మయ్య కోరారు.

### మాక్లూర్ గ్రామంలో శ్రీ పాండుండురంగ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సతీ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల



**ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాదు రూరల్ ఆర్ సి** మాక్లూర్ లో 2023 లో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల గారు నిర్మించిన శ్రీ పాండురంగ స్వామి, శ్రీ అయ్యప్ప స్వామి,శ్రీ వీరహనుమాన్ ఆలయం ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా వేద పండితులతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణులకు గోదానం ఇచ్చారు.పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం అన్న ప్రసాదం అందజేశారు. 25వ వివాహ వార్షికోత్సవ%శీ% సందర్భంగా తన వ్యవసాయ క్షేత్రం లో ఏకబిలం మరియు కొబ్బరి మొక్కలను నాటారు.

### నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బిగాలని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘం కార్యవర్గం





**ప్రజాజ్యోతి న్యూస్.నిజామాబాదు రూరల్ ఆర్ సి** ఇటీవలే పద్మశాలి కుల సంఘం ఎన్నికల్లో గెలుపొందిన నూతన అధ్యక్షులు పెంట దత్తాద్రి గారు మరియు కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల గారిని మర్యాద పూర్వకంగా కలిశారు.నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి వారిని శాలువాలతో సన్మానించారు.కలిసిన వారిలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఎనుగందుల మురళి, కన్న దుబ్బరాజ,బాగుల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి చౌటి భూమేశ్వర్ ,కార్యదర్శులు అవధూత రాములు,ఎనుగందుల సుభాష్ ,భూసరవి,కోశాధికారి మోర సాయిలు,ప్రచార కార్యదర్శి బూస శ్రీనివాస్ ,కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి గంగరాజు మరియు కులసంఘం నాయకులు సత్యపాల్,బిల్లా మహేష్,భాస్కర్ తదితరులు ఉన్నారు.

### రైతులకు నకిలీ విత్తనాలు

## అమ్మితే క్రిమినల్ కేసులు

వ్యవసాయ అధికారి లావణ్య, ఎస్సై మహేష్ తనిఖీ




**బాల్కొండ ఆర్ సి మే 31 ప్రజాజ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల కేంద్రంలో పలు విత్తనాలు ఎరువుల దుకాణాలను వ్యవసాయ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి లావణ్య, ఎస్సై జి. మహేష్ శనివారం తనిఖీ చేశారు. విత్తనాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. విత్తనాలకు సంబంధించిన స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని, రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేసి దుకాణాలు సిజ్ చేస్తామని హెచ్చరించారు. విక్రయాలకు సంబంధించిన బిల్లులు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. అన్ని లైసెన్సులకు సంబంధించిన రిజిస్టర్లను విధిగా మెయింటెన్ చేయాలి తప్పనిసరిగా మండల వ్యవసాయ అధికారితో సంతకం చేయించాలని, ఎట్టి పరిస్థితుల్లో లూస్ సీడ్ అమ్మరాదని తెలిపారు.అన్ని లైసెన్సులకు సంబంధించిన రిజిస్టర్లను విధిగా మెయింటెన్ చేయాలి తప్పనిసరిగా మండల వ్యవసాయ అధికారితో సంతకం చేయించాలని, ఎట్టి పరిస్థితుల్లో లూస్ సీడ్ అమ్మరాదని తెలిపారు. ఎప్పటికప్పుడు వచ్చిన స్టాక్ రిజిస్టర్ లో ఎంట్రీ చేయాలని అన్ని లైసెన్సులను కనబడే విధంగా డిస్ప్లే చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లావణ్య, ఎస్సై జి. మహేష్, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇళ్లలో చోరీ

**భీమ్ గల్ మే 31 ప్రజా జ్యోతి** భీమ్ గల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని బడా భీమ్ గల్ గ్రామం లో శుక్రవారం అర్ధరాత్రి తాళం వేసిన రెండు ఇళ్లల్లో గుర్తు తెలియని దుండగులు తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు.భీమ్ గల్ ఎస్సై జి.మహేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కాళ్ల గడ్డ నర్సు తన ఇంటికి తాళం వేసి కొడుకు ఇంటి దగ్గర పడుకోగా ఇంటి తాళం పగలగొట్టి ఇరువై వేలు అదే గ్రామానికి చెందిన గన్నాల ఉమ ఇంటి తాళాలు పగల గొట్టి పదివేల నగదును దోచికెళ్లినట్లు ఎస్సై తెలిపారు.బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# పొగాకు నియంత్రణే ఆరోగ్య భారతం అవగాహన ర్యాలీ సదస్సు

- ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కార్యక్రమం






**నిజామాబాద్,:** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం (%ఔశీతీశ్రీ‌ు చీశీ ుశీఙ్ఞషషశీ ఋuం%) సందర్భంగా శనివారం నగరంలోని మాలపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ మరియు సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) ఆధ్వర్యంలో జరుపుకునే ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యం ు పొగాకు వాడక వల్ల కలిగే హానికర ప్రభావాలను ప్రజలకు తెలియజేయడం, ధూమపానాన్ని మానేందుకు ప్రోత్సహించడం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉప ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, డాక్టర్ అంజనా, ఎన్‌సీడీ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ సామ్రాట్ యాదవ్, డాక్టర్ వెంకటేష్ తదితరులు మాట్లాడుతూ 'ధూమపానం ఆరోగ్యాన్ని కాదు, జీవనాన్ని దహనం చేస్తుంది. ఒక సిగరెట్ వల్ల ఒక్క నిమిషం సంతోషం కనిపించొచ్చు, కానీ జీవితాంతం బాధలు మిగులుతాయి. మీ ఇంట్లో ధూమపానం ఉంటే ఆరోగ్యానికి తలుపు మూసినట్టే." విషపదార్థాల ముప్పు సిగరెట్, బీడీ, గుట్కా వంటి పొగాకు పదార్థాల్లో నికోటిన్, టార్ వంటి ప్రమాదకర పదార్థాలు ఉంటాయి. ఇవి ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండెపోటు, నోటి క్యాన్సర్, స్ట్రోక్ వంటి ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతాయి. అలాగే పాసివ్ స్మోకింగ్ వల్ల ధూమపానం చేయని వారు కూడా తీవ్రంగా ప్రభావితమవుతారు ు ముఖ్యంగా చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు.

**ధూమపానం వదిలితే కలిగే ప్రయోజనాలు:**

20 నిమిషాల్లో గుండె స్పందన సాధారణ స్థాయికి వస్తుంది

12 గంటల్లో రక్తంలోని కార్బన్ మోనో ఆక్సైడ్ స్థాయి తగ్గుతుంది

3 నెలల్లో ఊపిరితిత్తుల పనితీరు మెరుగవుతుంది

1 సంవత్సరం తర్వాత గుండె సంబంధిత ప్రమాదం తగ్గుతుంది

వాక్యాలు %–% మార్పు కోసం నినాదాలు:

1. "పిల్లలకు మంచి భవిష్యత్తు కావాలంటే... ముందుగా మీరు ధూమపానాన్ని మానండి."
2. "ప్రేమించండి %–% మీ శరీరాన్ని, మీ కుటుంబాన్ని, మీ జీవితాన్ని. ధూమపానానికి స్వస్తి చెప్పండి!"
3. "మీరు తాగిన ప్రతి సిగరెట్.. మీ జీవితాన్ని కాపాడే కొన్ని నిమిషాలను కొట్టేస్తుంది."
4. "ఆరోగ్యమే మహాభాగ్యం.. సిగరెట్ దాన్ని దూరం చేస్తుంది."
5. "ధూమపానానికి 'నో' అనండి %–% జీవితానికి 'హెలో' చెప్పండి."

ఈ సందర్భంగా పోస్టర్ ప్రదర్శన, ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించబడింది. వైద్య అధికారులతో పాటు డాక్టర్ సహిస్తా ఫిర్దోష్, డాక్టర్ అజ్మతున్నేస్ బేగం, డాక్టర్ భార్గవి, డాక్టర్ అవంతి, డిహెచ్ఇ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, గోవర్ధన్, గిరిధర్, పర్యవేక్షకురాలు శ్యామల, షాదుల్లా మెడికల్ కాలేజీ విద్యార్థులు, సీతారాం నగర్, అర్సపల్లి ఆరోగ్య కేంద్రాల ఆశా కార్యకర్తలు, %ూచీవీం% పాల్గొన్నారు.

## ఎంపీ అర్వింద్ చొరవతో నవోదయాల పట్ల హర్షం




**ప్రజాజ్యోతి న్యూస్ మే 31: నిజామాబాద్ రూరల్ ఆర్ సి** పార్లమెంట్ ఎం.పీ అర్వింద్ చొరవతో నిజామాబాద్ మరియు జగిత్యాల జిల్లాల్లో రెండు జవహర్ నవోదయ విద్యాలయాలు మంజూరి చేయించినందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నేషనల్ యూత్ ప్రాజెక్ట్, యునైటెడ్ నేషన్స్ అఫ్ యూత్ ఆర్గనైజెషన్ మరియు దక్షిణ ఆసియా మైత్రి సదస్సు చెర్మన్ ఉట్నూర్ సత్యగౌడ్, సెక్రటరీ జనరల్ బి. ఆర్. నర్సింగ్ రావు హర్షం వ్యక్తం చేశారు.ఏం. పి. చొరవతో నిజామాబాద్ మరియు జగిత్యాల జిల్లాల్లో నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వారూ ఏం. పి. అరవింద్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.ఇది ఇలా ఉండగా ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించాలని ఏం. పి. అరవింద్ నవోదయ విద్యాలయ సమితి డిప్యూటీ కమిషనర్ గోపాలకృష్ణ లేఖ రాయగ నిజామాబాదు నగరంలోని డైట్ కళాశాలల్లో తరగతులు ప్రారంబిస్తున్నట్లు అధికారులు తెలిపారు. శాశ్వత భవన నిర్మాణ%శీ% కలిగోట్‌లో నిజామాబాద్ జిల్లాలో శాశ్వత భవన నిర్మాణానికి జక్రాన్ పల్లి మండలం కలిగోట శివారులోని సర్వేనెంబర్ 1063 (30) ఎకరాల భూమి నవోదయ విద్యాలయ సమితికి అందజేశారు.తాత్కాలిక భవన మరమ్మత్తుల కొరకు తన యొక్క ఎంపీ నిధుల ద్వారా 20 లక్షలు మంజూరు చేసినందుకు జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారని ఈ సందర్భ%శీ%గా ఉట్నూర్ సత్యగౌడ్, బి. ఆర్. నర్సింగ్ రావు ఎం.పీ అర్వింద్ కు ధన్యవాదాలు తెలియజేశారు

## రక్తదానం చేస్తే ప్రాణదానము చేసినట్లే

- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్
- రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో రక్తదాన శిబిరం
- అభినందించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు




**నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, మే 31 :** తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ తరపున రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రారంభించగా, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులతో పాటు వివిధ శాఖలకు చెందిన సుమారు 60 మంది ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. తలసేమియా పేషెంట్ల కోసం రక్తదాన శిబిరం నిర్వహించడం గొప్ప విషయమని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. అన్ని దానాలలోకెల్లా రక్తదానం ఎంతో గొప్పదని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు ఉపకరిస్తుందని గుర్తు చేశారు. హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ నెలకొల్పి, రెవెన్యూ ఉద్యోగుల సంఘం ద్వారా ప్రతీ ఏటా ఈ తరహా సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుండడం ముదావహమని, ఇదే స్ఫూర్తితో మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రక్తదానం చేసిన ఉద్యోగులకు రెవెన్యూ ఎంప్లాయీస్ అసోసియేషన్ తరపున ప్రశంసా పత్రాలు అందజేశారు. రెడ్ క్రాస్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ప్రభు, అసోసియేషన్ ప్రతినిధులు మహేష్, శ్రీనివాస్, తహసీల్దార్ సత్తయ్య రెడ్డి, రెడ్ క్రాస్ బాధ్యులు బుస్స ఆంజనేయులు, తోట రాజశేఖర్, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## ఆలయంలో హరిత హారం



**బాల్కొండ ఆర్ సి మే 31 ప్రజా జ్యోతి** పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా నిజామాబాద్ జిల్లా బాల్కొండ లో 523 సంవత్సర కాల క్రితం కొలువై ఉన్న శ్రీ నిమి షా%శీ%భ ఆలయంలో శనివారం ఆలయ ప్రాంగణంలో కొబ్బరి, వేప, మర్రి, మేడి మొక్కల్ని నాటారు.ఆలయ ప్రాంగాణంలో నాటిన మొక్కల్ని ఉచితంగా హైదరా బాద్ లోని దిల్ సుఖ్ నగరలోల్ పోలకొండ సంతోష్, మాలతీ కుటుంబం వారిచే మొక్కల్ని ఆలయానికి అందజేయగా అమ్మ వారి సేవకులైన ఎస్. సంతోష్ కుమార్,బ్రాహ్మ రౌతు నర్సింగ్ రవు మొక్కల్ని ఉత్సాహవంతంతో మొక్కల్ని నాటారు. ఇది ఇలా ఉండగా బాల్కొండ లో అతి పురాతన ఆలయంలో 2018 ఏప్రిల్ నుండి ప్రతినెల మొదటి శుక్రవారం వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులచే అన్న దానం జరుగుతూ ఉండటం విశేషం. అలాగే ఆగస్ట్ నెల నుండీ అన్నదానానికి ఖాళీలు ఉన్నాయని అన్నదానం చేసే వారు వెంటనే టోకెన్ నంబర్ తీసుకొని పేర్లు మీ కుటుంబం గ్రూప్ ఫోటో పంపాలని ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావు విజ్ఞప్తి చేశారు. ఆలయ అభివృద్ధి నిర్మాణాలకు ఆర్థిక సహాయం కోసం విజ్ఞప్తి బాల్కొండ లో శ్రీ నిమిషంబ దేవి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ప్రత్యేక నిధులచే "నకాష్" సంఘం నిర్మాణం పూర్తి అయిందని, ఆలయం వెనుక అటాచడ్ బాత్ రూములో టైల్స్, మరియు వివిధ అభివృద్ధి పనుల కోసం భక్తులు కానుకలు ఇస్తే వారి పేర్లని ఆలయం ప్రాంగణంలో శిలా ఫలకం మీద లిఖించ బడుతుందని కావున కానుకలను సమర్పించు కోవాలని భి. గంగాధర్, నర్సింగ్ రావు, భి. సత్యనారా యణ, భి. నరేష్ భక్తులకు విజ్ఞప్తి చేసారు.

## ప్రభుత్వ స్కూళ్లకు చేరుతున్న పాఠ్యపుస్తకాలు

**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 31** కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన పాఠ్య పుస్తకాలు జిల్లా విద్యాధికారి కార్యాలయానికి చేరుకున్నాయి. ఇప్పటి వరకు మొత్తం 94.32 శాతం పాఠ్యపుస్తకాలు వచ్చినట్లు %ణజూ% రాజు తెలిపారు. జిల్లాలోని మండల విద్యావనరుల కేంద్రాలకు ఇప్పటికే 41.06 శాతం పంపిణీ పూర్తి చేసినట్లు %ణజూ% పేర్కొన్నారు.

### విద్యార్థులకు సమయానుగుణంగా

## పుస్తకాలు అందజేసిన అధికారులు



**రాజంపేట మే 31 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలను శనివారం రాజంపేట్ మండల విద్యావనరుల కేంద్రంలో ఘనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పూర్ణచందర్ రావు పాల్గొని, మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రతినిధులకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. విద్యార్థులకు కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠ్య పుస్తకాలు అందించేందుకు అధికారులు చురుగ్గా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఈ ముందడుగు అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిరెడ్డి, ఉపాధ్యాయులు లింగం, సూర్యపాల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యా అవసరాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ చొరవను ఉపాధ్యాయులు, విద్యాధికారులు ప్రశంసించారు.

## బాన్సువాడ డివిజన్ మండలాల

### మున్నూరు కాపు విద్యార్థి విద్యార్థులకు ప్రతిభా పురస్కాలు




**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 31.** బాన్సువాడ డివిజన్ పరిధిలో మండలాల మున్నూరు కాపు విద్యార్థులు 2024 – 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఇంటర్మీడియట లలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఈరోజు మున్నూరు కాపు సంఘంలో కాసుల రోహిత్ అధ్యక్షతన 100 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల రాజు మాట్లాడుతూ ఇంత మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించడం గర్వకారణం అని ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉన్నత చదువుల కొరకు నా వంతు కృషి చేస్తానని కాలేజీలలో ఫీజు రాయితీ కొరకు ప్రయత్నం చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో వెనుకబడిన విద్యార్థులకు అన్ని విధాల సాయం చేస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి పెట్టి గాడి అంజయ్య కోశాధికారి ఆంజనేయులు, బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ , డాక్టర్ తోట కిరణ్ ,ప్రదీప్ పటేల్ ,మరియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొట్టంల గంగాధర్ ,బిట్ల సురేందర్ ,గుడాల నగేష్ మంద ప్రవీణ్,వివిధ మండలాల అధ్యక్షా కార్యదర్శులు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# అసంబద్ధమైన ఉపాధ్యాయుల సర్దుబాటు నియమాలు మార్చాలి

- బడిబాట కార్యక్రమం పూర్తయ్యాక ఉపాధ్యాయుల సర్దుబాటు నిర్వహించాలి
- పిఆర్టియు మెదక్ జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ
- ప్రధాన కార్యదర్శులు సామ్యనాయక్

మెదక్( ప్రజాజ్యోతి )
ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు ఇటీవల విడుదల చేసిన 1267/ %వలీ-శ్రీశ్రీ%-1/2024 ఉత్తర్వులు ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని పిఆర్టియు మెదక్ జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ ప్రధాన కార్యదర్శులు సామ్యనాయక్ లు అన్నారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రం లో మాట్లాడుతూ 2015 నాటి అసంబద్ధమైన రేషనలైజేషన్ నిబంధనలు పాటించాలనడం అసంబద్ధం ప్రభుత్వమిచ్చిన రేషనలైజేషన్ నిబంధనలు ప్రాథమిక విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయి. 60 మంది పిల్లల వరకు 2 టీచర్లు అని నిబంధనలు విధించడం పూర్తి అసమంజసం సంఖ్యతో సంబంధం లేకుండా 30 వరకు ముగ్గురు




టీచర్లు,30 సంఖ్య దాటితే ఐదుగురు టీచర్లు ప్రాథమిక పాఠశాలలో ఉండాలి. అప్పుడే ప్రాథమిక విద్యావ్యవస్థ పటిష్టమై ఉన్నత పాఠశాలకు వచ్చే విద్యార్థులు నాణ్యమైన ప్రమాణాలతో వస్తారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక ఎస్జీటీ పోస్టు హెచ్ ఎం గా అప్గ్రేడ్ చేయాలి. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఏర్పాటు చేసి ఆ సంఖ్యను కూడా సర్దుబాటు నిబంధనలోకి పరిగణలోకి తీసుకోవాలి. ఈనెల 6 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలో తగ్గిపోతున్న విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఈ సంవత్సరం వేసవి సెలవుల్లో కూడా పీటీఏమ్ మీటింగ్లు పెట్టి, విద్యార్థుల తల్లిదండ్రులతో సంప్రదిస్తూ ప్రభుత్వ పాఠశాల యొక్క విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు పనిచేస్తుండడం జరిగింది, దాని యొక్క రిజల్ట్ జూన్ మాసం చివరి వరకు ముమ్మాటికి సంఖ్య పెరిగే అవకాశం ఉంది, ప్రభుత్వం ప్రకటించిన బడిబాటను ప్రస్తుతం నడుస్తున్న తల్లిదండ్రుల మోటివేషన్ను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా గత సంవత్సరం విద్యార్థుల సంఖ్యను ఆధారంగా ఆగమేఘాల మీద రేషనలైజేషన్ ప్రకటించడం ప్రభుత్వ విద్యా వ్యవస్థ నిర్వీర్యం చేయడమే అవుతుంది కాబట్టి ప్రభుత్వం దీన్ని ఆలోచన చేయాల్సిందిగా మనవి. ప్రభుత్వ షెడ్యూల్ తో సంబంధం లేకుండా ఉపాధ్యాయులంతా సెలవుల్లో కూడా ముందస్తుగా బడిబాట నిర్వహిస్తున్నారు. బడిబాట పూర్తయ్యే నాటికి ఈసారి కచ్చితంగా ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. కాబట్టి బడిబాట అనంతరం ఉపాధ్యాయుల సర్దుబాటు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రాథమిక పాఠశాలల పట్ల వివక్ష తగదు..

-ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చేరిన తర్వాత బడుల్లో టీచర్లులేకపోతే ఎలా..? సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్
-మేం ఇంటికి తిరిగి పిల్లల నమోదును పెంచేందుకు ప్రయత్నిస్తుంటే..? అధికారులేమో బడుల్లో టీచర్లు లేకుండా చేస్తున్నారు
-సర్దుబాటు ఉత్తర్వులు వెంటనే రద్దు చేయాలి -ఉపాధ్యాయులను ఆగస్టు, సెప్టెంబర్ నెలలో సర్దుబాటు చేయాలి
-ఎస్ జి టి యు రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్రెడ్డి, -ఎస్ జి టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం,

వెల్దుర్తి ప్రజా జ్యోతి మే 31
రాష్ట్ర ప్రభుత్వం మిగులు టీచర్లను సర్దుబాటు చేయాలని ఉద్దేశంతో తీసుకొచ్చిన అశాస్త్రీయంగా ఉన్న ఈ ఉత్తర్వులు వెంటనే రద్దు చేయాల్సిన అవసరం ఉందని ఎస్ జి టి యు రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం అన్నారు. బడిబాట తర్వాత నమోదు అయిన విద్యార్థుల సంఖ్య ఆధారంగా చేయాల్సిన పని బాధ్యత బడిబాటకు ముందు ఎలా చేస్తారని, ఇప్పటికే ప్రాథమిక పాఠశాలలు ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులతో నడుస్తూ ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. 60 మంది విద్యార్థుల వరకు ఇద్దరే ఉపాధ్యాయులు 18 సబ్జెక్టులు ఎలా బోధించాలని, ఇలా చాలా ఇబ్బందికరమైన పరిస్థితులలో, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం నిర్వహించడానికి, నాణ్యమైన విద్య అందించడానికి ప్రతి పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయులు,తరగతికి ఒక గది మరియు తరగతికి ఒక ఉపాధ్యాయున్ని కేటాయించకుండా పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులను కూడా సర్దుబాటు పేరుతో ఏకపక్షంగా తీసేస్తే,ఆ పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం మరియు గుణాత్మక విద్య అనేది శూన్యం అర్థ రహితమవుతుందన్నారు.ఒకవేళ ఈ ప్రజా ప్రభుత్వం గనక బడుగు బలహీన వర్గాల పేద పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చిత్తశుద్ధితో కనుక ఉన్నట్లయితే ఈ సర్దుబాటు ఉత్తర్వులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలో ఎస్ జి టి ఉ పాధ్యాయులు ఎస్ జి టి యూనియన్ ఆధ్వర్యంలో వేసవిలో విద్యార్థుల నమోదు పెంచడానికి బడిబాట కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇప్పుడిప్పుడే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల వైపు నడిపిస్తున్న సమయంలో మీరు విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోనికి నెట్టే విధంగా తీసుకొచ్చిన ఈ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని ఎస్ జి టి యూనియన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు.



# ఇతర మతస్తుల సెలూన్ షాపులతో జాగ్రత్త..

- ఇతర మతస్తులు చేసిన తుపాకుల దాందాను మా సెలూన్ల నిర్వాహలకు చెడ్డపేరును ఆపాదిస్తే అంగీకరించం
- వారు దాయాది దేశాలైన రోహింగ్యాలై ఉంటారు
- క్షౌరవృత్తిపై నాయిబ్రాహ్మణులకు వృత్తిహక్కు చట్టం తేవాలి
- కొత్వాల్ యాదనరేందర్ అధ్యక్షులు సిద్దిపేటజిల్లా నాయిబ్రాహ్మణ సేవాసంఘం

జగదేవపూర్: మే 31(ప్రజాజ్యోతి)
హైదరాబాదులో ఇతర మతస్తులు సెలూన్ షాపులు పెట్టి మా కులస్తుల పొట్టలు కొట్టడమే కాకుండా సంఘ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపి విద్రోహ చర్యలకు పాల్పడటానికి తుపాకుల వ్యాపారాలు చేస్తూ దొరికిన విషయం విదితమే. అయితే ఈ విషయమై సిద్దిపేటజిల్లా నాయిబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్ స్పందిస్తూ అటూ ప్రభుత్వాన్ని, సమాజాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ఇతర మతస్తుల సెలూన్ షాపులతో తస్మాత్ జాగ్రత్త అని వారి సెలూన్ షాపులకు ఎవరు ప్రోత్సహించొద్దని ముఖ్యంగా హిందువులు ఎవరు వెళ్లవద్దు. వారు సెలూన్ షాపుల ఏర్పాటులో ఉగ్రవాద ముసుగు తొడుక్కొని ఉదని, అసాంఘిక కార్యక్రమాలకు ఉగ్రవాద కార్యకలాపాలకు అడ్డాగా ఏర్పాటు చేస్తున్నారు. భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలో ఇతర మతస్తులు విపరీతంగా సెలూన్ షాపులు ఆకర్షణీయంగా పెడుతున్నారంటే అద్దదారుల్లో వారికి నిధులు అందుతున్నాయి. ఇలా ఇతర రాష్ట్రాల పేరు చెప్పుకుని వచ్చే వారు దాయాది దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుండి అక్రమంగా సరిహద్దులు దాటి వచ్చిన రోహింగ్యాలై ఉంటారు కావున వారి షాపులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిఘా పెట్టాలి. క్షౌర సాంప్రదాయం అనేది సమాజానికి నిత్యావసరం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సెలూనుకు వెళ్లవలసినదే. ఇదే ఉగ్రవాదులకు ఉపయుక్తమవుతుంది ఉగ్రవాదానికి అడ్డాగా నిలుస్తుంది కాబట్టి ఉగ్రవాద సెలూన్లను తరిమికొట్టవలసిందే ఇలాంటి వారి షాపుల వలన తరతరాలుగా సాంప్రదాయ క్షౌరవృత్తిదారులు అయిన నాయిబ్రాహ్మణులు ఉపాధి అంతరించిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని యాదనరేందర్ వాపోయారు. నాయిబ్రాహ్మణ సోదరులకు సోదరులకు కూడా అందరికీ హెచ్చరిక ఉత్తరప్రదేశ్, బీహార్, ఛత్తీస్గఢ్, అస్సాం, రాజస్థాన్, మొదలగు రాష్ట్రాల నుంచి వచ్చి వారు మంగలి పని చేస్తామనే వ్యక్తులను షాపులో పనికి పెట్టుకోకూడదని ఆ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్వాల్ యాద నరేందర్ తెలిపారు. ఎందుకంటే వాళ్లు మీకు తెలియకుండా పర్యసల్లా గంజాయి తుపాకులు ఉగ్రవాద ద్రోహులకు అమ్ముతుంటారు వారి కార్యకలాపాలు ఎప్పటినుంచి సాగుతున్నాయో కానీ నిన్న లోకానికి తెలిసింది కాబట్టి నాయిబ్రాహ్మణ కులస్తులందరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇలాంటి పరిణామాలను చూసైనా కళ్ళు తెరుచుకుని క్షౌరవృత్తి పై పూర్తిగా నాయిబ్రాహ్మణులకు మాత్రమే సర్వహక్కులు ఉండేవిధంగా వృత్తిహక్కు జీవో విడుదల చేయాలని యాదనరేందర్ డిమాండ్ చేసారు. అదీ కాక ఇతర రాష్ట్రాల వారు ఇతర కులాల వారు చేసిన ఇలాంటి పనివల్ల మొత్తం సెలూన్ల నిర్వాహలకు చెడ్డపేరును ఆపాదిస్తే అంగీకరించమని వెంటనే సెలూన్ల ముసుగులో అనే అపవాదును వెంటనే తొలగించాలని వారు అన్నారు. ఒకవేళ సాంప్రదాయమైన మా వృత్తికి పేటెంట్ హక్కు కల్పించకపోతే ఇదే అంశం పై రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న నాయిబ్రాహ్మణుల సంఘాలకు అతీతంగా సెలూన్లు బంద్ పెట్టి ఆందోళనలు చేయాల్సి వస్తుందని యాదనరేందర్ డిమాండ్ చేశారు.



# తొలకరి

తొలకరి తొంగి చూసే
పూనాసకు పురుడు పోసే
చినుకమ్మ చిందేసే
నాగలి కర్ర నాట్యమడే
మట్టి వాసన వేద జల్లంగా
అవ్వా ఒడిలో విత్తనం మురవంగా
ఎద్దులతో ఎవుసం ఏరువాక సాగంగా
పిల్లా జెల్లా పొలం బాట పట్టంగా

సద్దిమూటలో కారం మెతుకులు కమ్మగా
కష్టజీవుల చెమట చుక్కలు చిందంగా
కార్లెన్నీ కురుగంగా వానదేవుడు
శిగముగంగా
చెను చెలక మురవంగా

భూతల్లి నుదుట సింధూరమవ్వగా
పల్లెతల్లి పచ్చని సింగరమవ్వగా
కల్లాల కాడ సిరుల రాశులవ్వగా
కట్ట మైసమ్మతల్లికి యాటను కొయ్యంగా



- జగదేవపూర్, మే 31(ప్రజాజ్యోతి)

# పుట్ల కొద్ది ధాన్యం తలుపు తట్టంగా

- కలల పంటతో కర్షకుని శ్రమ ఫలించంగా..!
- మట్టి మనిషి పౌండేషన్ చైర్మన్, జర్నలిస్టు కె. పరపరామ్

కమలాపూర్ మే 31 ప్రజా జ్యోతి న్యూస్
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన పోలోజు భాస్కర్ కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు. భాస్కర్ కు అనారోగ్యంతో నోటి ఆపరేషన్ జరుగగా %రాజు% 1994-1995 బ్యాచ్ విద్యార్థులు బోదాన్యం చాటారు.రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. భాస్కర్ కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు.ఫుల్ల శోభన్,గండ రాంబాబు,రవి,కృష్ణంరాజు,శివ,వేనిశెట్టిపున్నం,లక్ష్మణ్,శంకర్,కృష్ణారెడ్డి,రాజేష్,కిషన్ రెడ్డి ఉన్నారు.



# రైతులు పంటల యాజమాన్య పద్ధతులు పాటించాలి

ఐ సి ఏఆర్ శాస్త్రవేత్తలు సుచనలు : మండల వ్యవసాయ అధికారి నరేష్

రాయపోల్.మే 31 ప్రజా జ్యోతి.



వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ ఐసీఏఆర్ శాస్త్రవేత్తలు సిద్దిపేట జిల్లాలోని రాయపోల్ మండలంలోని రాయపోల్ రైతు వేదిక లో నిర్వహించిన రైతు అవగాహన సదస్సు నిర్వహించారు అదేవిధంగా తిమ్మక్కపల్లి గ్రామాలలో శనివారం పర్యటించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు వానకాలం సమాయత్తం గురించి, విత్తన కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ,విత్తనాలు కొన్న తర్వాత రైతు కచ్చితంగా బిల్లు తీసుకోవాలి అని మరియు బిల్లు ప్రాముఖ్యత గురించి వివరించటం జరిగింది, అదే విధంగా నేల యొక్క ఆరోగ్యం, మట్టి నమూనా సేకరణ మరియు మట్టి పరీక్షల వలన కలిగే లాభాలు వివరించడం జరిగింది. అలాగే వరి, మొక్కజొన్న, ప్రతి పంటల సాగు గురించి ఎరువుల యాజమాన్యం గురించి, అదే విధంగా పైర తెలిపిన పంటల అధిక దిగుబడినిచ్చే రకాలను సూచించడం జరిగింది. సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా రైతులకు కలిగే లాభాల గురించి చెప్పడం జరిగింది. అలాగే ప్రకృతి మరియు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది మరియు ఎం కిసాన్ యాప్ ద్వారా వాతావరణ సూచనలను పొందవచ్చని తెలియజేయడం జరిగింది. అలాగే వరి ప్రతి మరియు మొక్కజొన్నలు వాడే వివిధ యంత్రాలను అలాగే డ్రోన్ల ఉపయోగం వలన కలిగే లాభాల పైన రైతులకు అవగాహన కల్పించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు గురించి వివరించడం జరిగింది. అదే విధంగా వ్యవసాయ సమాచారం పొందడానికి కిసాన్ సారథి పోర్టల్ గురించి రైతులకు తెలియ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్త రవి,సీఆర్ఐడీఏ శాస్త్రవేత్త శరత్ చంద్రన్, ఎన్ఏఏఆర్ఏం శాస్త్రవేత్త పి సి మీనా మరియు మండల వ్యవసాయ అధికారి ఆర్ నరేష్,ఏఈఓ రజిత. మరియు రైతులు పాల్గొన్నారు.



# బాధితులకు ఎల్ఓసి చెక్ అందజేత

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మే 31
అనారోగ్యం తో బాధ పడుతు ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న ఇద్దరికి ఎల్ఓసి చెక్కులను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అందజేశారు. అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స కోసం చేరడంతో నాయకులు ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి మెరుగైన చికిత్స కొరకు మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం దామరంచ



గ్రామానికి చెందిన కర్రోల్ల పోచమ్మ కు 24000 మరియు ఆరెగూడెం గ్రామానికి చెందిన కొడే అనూష 25500 ఎల్వోసి మంజూరు చేయించి ఎల్ఓసి చెక్కులను వారి కుటుంబ సభ్యులకు శనివారం ఎమ్మెల్యే అందజేశారు. నిరుపేదలైనా మాకు మెరుగైన వైద్య చికిత్స కొరకు ఎల్ఓసి మంజూరు చేశారని ఎమ్మెల్యే సునీత రెడ్డి మేలు మర్చి పోలేమని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సునీత రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్సూర్ అలీ, రమేష్ గౌడ్, మోహన్ రెడ్డి,పాల్వంచ శేఖర్, నాయకులు ప్రతాపరెడ్డి, వంచభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 3 నుండి భూ భారతి సదస్సులు

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజా జ్యోతి )మే,31
జూన్ 3 నుంచి జిల్లా వ్యాప్తంగా భూ భారతి రెవెన్యూ సదస్సులు పక్కా ప్రణాళికతో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం.కలెక్టర్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ జూన్ 3 నుండి 20 వరకు జరిగే రెవెన్యూ సదస్సులపై పంచాయతీ సెక్రటరీలకు షెడ్యూల్ పంపడం జరిగిందని ఒకరోజు ముందుగానే సంబంధిత గ్రామంలో టామ్ టామ్ చేయించాలని దర్ఖాస్తులు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముందుగా స్వీకరించిన దరఖాస్తులను



సబ్జెక్టులవారిగా విభజించుకోవాలని తద్వారా వేగవంతంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. తాసిల్దార్, రెవెన్యూ సిబ్బంది సంబంధిత గ్రామాలకు వెళ్లి ప్రజల భూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరించాలన్నారు. ఆయా గ్రామాల భూ రికార్డులు తప్పనిసరిగా వెంట తీసుకువెళ్లాలని తెలియజేశారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను నిర్ణీత సమయంలో గానే పూర్తి చ

# నేడు తిగుల్ లో తెలంగాణ తల్లి ఆవిష్కరణ

- బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కూడా
- హాజరు కానున్న మాజీ మంత్రి హరీష్ రావు

జగదేవపూర్: మే 31(ప్రజాజ్యోతి)
మండలంలోని తిగుల్ గ్రామానికి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి లు ఆదివారం రానున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, గజ్వేల్ ఎఎంసీ మాజీ వైస్ చైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తిగుల్ లో నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు



తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిగుల్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు..

# వికసిత కృషి సంకల్ప అభియాన్

జగదేవపూర్: మే 31(ప్రజాజ్యోతి)
వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ ఐసిఏఆర్ శాస్త్రవేత్తలు సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని తిమ్మాపూర్, మునిగడప గ్రామంలో పర్యటించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు నేల యొక్క ఆరోగ్యం, మట్టి నమూనా సేకరణ మరియు మట్టి పరీక్షల వలన కలిగే లాభాలు వివరించడం జరిగింది. అలాగే వరి పంటలలో అధిక దిగుబడినిచ్చే రకాలను సూచించడం జరిగింది. సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా రైతులకు కలిగే లాభాల గురించి చెప్పడం జరిగింది. అలాగే ప్రకృతి మరియు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు రైతులకు ఎఫ్ పీఓ స్థాపన వల్ల కలిగే లాభాల గురించి వివరించడం జరిగింది. అలాగే వరిలో వాడే వివిధ యంత్రాలను అలాగే డ్రోన్ల ఉపయోగం వలన కలిగే లాభాల పైన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్త ఉదయ్ కుమార్, రవి నాయక్, శాస్త్రవేత్త డా. పుష్పాంజలి, సిద్దిపేట మండల ఏఈఓ కిరణ్, రైతులు పాల్గొన్నారు.



## అగ్రకులస్తుల అహంకారం ఇంకెన్నాళ్లు?

**– దళితులను అవమానించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి**
**– సిఐటియు,కెవిపిఎస్ డిమాండ్**



**తాండూర్ మే 31 ప్రజా జ్యోతి :** అగ్ర కులస్తుల అహంకారం ఇంకెన్నాళ్లంటూ సిఐటియు, కెవిపిఎస్ ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.కెవిపిఎస్, సిఐటియు, నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ తాండూర్ మండలం బెల్కటూర్ గ్రామానికి చెందిన దళిత యువకుడు వినయ్ కుమార్ వివాహం అనంతరం గ్రామంలో ఊరేగింపుగా వెళ్ళే క్రమంలో దళిత కులానికి చెందిన మీరు గ్రామంలో ఊరేగింపు చేయడానికి వీలు లేదని అగ్రకులానికి చెందిన యువకులు అవమానించడం ఏంటని ప్రశ్నించారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తయినా కూడా దళితులకు ఈ గ్రామంలో ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. బెల్కటూరు గ్రామానికి చెందిన మద్దూర్ అశోక్, మద్దూరు ప్రవీణ్, కే చరణ్, ఈడిగి శివకుమార్, లు దళితులు ఊరేగింపు చేస్తారా అని కులం పేరుతో దూషించి మాల,మాదిగ లం...కొడుకులారా మీకు ఎంత ధైర్యం అంటూ కుల హంకారాన్ని ప్రదర్శించినట్లు చెప్పారు. నేటికీ కూడ కులవివక్ష అంటరానితనం కొనసాగడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో బెల్కటూర్ గ్రామానికి చెందిన జె వెంకటేష్, ఎం నవీన్ కుమార్,యం అశోక్,యం మహేష్, జి మధు, బిచ్చప్ప లు ఉన్నారు. దళితులు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించామని పలువురుపై కేసు కూడ నమోదు చేసి విచారణ చేపడుతున్నామని కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి వివరణ ఇచ్చారు. ఇరు వర్గాలకు చెందిన వ్యక్తుల కులం నిర్ధారణ అనంతరమే తగు చర్యలు తీసుకుంటాయని గుర్తు చేశారు.

## భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తా

**– నూతనంగా తాసిల్దార్ బాధ్యతలు స్వీకరించిన రవీందర్**



**మోమిన్ పేట్ మే 31 ప్రజా జ్యోతి :** భూభారతి ద్వారా రైతుల సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తానని నూతన తాసిల్దార్ రవీందర్ పిలుపునిచ్చారు శనివారం మండల కార్యాలయంలో తాసిల్దార్ రవీందర్ బాధ్యతలను స్వీకరించారు ఆయన మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి కుల్కచర్ల మండలానికి బదిలీ కావటంతో ఆయన బాధ్యతలను నేను స్వీకరించాలని అన్నారు మనోజ్ చక్రవర్తి తాసిల్దార్ మోమిన్పేట్ మండలంలో అందరికీ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తూ కలిసి మెలిసి ఉండడం జరిగిందని అన్నారు అదే మాదిరిగా నేను భూభారతి ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించడానికి కృషిచేసి మీ యొక్క పేరును పొందుతానని ఆయన కోరారు.

## నూతన విద్యా విధానాలతో ప్రమాణాలు మెరుగుపరచాలి

**– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**వికారాబాద్ ప్రతినిధి, మే 31(ప్రజా జ్యోతి):** విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు నూతన విధానాలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రెండు రోజుల పాటు సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్, విద్యా శాఖ సంయుక్తంగా ఎంఈఓ, సిహెచ్ఎం, డిఆర్పి, సెక్టోరల్ అధికారులకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎఫ్ఎల్ఎన్ కోసం జిల్లా వార్షిక ప్రణాళిక వర్క్ షాప్ కు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విచ్చేసి ఎఫ్ ఎల్ ఎన్ అమలు తీరును సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రాథమిక స్థాయిలోనే పాఠశాలల్లో చిన్నారులు అక్షరాలు, సంఖ్యలు సులభతరంగా గుర్తించే విధంగా విద్యాబోధన ఉండాలన్నారు. మండల స్థాయి ఉపాధ్యాయ, కాంప్లెక్స్ సమావేశాల్లో ఎప్పటికప్పుడు వినూత్నంగా, సులభతరంగా అర్థమయ్యే విధంగా బోధన జరిగే విధంగా తర్ఫీదునివ్వాలని కలెక్టర్ తెలిపారు. ఆట, పాటలతో ఉపాధ్యాయులను అనుకరించే విధంగా విద్యాబోధన సాగించాలని ఆయన తెలిపారు. వర్క్ షాప్ లో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి, సిఎస్ఎఫ్ ప్రాజెక్ట్ లీడ్ జెఫ్తా, ప్రాజెక్టు మేనేజర్ ఆయుషి, సిఎస్ఎఫ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## పచ్చి రొట్టె ఎరువుల పంపిణీ



**రాయికోడ్ మే 31 (ప్రజా జ్యోతి) :** రాయికోడ్ చౌరస్తా చిమ్నాపూర్ పరిధిలోగల ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం నందు శనివారం రైతులకు జనుము విత్తనాలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఓ సారిక మాట్లాడుతూ.. మండలానికి 80 క్వింటాలు జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. 40 కేజీల బ్యాగుకు రూ.2,510 కలదు. కావున ఆసక్తి గల రైతులు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ జిరాక్స్ తీసుకుని రాగలరని, ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ

**– మండల వ్యవసాయ అధికారి రవినాథ్**



**యాచారం, మే 31 (ప్రజాజ్యోతి):** రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టెల (జీలుగు) విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రవినాద్ తెలిపారు. శనివారం పిఎసిఎస్ లో రవినాథ్, సీఈవో నాగరాజు పలువురు రైతులకు జీలుగ విత్తనాలు పంపిణీ చేశారు. వానాకాలం సీజన్ కు సంబంధించి జీలుగ విత్తనాలు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో అందుబాటులో ఉంటాయని చెప్పారు. జీలుగ 30 కిలోల బస్తా ధర రూ.4,275లు ఉండగా 50 శాతం సబ్సిడీపై రూ. 2,175.50లకు రైతులకు అందుబాటులో ఉంటాయన్నారు. విత్తనాలు మే 31 నుంచి అందుబాటులో ఉంటాయన్నారు. జీలుగు విత్తనాలు అవసరమున్న రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, (జిరాక్స్) ఫోన్ నెంబర్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వరి, కందుల విత్తనాలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రైతులంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం..








**– ముఖ్య అతిథిగా పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప**
**– పొగాకు వల్ల కలిగే ఆరోగ్య సమస్యల పై ప్రజలకు అవగాహన**

**పరిగి, మే 31 (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని ఇండస్ వ్యాలీ సుదీక్ష పాఠశాల ఆవరణలో ఇతర రాష్ట్ర భవన నిర్మాణ కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ధూమపానం వల్ల గొంతు క్యాన్సర్ గుండె జబ్బులు, ఊపిరితిత్తులు క్షయ వ్యాధి, బ్రెయిన్ స్ట్రోక్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ధూమపానం మానేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయన్నారు. ధూమపానం మానేసిన కొద్ది రోజుల్లోనే గుండె పనితీరు మెరుగుపడుతుందని, రక్తపోటు తగ్గుతుందని, ఊపిరితిత్తులు ఆరోగ్యంగా మారతాయన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) 1987 నుండి ప్రతి సంవత్సరం మే 31 న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. ధూమపానం అలవాటు ఉన్నవారు మానేయాలని, అలవాటు లేనివారు భవిష్యత్తులో అలవాటు చేసుకోవద్దని సూచిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అడ్వకెట్లు గౌస్ పాషా, బార్ అసోసియేషన్ సెక్రటరీ గోపాల్ నాయక్, అడ్వకెట్లు రాము యాదవ్, కృష్ణయ్య, పాఠశాల ప్రిన్సిపల్ సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నకుంట చెరువు సుందరీకరించి చూపిస్తాను ఎమ్మెల్యే శ్రీ గణేష్

**– గత ప్రభుత్వాలు నాయకులూ చేయని పని చేసి చూపిస్తాను .. – మంత్రులు నాయకులు వచ్చి వెళ్లారు .. చేసింది ఏమి లేదు ..**





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 31 (ప్రజాజ్యోతి) :** బోయినపల్లి లోని రామన్న కుంట చేరువు సుందరంగా మారనున్నదని గత ప్రభుత్వాలు, నాయకులూ చేయని పని రామన్న కుంటాను సుందరీకరించి చూపిస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. రామన్న కుంట ను అభివృద్ధి లక్ష్యంతో ఎమ్మెల్యే శ్రీగణేష్ ఎమ్మెల్యే అధికారులకు సోమవారం విజ్ఞప్తి చేస్తూ లేఖను అందించాడు ఈ నేపథ్యంలో శనివారం రామన్నకుంట చెరువును ఎమ్మెల్యే శ్రీగణేష్, HMDA . AE రంజిత్, కంటోన్మెంట్ బోర్డు అధికారులు, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌ల తోకలిసి పరిశీలించారు. ఈ క్రమమంలో సుందరీకరణకు కోసం ఐయే ఖర్చులకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయవలసిందిగా అధికారాలకు సూచించారు, అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు.. రామన్న కుంట చెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే కాకుండా చెరువు గట్టుపై వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుచేసి స్థానిక ప్రజలకు ఆహ్లాద వాతావరణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని గతంలోనే కంటోన్మెంట్ బోర్డు అధికారులను కోరినట్లు తెలిపారు. అయితే రామన్నకుంట చెరువు అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత నిధులైన కేటాయించి అభివృద్ధికి వెనుకాడే ప్రసక్తి లేదని స్పష్టం చేసారు .చెరువును శుద్ధిపరిచి వాకింగ్ ట్రాక్ ఓపెన్ జిమ్,కూర్చోవడానికి బెంచీలు, చెరువు చుట్టూ జాలి , పచ్చని చెట్లు నాటి స్థానికులకు ఆరోగ్యాన్ని ఆహ్లాద వాతావరణంలో గడిపేలా అభివృద్ధి చేస్తునట్లు వెల్లడించారు . ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎన్ని నిధులైన తీసుకువచ్చి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.గతం లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్నోసార్లు మంత్రులు, %ఖఉజు%లు వచ్చి అంతా కొబ్బరికాయలు కొట్టి, చెరువును అన్ని విధాల అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పారే తప్ప ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని ఆయన ఆరోపించారు.కంటోన్మెంట్ ఏరియాలో ఉన్న ప్రాంతాలను స్వయంగా చూసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టితో కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయిస్తూ సహకరిస్తున్నందుకు ఆయనకు కంటోన్మెంట్ ప్రజల తరపున హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను,సంబంధిత అధికారులను సమన్వయ పరుస్తు కంటోన్మెంట్ అభివృద్ధికి నిధుల సహకారానికి సహకరిస్తున్న కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గం పూర్తిస్థాయిలో రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఉండడం వల్ల కొన్ని సందర్భాలలో అభివృద్ధి పనులకు ఆటంకాలు కలుగుతున్నాయని కంటోన్మెంట్ బోర్డు లిమిట్స్ డిఫెన్స్ ఆధీనం లో వుంది అని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వుంది కానీ బీజేపీ నాయకులూ బోర్డు నామినేటెడ్ పదవులకోసం సీట్లు పంచోవడానికే కాల్క్మఆయాపన చేస్తూ ఎన్నికలు పెట్టకుండా ఆరు నెలలకి ఒకరు మరో ఆరునెలలకు ఒకరం అంటూ పదవులకోసం పంచాయతీలు పెటుకుంటున్నారని ఆరోపించారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి బోర్డుకు ఎన్నికలు జరగాల్సి ఉండగా సమస్యను దాటవేస్తూ నామినేట్ సభ్యులను నియమిస్తు అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపించారు.

అందుకు అనుగుణంగా స్థానిక బిజెపి నాయకులు సైతం కేంద్రాన్ని తప్పుదోవ పట్టిస్తూ నామినేటెడ్ పదవులకోసం ఆరాటపడుతున్నారే తప్ప ఏమి చేయడం లేదు అని అన్నారు. స్థానిక బిజెపి నాయకులు కంటోన్మెంట్ ఏరియాను అభివృద్ధి పరచకుండా పదవులు దక్కించుకోవడానికి పంచాయతీలు పెట్టుకుంటున్నారు తప్ప ప్రజల అభివృద్ధి కోసం ఆలోచించడం లేదని అన్నారు. ముఖ్యంగా ఇక్కడ నుండి గెలిచినా ఈటెల రాజేందర్ కూడా నామినేటెడ్ సభ్యులను మారుస్తున్నారే తప్ప ప్రజల తలరాతను మార్చడం లేదుగాని అన్నారు, అయన కూడా కేంద్రంతో మాట్లాడి రావాల్సిన సర్వీస్ ఛార్జ్ లు వచ్చేలా కృషి చేయాలనీ శ్రీగణేష్ కోరారు. కార్యక్రమంలో బోయినపల్లి మార్కెట్ యార్డ్ సభ్యుడు సాయి శరత్, కాంగ్రెస్ నాయకులూ సదా, అజయ్, ప్రవీణ్, మాల్యాద్రి, స్థానికులు సంతోషి, చరణ్, కిరణ్, తదితరులు పాల్గున్నారు

## సైబరాబాద్ పోలీసులు పదవీ విరమణ చేసిన అధికారులను సత్కరించారు

**పదవీ విరమణ చేసిన ఆరుగురు పోలీసు సిబ్బంది**







**శేరిలింగంపల్లి, మే 31 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, సిపి ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్‌తో కలిసి సైబరాబాద్ సీపీ కార్యాలయంలో ఆరుగురు పదవీ విరమణ చేసిన పోలీసు అధికారులను సత్కరించారు.ఈ కార్యక్రమం లో సిపి అధికారులకు వారి పెన్షన్ పత్రాలను అందజేశారు మరియు వారి కుటుంబాలు, బంధువులు మరియు స్నేహితులతో నాణ్యమైన సమయాన్ని గడపాలని వారిని ప్రోత్సహించారు. శాఖకు వారు చేసిన అంకితభావ సేవను ఆయన ప్రశంసించారు. శాంతిభద్రతలను కాపాడటంలో వారు పోషించిన కీలక పాత్రను ఆయన హైలైట్ చేశారు.పదవీ విరమణ చేసిన అధికారులు తమ అపారమైన అనుభవాన్ని, జ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా అర్థవంతమైన మార్గాల్లో సమాజానికి తోడ్పడటం కొనసాగించాలని కమిషనర్ కోరారు. పదవీ విరమణ తర్వాత ఆరోగ్యకరమైన మరియు సంతృప్తికరమైన జీవితం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు, వ్యక్తిగత శ్రేయస్సు, అభిరుచులు సమాజ నిశ్చితార్థంపై దృష్టి పెట్టాలని వారికి సలహా ఇచ్చారు.సమావేశంలో, కింది అధికారులు సి ఎ ఆర్ హెర్ట్స్ డిసిపి సంజీవ్, అడ్మిన్ ఏడిసిపి రవిచందన్ రెడ్డి, సిఏఓ హెర్ట్స్ ఏడిసిపి షమీర్, సి ఏ ఓ అకౌంట్స్ వెంకట్ రెడ్డి, అడ్మిన్ ఏ ఓ రషీదా బేగం, ఇతర పోలీసు సిబ్బంది మరియు రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బువ్వ బండితో భరోసా..
# పేదల ఆకలికి అమృతం

**వివాహ వార్షికోత్సవాన్ని సేవా కార్యక్రమంగా మార్చిన సత్తయ్య దంపతులు**





**పటాన్ చెరు/ప్రజాజ్యోతి మే 31 :** పేదల ఆకలికి బువ్వ బండితో భరోసానివ్వడమన్నది ఎంతో గొప్ప పని అని మెదక్ పార్లమెంటుకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరులో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కొల్లూరు భరత్ తల్లిదండ్రులు అమృత-సత్తయ్య దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ వేడుకను పురస్కరించుకుని సత్తయ్య దంపతులు పేదల కోసం బువ్వ బండి ద్వారా ఆహారం పంపిణీ చేశారు. ఈ వినూత్న ఆలోచనకు, సేవా మనోభావానికి మధు ముదిరాజ్ ప్రశంసలు కురిపించారు. గత ఐదేళ్లుగా కొల్లూరు భరత్ ఆధ్వర్యంలో నిర్వాహించబడుతున్న ఈ సేవా కార్యక్రమం చాలామంది ఆకలిని తీరుస్తోందని అన్నారు.

"తండ్రి చూపిన బాటలో భరత్ ముందుకెళ్తున్నారు. ఆయన సేవా కార్యక్రమాలు పేదలకు శాకాహారం లాంటివే," అని పేర్కొన్నారు. అమృత-సత్తయ్య దంపతులు పేదల హక్కుల కోసం పనిచేస్తూ, గద్దర్ విగ్రహాన్ని స్థాపించి, స్మారక పార్కును అభివృద్ధి చేయడంలో చూపిన చొరవ అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నాయికోటి కృష్ణ, వడ్డే నరసింహ, పాండు, మధుసూదన్, కిట్టు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం

**– అసోసియేషన్ కన్వీనర్ తాడిపోయిన రామస్వామి**



**శేరిలింగంపల్లి, మే 31 (ప్రజాజ్యోతి) :** పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ముద్రించిన పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన వచ్చే ఆరోగ్య సమస్యలతో పాటు జరిగే అనర్థాలను తెలియజేసే గోడ పత్రిక (స్టిక్కర్)ను ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సి. హెచ్. వై శ్రీనివాస కుమార్ (ఏసీపీ మియాపూర్) గారు గోడ పత్రికను ఆవిష్కరించి తదనంతరం మాట్లాడుతూ... 31మే 1988 నుండి ప్రపంచ ఆరోగ్య సంస్థవారు 'ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహించుచున్నారు. ఈ సంవత్సరపు నినాదం అప్పీలును బహిర్గతం చేయడం పొగాకు పరిశ్రమ వ్యూహాలను బహిర్గతం చేయడం'ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పొగాకు,పొగాకు ఉత్పత్తుల వలన ప్రజలకు, ప్రజారోగ్యానికి, సమాజానికి, పర్యావరణానికి కలిగే హాని గురించి అవగాహన పెంచడమే అని అన్నారు. పొగాకు, పొగాకు ఉత్పత్తులను సేవించడం వలన ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 80 లక్షల మరణాలు సంభవిస్తున్నాయని డబ్ల్యూ హెచ్ ఓ నివేదికలు తెలియజేస్తున్నాయి అని అన్నారు. పొగ త్రాగడం వలన ఊపిరితిత్తుల, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సర్, ఉదరకోశ క్యాన్సర్ తో పాటు క్షయ, దంత క్షయం, అల్సరు, గ్యాస్ ట్రబుల్ వంటి సమస్యలు ఏర్పడుతున్నాయి అని అన్నారు. పొగాకులో ఉండే నికోటిన్ అనే రసాయనం వలన రక్తపోటు, పక్షపాతము, జ్ఞాపకశక్తి కోల్పోవడం, జీర్ణ సమస్యల వంటి అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని వైద్యులు తమ నివేదికల ద్వారా హెచ్చరిస్తున్నారు.అని అన్నారు. భారత దేశంలో స్మోకింగ్ కారణంగా యేట 13.5 లక్షల మంది మృత్యువాత పడుతున్నారని నివేదికలు తెలియజేస్తున్నాయి. పొగాకు, పొగాకు ఉత్పత్తులైన సిగరెట్లు, సిగారు, గుట్కా, పాన్ పరాగ్, హుక్కా, బీడీ, నశ్యము, మొదలైన వాటిని అనేక రూపాలలో వినియోగిస్తున్నారు. నములటం, పీల్చటం లాంటి మొదలైన పద్ధతులలో వీటిని ఉపయోగించే వారితో పాటు వారి ప్రక్కన ఉండి పొగ పీల్చే వారు కూడ పైన ఉదహరించిన రోగాలబారిని పడతారని వైద్యులు చెబుతున్నారు. దీనినే సెకండ్ హ్యాండు స్మోకింగ్ అంటారు. ఈ సెకండ్ హ్యాండు స్మోకింగ్ ప్రభావం పిల్లలపై అధికంగా ఉంది. ఒక సిగరెట్ కనుక త్రాగితే మనిషియొక్క జీవిత కాలంలో 20 నిమిషాల ఆయుష్షు తగ్గినట్టే. ఈ పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన ఆరోగ్యం క్షీణించడం, ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా చివరకు ప్రాణనష్టము కూడా జరుగుతుంది. ఆరోగ్యమే మహా భాగ్యము కావున ఈ పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగానికి దూరంగా ఉన్నప్పుడే మన ఆరోగ్యం మన చేతులలో ఉంటుంది. పొగాకు ఉత్పత్తుల వినియోగం, ఎగుమతులలో చైనా మరియు ఇండియా ప్రథమ, ద్వితీయ స్థానాలలో ఉంటే బ్రెజిల్, జింబాబ్వే ఆ తరువాత స్థానాలలో ఉన్నాయి. భారతదేశంలో గుజరాత్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, కర్నాటకలలో పొగాకును ఎక్కువగా పండిస్తున్నారు.పొగాకు సేవించే వారు వాటిని మానాలంటే పొగ త్రాగాలనిపించినప్పుడు ఆరోగ్యకరమైన చిరు తిండ్లను తినడం ద్వారా, నారింజ, బత్తాయి, ద్రాక్ష మొదలైన పండ్లు తినడం లేదా రసాలను త్రాగడం, చ్యూయింగ్ గమ్ నమలడం, చ్యాక్లెట్లను తినడం ద్వారా, పుదీనా ఆకులు నమలడం, లేదా పుదీనా నీరు త్రాగడం ద్వారా, పచ్చి కూరగాయలు తినడం ద్వారా, మంచినీరు ఎక్కువగా త్రాగడం ద్వారా, దాల్చిన చక్క, లవంగాలు, యాలకులు నమలడం ద్వారా, గోరువెచ్చని పాలు త్రాగడం ద్వారా, నిమ్మకాయ నీరు త్రాగడం ద్వారా ఆ అలవాట్లను మానవచ్చు"జ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మారబోయిన సదానంద యాదవ్ మరియు సభ్యులు జనార్ధన్, పాలం శ్రీను, అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ.వాణి సాంబశివరావు ,ప్రేమసింగ్, జిల్ మల్లేష్ శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి విగ్రహా పునర్నిర్మాణ ప్రతిస్థాపన



జగిత్యాల టౌన్ మే 31ప్రజా జ్యోతి :

జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి సమీపంలోని క్రీ.శే. నక్క రాజయ్య తండ్రి వెంకటయ్య ఆగస్టు 1982లో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయాన్ని నిర్మించి స్వామి వారికి దీప దూప వైవేద్యాలు సమర్పిస్తూ నిత్యం పూజలు చేస్తుండే వారు. కాల క్రమేణా గుడి శిథిలావస్థ కావడంతో రాజయ్య వారసులైన నక్క రాజలింగం (కర్ణ) లక్ష్మీ దంపతులచే 2 ఫిబ్రవరి 25 గుడి పునర్నిర్మాణం చేపట్టి గుడి నిర్మాణం పూర్తి కావడంతో మే 31 శనివారం రోజున శ్రీ నంబీ గోపాల స్వామి కౌశిక గార్లచె శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి విగ్రహా పునర్: ప్రతిష్టపన చేపట్టారు. అనంతరం వచ్చిన భక్తులకు భోజనాలు ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల్లో ముగిసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోళ్లు

జగిత్యాల రూరల్, మే 31,(ప్రజాజ్యోతి)

జగిత్యాల రూరల్ మండలం లో 18, అర్బన్ మండలంలో 5 ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తి స్థాయిలో ముగిసిందని ఎపియం వి.గంగాధర్ తెలిపారు. రూరల్ మం. లో 2,770 మంది రైతుల నుండి 1,53, 200 క్వింటాళ్లు అర్బన్ మండలం లో 653 మంది రైతుల నుండి 43, 678 క్వింటాళ్ల ధాన్యం సేకరించడం జరిగిందని, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డి.ఆర్.డి.ఏ. డి.యం.డి. సీ.యస్.ఓ.



రెండు మండలాల తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్ల సహకారం తో కొనుగోళ్ళు విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని అలాగే మండల గ్రామ స్థాయి ఐకేపీ సిబ్బంది కమిటీ సభ్యులు ఇట్టి కొనుగోలు ప్రక్రియలో పాల్గొని ఇబ్బందులు లేకుండా పూర్తి చేయడం జరిగిందని దీనికి సహకరించిన లారీ అసోసియేషన్ మిల్లర్ అసోషియేషన్ వారికి రైతులకు పాత్రికేయులకు ధన్యవాదాలు తెలియజేయజేశారు.

ఎపియం వి.గంగాధర్ సీ.సీ.లుపి. గంగారం బి.రవీందర్ బి.మరియా జీ. శ్రీనివాస్ పి.విద్యాసాగర్ రూరల్ మండల అధ్యక్షులు మారు సత్తవ్వ అర్బన్ మండల అధ్యక్షులు దేశావేని గంగభవాని తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం

జగిత్యాల టౌన్,మే 31, (ప్రజాజ్యోతి)

అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక దినం ర్యాలీ ఏర్పాటు చేశారు. కలెక్టరేట్ నుండి బస్ డిపో ఐఎంఎ మీదుగా ర్యాలీగా వెళ్లారు. ఈ నేపథ్యంలో సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం రూపొందించిన కరపత్రాలను ఆరోగ్యశాఖ అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ పొగాకు వాడకం అనేక అనర్థాలకు దారితీస్తుందని ఎన్నో రోగాలు పొగాకు వల్లనే దాపురిస్తున్నాయని అన్నారు. డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ శ్రీనివాస్ ప్రముఖ వైద్యులు ఆకుతోట శ్రీనివాసరెడ్డి డాక్టర్ అర్చన డాక్టర్ స్వాతి జిల్లా వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం మే 31 తేదిన అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినంగా పాటించి పొగాకు వాడకం వల్ల



క్యాన్సర్ వ్యాధి విపరీతంగా పెరిగే అవకాశం ఉందని, పొగాకు వాడకాన్ని అరికట్టకపోతే ఏటా కోటిమంది చనిపోతారని నివేదికలు తెలుపుతున్నాయని భారత్ లోని ప్రజారోగ్య ఫౌండేషన్ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పొగాకు వల్ల కలగబోయే నష్టాలను ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉన్నారని బహిరంగ ప్రదేశాలలో పొగ త్రాగడం నిషేధించి రెండు దశాబ్దాలు గడిచినా సంపూర్ణ అమలుకు నోచుకోకపోవడం శోచనీయమని స్మోకింగ్ చేసే వారి కన్నా పాసివ్ స్మోకింగ్ రెట్టింపు దుష్ఫలితాలు కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారులు వైద్యులు ఆశ అంగన్వాడి కార్యకర్తలు ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత పరిధి సమయంలో ఇల్లు నిర్మించుకోవాలి

## కొలనూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు ముహూర్తం

కోనరావుపేట: మే.31(ప్రజా జ్యోతి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పునాది పడింది మండలంలోని కొలనూరు గ్రామంలో తాళ్లపల్లి రమణమ్మ మెరుగు సంధ్య ఓరగంటి దేవేంద్ర గోసే కమల ఇళ్లకు ముగ్గు పోసి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు అలాగే అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్దుల్ రషీద్ నాయకులు వీరబోయిన తిరుపతి ఇంద్రమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు





# తెలుగు పండిట్ ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

ంవిద్యార్థుల నైపుణ్యం అనుగుణంగా బోధన చేయాలి

ంవిద్యార్థులకు మారకద్రవ్యాలు చెడు అలవాట్లపట్ల అవగాహనను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియపర్చాలి.

జగిత్యాల్ టౌన్, మే 31,(ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణంలో ధరూర్ క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగిత్యాల జిల్లా తెలుగు పండిట్ ఉపాధ్యాయుల 5 రోజుల వృత్యంతర శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొనీ ప్రసంగించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యం అనుగుణంగా బోధన చేయాలి విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండి ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని విధముగా తీర్చిదిద్దాలి.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి.బీద మధ్యతరగతి ప్రజలు చదివే పిల్లలకు ప్రైవేట్ కి దీటుగా ఉపాధ్యాయులు బోధన చేయాలి.ప్రతి ఉపాధ్యాయుడు కాలానికి అనుగుణంగా నూతన సాంకేతికత నేర్చుకొని,విద్య బోధన చేయాలి.గురువులు విద్య తో పాటు సంస్కృతి సాంప్రదాయాలు నేర్పాలి.చెడు అలవాట్ల పట్ల



అవగాహన కల్పించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారనీ,అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం,సైన్స్ ల్యాబ్ లు మంజూరు చేయటం జరిగింది అన్నారు.ఉపాధ్యాయుల ప్రోత్సాహం తోనే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారు.రాజకీయాల్లోకి రాకముందే జగిత్యాల నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు స్వచంద సంస్థ ద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఈఓ రాము నాయక్ మాజీ కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు కోర్సు డైరెక్టర్ బాసిత్ రాజేష్ మనోహర్ చారి ఉపాధ్యాయ సంఘం నాయకులు నరేందర్ రావు ప్రసాద్ రావు శివ ప్రసాద్ ఉపాధ్యాయులు కటకం నరేందర్ సూర్య నారాయణ సంద రాజేందర్ గంగన్న బాపు సంధ్య రాణి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరి పిల్లలను - మన ఊరి బడిలో చేర్పిద్దాం

బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి

యుటిఎఫ్ బడిబాట ప్రచారానికి మద్దతు

చొప్పదండి, మే 31 (ప్రజా జ్యోతి):

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల



నమోదును పెంచుటకై తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్,మండల అధ్యక్షులు ఎల్లయ్య రాగంపేటలో చేపట్టిన బడిబాట ప్రచారానికి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాగంపేట మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ మామిడి లతా రాజేశం సంపూర్ణ మద్దతును ప్రకటించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను తెలియజేసే కరపత్రాన్ని ముద్రించి రాష్ట్రవ్యాప్తంగా టీఎస్ యుటిఎఫ్ ప్రచార బడిబాట ప్రచారాన్ని నిర్వహించడంఅభినందనీయమన్నారు. గ్రామంలోని విద్యార్థులను వారి తల్లిదండ్రులను కలిసి కరపత్రాలు అందించి మన ఊరి పిల్లలు మన ఊరి బడిలో చేర్పిద్దామని తల్లిదండ్రులను కోరారు.ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికిపార్టీలకతీతంగా కలిసి వస్తామని,ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన గుణాత్మక బోధనతోపాటు, విద్యార్థుల సంపూర్ణ వికాసాభివృద్ధి సాధ్యం అన్నారు.తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి తమ పిల్లలపై ఒత్తిడిని,తమపై ఫీజుల భారాన్ని తగ్గించుకోవాలనిసూచించారు.

## కొలనూర్ పూర్వ సర్పంచ్ బాలకిషన్ రావు ఇకలేరు

కొనరావుపేట:మే.31(ప్రజా జ్యోతి)

మండలంలోని కొలనూర్ గ్రామ పూర్వ సర్పంచ్ సంకినేని బాలకిషన్ రావు మృతి చెందారు.

వీరి వయస్సు సుమారు 90 సంవత్సరాలు. ప్రస్తుతం హైదరాబాద్ లో



ఉంటూ అక్కడే మరణించారు.

కోలనూర్ కు నాలుగు పర్యాయాలు సర్పంచ్ గా సేవలందించారు. చెన్నమనేని రాజేశ్వర్ రావు, నిమ్మపెల్లి భాస్కర్ రావు, జువ్వాడి రత్నాకర్ రావు లకు సన్నిహితుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారు. పూర్వ సిరిసిల్ల నియోజక వర్గంలో క్రియాశీల రాజకీయాల్లో చురుకుగా పాల్గొని నియోజక వర్గ అభివృద్ధికి తనవంతు సేవలు అందించారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీ చర్యలు

పారిశుద్ధ్యం, శుభ్రమైన తాగునీటి సరఫరాపై దృష్టి పెట్టాలి

ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, మే 31, (ప్రజాజ్యోతి)

వానాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుద్ధ్యం పై తగిన దృష్టి పెట్టాలని, నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని ఆదేశించారు. దోమల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.





ముఖ్యంగా తాగునీటి సరఫరా పై దృష్టి పెట్టాలని, నీటి నమూనాలను ఎప్పటికప్పుడు పరీక్షించి క్లోరినేషన్ వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీటి కలుషితం కారణంగానే ఎక్కువ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిశుభ్రమైన తాగునీరు సరఫరా చేయాలని అన్నారు. గత సంవత్సరం ఎక్కువ వ్యాధులు ప్రబలిన గ్రామాలు, వార్డులను గుర్తించి ఈ సీజన్లో జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఎక్కడైనా డెంగీ కేసులు నమోదు అయితే ఆ ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై శుక్రవారం సభ ద్వారా, స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.

"వనమహోత్సవం" విజయవంతం చేయాలి

జిల్లాలో అనువైన అన్ని ప్రదేశాల్లో మొక్కలు నాటి మన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. వన మహోత్సవం నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా జూన్ మొదటి వారం నుండి జిల్లాలో మొక్కల పెంపకానికి అనువైన స్థలాలను గుర్తించాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలలు ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాలు, ఇతర అనువైన చోట్లలో విస్తృతంగా మొక్కలు నాటాలని అన్నారు. ఎంపీడీవోలు, తహసిల్దార్లు, అన్ని శాఖల అధికారులు నిర్దిష్ట లక్ష్యం ప్రకారం మొక్కలు నాటడం లో భాగస్వాములు కావాలని అన్నారు. మునగ, జామ, బొప్పాయి, నిమ్మ వంటి మొక్కల తో పాటు కానుగ మొక్కలు, వివిధ రకాల పండ్ల మొక్కలు నాటాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు పంట వ్యర్థాలను కాల్చివేస్తున్న సమయంలో ఏపుగా పెరిగిన చెట్లు కూడా ఆహుతి అవుతున్నాయని, దీని నివారణకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. అవసరమైన మొక్కలను సరఫరాకు సిద్ధం చేయాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర అవతరణ వేడుకలకు ఏర్పాట్లు

జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో వేడుకలకు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రోటోకాల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలను వివరించే వివిధ శాఖల శకటాలు, స్టాళ్ల ప్రదర్శన చేయాలని ఆదేశించారు. వేడుకలకు వచ్చిన ప్రజలకు తాగునీటి సరఫరా చేయడంతో పాటు వైద్య బృందం అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్, డీఎఫ్ఓ బాలమణి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన

మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ కుమార్

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 31

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అందించే




పాఠ్యపుస్తకాలను మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ శనివారం రోజున పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి మార్గాల్లోకి యువతకు ప్రోత్సాహం

- ఆర్జీ-3, ఏపీఏ జీఎం కొలిపాక.నాగేశ్వరరావు

రామగిరి, మే 31 (ప్రజాజ్యోతి) :

సింగరేణి సంస్థ సిఎస్ఆర్ (కార్పొరేట్ సామాజిక బాధ్యత) కార్యక్రమాల్లో భాగంగా, యువతకు ఉపాధి అవకాశాలను అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక విటిసి నందు ఏర్పాటు చేసిన కంప్యూటర్, డిటిపి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, శిక్షణ పూర్తిచేసిన 30 మంది అభ్యర్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సింగరేణి సంస్థ కేవలం ఉద్యోగుల కుటుంబాలకే కాకుండా, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు ఉపయోగపడేలా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపడుతోంది. రామగుండం ఏరియాలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ఇప్పటికే 38 కోర్సుల్లో శిక్షణ అందుతోంది. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధిని సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎంలు ఎం. రామ్మోహన్, బి.వి.సత్యనారాయణ, మేనేజర్ సుజీత్, డివై ఎస్ఇ శ్రీనివాస్, శిక్షకులు బెంజిమెన్, శిక్షణ పొందిన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



## రాలిపోతున్న ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలి..

- తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య
- తెలంగాణ ఉద్యమకారుడు మోదుగు ఆశీర్వాదంకు ఘన నివాళి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మోదుగు ఆశీర్వాదం శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న



తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య శనివారం తల్లాడ మండలం పరిధిలోని పినపాక గ్రామానికి వెళ్లి ఆశీర్వాదం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతోమంది తమ ప్రాణాలను పణంగా పెట్టారని, మోదుగు ఆశీర్వాదం లాంటి అనేకమంది ఉద్యమకారులు తమ కుటుంబాలను వదిలేసి మరి రాష్ట్రం కోసం ఉద్యమించారని అన్నారు. అలాంటి ఆశీర్వాదం అనారోగ్యం కారణంగా చనిపోవడం చాలా బాధాకరం అని, ఉద్యమకారులకు అనారోగ్య సమస్య వస్తే పట్టించుకునే నాధుడు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం అయినా స్పందించి రాష్ట్ర సాధనకు పోరాడి అన్ని కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలి డిమాండ్ చేశారు. ఆశీర్వాదం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. నివాళులర్పించిన వారిలో వడిత్యా రాజేష్ నాయక్, మోదుగు సూర్య కిరణ్, ఫకృద్దీన్, అంబాల రామారావు, సీనియర్ జర్నలిస్ట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు సన్నిహితుడు యాదగిరి కొడుకు స్వర్గీయ అశోక్ కు ఘన నివాళులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నలు వద్దిరాజు కిషన్,వద్దిరాజు దేవేందర్ తదితర ప్రముఖులతో కలిసి తన స్వగ్రామం ఇనుగుర్తికి చెందిన సత్తూరి యాదగిరి పెద్ద కుమారుడు



స్వర్గీయ అశోక్ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. అశోక్ అస్వస్థతకు గురై మే నెల 21వతేదీ బుధవారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం అశోక్ దశదిన కర్మకాండ ఇనుగుర్తిలో జరిగింది. ఈ కార్యానికి ఎంపీ వద్దిరాజు తన అన్నలు కిషన్, దేవేందర్, సన్నిహితులు మర్రి రంగారావు తదితర ప్రముఖులతో కలిసి హాజరై అశోక్ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన తల్లిదండ్రులు యాదగిరి, సుజాత,భార్య,పిల్లలను ఎంపీ రవిచంద్ర తన సోదరులతో కలిసి ఓదార్చారు, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## జాతీయ మానవ హక్కుల సంఘం ఖమ్మం జిల్లా మహిళా కన్వీనర్ గా చెరుకూరి రాజీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగా శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా చైర్మన్ పత్తికొండ శ్రీనివాసులు చేతుల మీద ఖమ్మం జిల్లా మహిళా కన్వీనర్ గా చెరుకూరి రాజీ కి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకముతో ఈ పదవి అప్పజెప్పిన అధ్యక్షులు బద్దిపడిగా శ్రీనివాస్ రెడ్డి జిల్లా చైర్మన్ పత్తికొండ శ్రీనివాసులు సంఘంలో ఎలాంటి అసంఘటిత చర్యలు జరగకుండా అందరితో కలిసి మెలసి మంచి కన్వీనర్ గా ఉంటూ సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని అన్నారు.

## టేకులపల్లిపలు గ్రామంలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు..

టేకులపల్లి,మే31,ప్రజాజ్యోతి:

టేకులపల్లి మండలంలో పలు గ్రామాల్లో జిల్లాఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం ఎస్సై గౌతమ్ ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించారు. బిల్లుడు తండ, జెండాల తండ, సీతారామపురం, ముత్యాలంపాడు, టేకులపల్లి గ్రామాలలో దాడులు నిర్వహించగా ఐదు లీటర్ల నాటు సారా లభ్యమైనది. లభ్యమైన నాటు సారాను స్వాధీన పరుచుకొని, ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో సిబ్బంది రామకృష్ణ గౌడ్, వెంకటనారాయణ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన కళలకు ఎప్పుడూ ఆదరణే

## ఖమ్మం ఏఎంసీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సమాజంలో ప్రాచీన కళలకు ఎప్పుడూ ఆదరణే ఉంటుంది అని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు పేర్కొన్నారు. శనివారం ఖమ్మం నగరంలో గల కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రాంగణంలో గల ఏసీ హాల్ లో ఖమ్మం నటరాజ నృత్యానికేతన్ వార్షికోత్సవ వేడుకలో భాగంగా వేసవి కాలం శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం కన్యక పరమేశ్వరి దేవాలయం చైర్మన్ మేళ్ళచెరువు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు పాల్గొని ప్రసంగించారు. నాట్యం అనేది శరీర కదలికలను వ్యక్త పరిచే ఒక కళారూపం అని తెలిపారు. ఇది సంగీతం లయ, కదలికల ద్వారా ఒక కథను చెబుతుంది అని తెలిపారు. ఒక భావాన్ని సృష్టిస్తుంది. నాట్యం వివిధ రకాలైన నృత్యాలు, నృత్తాలు, నాట్యాలను కలిగి ఉంటుంది అని తెలిపారు. ఇవి సాంప్రదాయం, సంస్కృతి, వ్యక్తి గత శైలి ద్వారా వర్గీకరించ బడతాయి అని, నాట్యం రకాలు నృత్యం శరీర కదలికలు ద్వారా భావాలను సాంకేతికతను కలిగి ఉంటుంది అని చెప్పారు.



వ్యక్తీకరించడం, ఇది లయ బద్ధమైన సంగీతం కదలికల ద్వారా భావాలను వ్యక్తం చేస్తుంది అని తెలిపారు. నృత్యం అంటే లయ బద్ధమైన కదలికను కలిగి ఉండటం ఇది నృత్యం కంటే ఎక్కువ నాట్యం, నాటకం కథను చెప్పడానికి శరీర కదలికలను ఉపయోగించడం ఇది ఒక నిర్దిష్టమైన కథను చెప్పడానికి భావాన్ని సృష్టించడానికి కదలికలను ఉపయోగిస్తుంది అని హనుమంతరావు వివరించారు. డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ సైదాబాబు మాట్లాడుతూ భారతీయ నాట్యం ఇది దక్షిణ భారతదేశానికి చెందిన శాస్త్రీయ నృత్యం అని తెలిపారు. ఇది సంస్కృతి మతం మోటాలజీ ను ప్రతి బింబిస్తుంది అని చెప్పారు. కూచిపూడి ఇది తెలుగు జాతికి చెందిన శాస్త్రీయ నృత్యం అని తెలిపారు. ఇది లయబద్దమైన కదలికలు భంగిమల ద్వారా భాషాలను వ్యక్తి కరిచడానికి ఉపయోగించ బడుతుంది అని తెలిపారు. అనంతరం అతిథులచే నాట్యం కళా శిక్షణ పొందిన చిన్నారులకు మెమోంటో, షీల్డ్, సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నటరాజ నృత్యానికేతన్ వ్యవస్థాపకులు గురువు ఎస్ మాధవరావు, సీనియర్ జర్నలిస్ట్ మాధవరావు యెగినాటి, ప్రముఖ వైద్యులు శోభా దేవి, అస్టిసెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనకవల్లి, కాంగ్రెస్ జిల్లా నాయకులు రెంటాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన భరత నాట్యం, కటక్, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి.

## కిన్నెరసాని గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో శ్రమదానం చేస్తున్న మంత్రి పొంగులేటి



- ఆవరణలో మొక్క నాటుతున్న మీనాక్షి నటరాజన్
- ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- మొక్క నాటిన మీనాక్షి నటరాజన్

కొత్తగూడెం కలెక్టరేట్, మే 31, ప్రజా జ్యోతి

మండలంలోని కిన్నెరసాని వద్ద గల గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం శ్రమదానం చేశారు. ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి స్వయంగా పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తను ఎత్తివేసి శుభ్రం చేశారు. అదేవిధంగా ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కరాటే లో ఉచిత శిక్షణ అభినందనీయం సీఐ కిరణ్.

సత్తుపల్లి మే31(ప్రజాజ్యోతి)

స్థానిక లైన్ బుడోకాన్ కరాటే హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో కరాటే నేషనల్ రేఫరీగా పిచ్చయ్య ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కరాటే లో ఉచితంగా వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని సత్తుపల్లి పట్టణ సీఐ కిరణ్ కుమార్ అన్నారు. గత నెల రోజులుగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉచిత వేసవి కరాటే శిక్షణ జరిగింది. శనివారం శిక్షణ ముగింపు సందర్భంగా పోటీలు నిర్వహించి విజేతలకు కరాటే బెల్టులు, ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని



అనంతరం మాట్లాడుతూ
అనేక రంగాలు వ్యాపారాత్మకంగా మారిన నేపథ్యంలో కరాటే నేషనల్ రిఫరీ పిచ్చయ్య వేసవిలో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.
విద్యార్థులు సెల్ఫోన్ కు బానిస కాకుండా ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందని అన్నారు.
విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ సమయపాలన, క్రమశిక్షణ, అంకితభావం గల పిచ్చయ్య ఈ ప్రాంతంలో వందల మందికి కరాటే లో శిక్షణ ఇవ్వడం అభినందనీయ మన్నారు. ఇక్కడ
శిక్షణ పొందిన విద్యార్థులు దేశ విదేశాలలో ప్రతిభ కనబరిచి సత్తుపల్లి కీర్తి ప్రతిష్టలు పెంచారని పేర్కొన్నారు. ఈ
కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు పిచ్చియను ఘనంగా సత్కరించారు.

## బీసీ గురుకులంలో డిగ్రీ ప్రవేశాలు..

అన్నపురెడ్డిపల్లి, మే 31, ప్రజా జ్యోతి:
భద్రాద్రి కొత్తగూడెం జిలా అన్నపురెడ్డిపల్లి మండలం కేంద్రంలో గల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సీట్లు కేటాయించడం జరిగింది. అడ్మిషన్ పొందిన అభ్యర్థులు జూన్ 6వ తేదీ లోపు కళాశాలలో ధ్రుపత్రాలతో హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపాల్ షైక్. బురాన్ ఒక ప్రకటనలో తెలిపారు.
మొదటి దశలో మొత్తంగా 175 మంది అభ్యర్థులకు బిఎస్సి(ఎంపీసీఎస్,ఎంపీసీ, బి జెడ్ సి), బీకాం కంప్యూటర్స్ మరియు బిఏ గ్రూపులలో సీట్లు కేటాయించడం జరిగింది.
కావున సీటు పొందిన అభ్యర్థులు టెన్త్ మేమో, ఇంటర్ మెమో, ఆదాయ, కుల సర్టిఫికెట్,టిసి మరియు ఇతర ధ్రువపత్రాలతో కాలేజీలో రిపోర్ట్ చేయగలరు.
మా కళాశాలలో అనుభవజ్ఞుడైన ఉపాధ్యాయులు,నాణ్యమైన విద్య,ఉచిత వసతులు, అధునాతన లాబరేటరీలు, కంప్యూటర్ ల్యాబ్, ఎడ్యుకేషన్ ఎడ్యుకేషన్



,పిజి కోచింగ్ మరియు ఎంప్లాయిబిలిటీ స్కిల్ నేర్పించబడును. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించి మా కళాశాలలో సీటు రాని విద్యార్థులు కూడా కళాశాలలో ప్రవేశం పొందుటకు స్వయంగా సంప్రదించగలరు. ఇతర వివరాలకు 8500006021, 9392540836, 9951734877, 9553131588, 9059490623 నెంబర్లను సంప్రదించగలరు.

## బి జె పి జిల్లా అద్వర్యం లో రాజమత అహల్య బాయి 300 వ జయంతి శోభ యాత్ర .

కొత్తగూడెం మున్సిపాలిటీ మే 31 ప్రజాజ్యోతి

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పుణ్యలోక



రాజమాత అహల్య భాయ్ 300 జయంతి ఉత్సవాల సందర్భంగా రైల్వే స్టేషన్ నుండి లక్ష్మీదేవి పల్లి వరకు శోభాయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మహిళా నాయకులు,రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు వివిధ మండలాధ్యక్షులు పాల్గొని పుణ్యలోక రాజమాత అహలియా భాయ్ నీ గుర్తు చేసుకొని నినాదాలు చేసుకుంటూ శోభాయాత్ర కొనసాగింది తదనంతరం లక్ష్మీదేవి పల్లి మండలం లోగల మధువన్ కన్వెన్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అహల్యాబాయి 300 సంవత్సరాల క్రితమే మహిళా సాధికారత గురించి మహిళల పట్ల సమాజంలో ఉన్న వివక్షతలను ప్రశ్నిస్తూ మహిళా చైతన్యానికి అనేక గొప్ప గొప్ప కార్యక్రమాలు చేశారని అన్నారు, కానీ చరిత్రలో అహల్యాబాయి యొక్క చరిత్రను ఎక్కడ లేకపోవడం దురదృష్టకరమని కానీ భారతీయ జనతా పార్టీ మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అహల్య బాయి చేసిన సేవలను గుర్తు చేస్తూ భారతదేశం అంతట అహల్యబాయి గొప్పతనాన్ని వివరిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా మాజీ అధ్యక్షుడు కే.వి.రంగా కిరణ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇచ్చి చట్టసభలలో మహిళ ప్రాధాన్యతను ప్రపంచానికి చాటి చెప్పిందని అన్నారు రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీకి మహిళలే అత్యధిక ఓటు బ్యాంకుగా మారతారని అన్నారు, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బానోత్ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు ఈ దేశానికి మొదటి పౌరురాలు గిరిజన మహిళలు చేసిన ఖ్యాతి భారతీయ జనతా పార్టీలని అది నరేంద్ర మోడీ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు,, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు జీవికే మనోహర్ మాట్లాడుతూ భారత దేశంలో మహిళా గొప్పతనాన్ని చరిత్రలో లేకుండా చేసిన అప్పటి పాలకుల కుట్రలు ఏ విధంగా ఉన్నాయో ఇప్పటికైనా ప్రజలు అర్థం చేసుకోవాలని ముఖ్యంగా మహిళ పక్షపాతి భారతీయ జనతా పార్టీ అని దానికి కొద్ది రోజుల క్రితం జరిగిన పహల్గాం అటాక్ జరిగితే ఆపరేషన్ సింధూర్ అన్న నామకరణం తో శత్రుదేశాన్ని ఎలా మట్టుపెట్టారో అన్న విషయాన్ని తెలుసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ జల్లారపు శ్రీను, కో కన్వీనర్ గూడ విజయ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్, రాష్ట్ర నాయకులు కుంజాధర్మ కొత్తగూడెం కన్వీనర్ తిమ్మిరి నరేంద్రబాబు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## జీళ్ళచెరువు శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయకు పోటెత్తిన భక్తజనం

### భారీగా తరలివచ్చిన భక్తులు.

పాలేరు మే31 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్రంలోనే చిన్న తిరుపతిగా పేరుగాంచిన ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం జీళ్ళచెరువులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కు శనివారం భక్తులు పోటెత్తారు. పాఠశాలలకు సెలవు ఉండటంతో పాటు వ్యవసాయ పనులు పూర్తిగా అయిపోయిన నేపథ్యంలో



మూడు జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో దేవాలయంకు వచ్చారు. శ్రీవెంకటేశ్వర స్వామివారిని



దర్శనం చేసుకున్నారు. తమ మొక్కులు తీర్చుకున్నారు. భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో పాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి రావడంతో దేవాలయం ప్రాంగణం మొత్తం భక్తజనంతో నిండిపోయింది. ఆలయ ఆవరణం కిటకిటలాడింది. ఎండాకాలం కావడంతో దేవదాయ శాఖ, పాలక మండలి ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. తాగునీటి సౌకర్యంతో పాటు ప్రసారాలను ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

# దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డల సేవలు

మొదటిపేజీ తరువాయి..

ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉ‌ూర తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీ-ఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ-, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీ-లో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్‌గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్‌తో పాటు- ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా ఈ రేసింగ్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు- రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి కార్పోరేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాలయాలను హైదరాబాద్‌లో ప్రారంభించాయని గుర్తుచేశారు. తమ తొమ్మిదేండ్ల కాలంలో ఐటీ- ఉద్యోగాలు, ఎగుమతులతో పాటు- ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురోగతి సాధించిందన్నారు. ఐటీ-, దాని అనుబంధ రంగాలతో పాటు- ఆటోమొబైల్ వంటి ఇతర రంగాల్లోనూ మనదేశ యువత తమ ప్రతిభ, నిబద్ధతతో అద్భుతంగా రాణిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత, విద్యార్థులతో పాటు- కంపెనీలు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. పిడిఎస్ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల మాట్లాడుతూ.. కేటీ-ఆర్ ఆలోచనలు, పనితీరు కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఆయన చేసిన పనులు, తీసుకొచ్చిన విధానాలు ముఖ్యంగా ఇన్నోవేషన్ రంగానికి చేసిన కృషితో ఐటీ- ఒక్కటే కాదు అనేక రంగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా నిలబడిందన్నారు. అనేక దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించి తన పనితీరు ఆలోచనా దృక్పథంతో గ్లోబల్ లీడర్‌గా ఎదిగిన కేటీ-ఆర్ చేతుల మీదుగా తమ నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం తమ కంపెనీకి అత్యంత గౌరవం అన్నారు. లెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడ జరిగే కార్యకలాపాలను కేటీ-ఆర్ పరిశీలించారు. తమ సంస్థ గురించి పిడిఎస్ఎల్ ప్రతినిధులు ఆయనకు వివరించారు. ఆ తరువాత కంపెనీ సిబ్బంది,ఉద్యోగులతో కేటీఆర్ ఇంటరాక్ట్ అయ్యారు.

# 4న సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన

మొదటిపేజీ తరువాయి..

పేర్కొంటున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ హైదరాబాద్‌లో మకాం వేసి పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులు, నియోజకవర్గ ఇన్‌చార్జీలతో సమావేశమై ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పటిష్టతకు చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు. దీంతోపాటు పార్టీ పదవులు, మంత్రివర్గ విస్తరణలో ఎవరికీ అవకాశం ఇస్తే బాగుంటుందో మీనాక్షి నటరాజన్ నియోజకవర్గాల వారిగా అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలోనే మీనాక్షి ఇచ్చే నివేదిక ఆధారంగా పిసిసి కార్యవర్గంతో పాటు- మంత్రివర్గ విస్తరణలో కూడా పలువురికి అవకాశాలు వస్తాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే జూన్ 4వ తేదీన ఈ రెండు అంశాలు కొలిక్కి వస్తాయని కాంగ్రెస్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# పోరాటంలో నష్టం జరగడం సాధారణమే

మొదటిపేజీ తరువాయి..

భారత్ తన వ్యూహాలను మార్చుకుందని, మూడు రోజుల తర్వాత పొరుగువారు కాల్పుల విరమణ ప్రకటించే ముందు నిర్ణయాత్మక ఆధిక్యాన్ని స్థాపించిందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ చెప్పారు. బ్లూమ్‌బెర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చౌహాన్ మాట్లాడుతూ.. జెట్స్ కూలిపోవడం ముఖ్యమైన విషయం కాదని, అవి ఎలా, ఎందుకు కూలిపోయాయన్నదే ముఖ్యమని చెప్పారు. తద్వారా సైన్యం తన వ్యూహాలను మెరుగు పరుచుకుని మళ్లీ దాడి చేయగలదని చెప్పారు. మే మొదటి వారంలో ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత్ యుద్ధవిమానాలను కోల్పోయిందా అనే ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. మంచి విషయం ఏంటంటే, మేము చేసిన వ్యూహాత్మక తప్పులను అర్థం చేసుకున్నాము, సరిదిద్దుకున్నాము, రెండో రోజుల్లో తర్వాత దాడిని మళ్లీ అమలు చేశాము. మేము మా అన్ని యుద్ధవిమానాలను సుదూర లక్ష్యాల వైపు నడిపామని అన్నారు. మే 7, 8, 10 తేదీల్లో పాకిస్తాన్ లోకి వెళ్లి వారి వైమానిక స్థావరాలపై ఖచ్చితమైన దాడులు నిర్వహించామని, మే 10న అన్ని రకాల ఆయుధాలతో అన్ని రకాల విమానాలను దాడులు చేశాయని చెప్పారు. అయితే, ఘర్షణ సమయంలో పాకిస్తాన్‌కి చైనా నుంచి వాస్తవ సహాయం లభించలేదని వెల్లడించారు. పాక్‌తో ఘర్షణ ఆగిపోయినప్పటికీ, మళ్లీ ఉగ్రదాడి జరిగితే భారత్ ఖచ్చితంగా నిర్ణయాత్మకంగా స్పందిస్తుందని ఆయన చెప్పారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ప్రస్తుతం ఆసియా-పసిఫిక్ భద్రతా శిఖరాగ్ర సమావేశమైన షాంగ్రిలా డైలాగ్‌కు హాజరవుతూ సింగపూర్‌లో ఉన్నారు. దీనికి ముందు, మే 11న జరిగిన మీడియా సమావేశంలో భారత వైమానిక దళం డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎయిర్ ఆపరేషన్స్, ఎయిర్ మార్షల్ ఎకె భారతి, ఆపరేషన్ సిందూర్ సమయంలో విమాన నష్టాల గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, 'పోరాటంలో నష్టాలు ఒక భాగం' అని పేర్కొన్నారు, అయితే అన్ని ఐఎఎఫ్ పైలట్లు సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చారని ధృవీకరించారు.

ఇదే విషయంపై భారత వాయుసేనలో డైరెక్టర్ జనరల్ ఎయిర్ మార్షల్ ఏకే భారతీ గతంలోనే స్పందించారు. నష్టం జరగడమనేది పోరాటంలో భాగమేనన్నారు. అయితే, వాయుసేన పైలట్లందరూ సురక్షితంగా తిరిగి వచ్చారని చెప్పారు. తాత్కాలిక కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన తర్వాత ఆపరేషన్ సిందూర్‌పై సాయుధ దళాలు ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఎయిర్ మార్షల్ ఈ విధంగా స్పందించిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ (సమయంలో పాకిస్థాన్ 600కు పైగా డ్రోన్లు ప్రయోగించినట్టు- బీఎస్ఎఫ్ గుజరాత్ ఐజీ అభిషేక్ పాఠక్ సంచలన విషయం వెల్లడించారు. అయితే వాటన్నింటినీ భారత ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లు విజయవంతంగా కూల్చేసినట్టు చెప్పారు. పౌరులకు కానీ, సెక్యూరిటీ సిబ్బందికి కానీ ఎలాంటి హాని కలుగకుండా డిఫెన్స్ మెకానిజం అద్భుత పనితీరు ప్రదర్శించిందని గాంధీనగర్‌లో మీడియాతో శనివారంనాడు మాట్లాడుతూ చెప్పారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రాథమిక విద్యకు గొడ్డలి పెట్టు

## ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు విరమించుకోవాలి: డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్

కరీంనగర్ బ్యూరో, మే 31, (ప్రజాజ్యోతి) ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్లకు అధికారమిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని



డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆవాల నరహరి, చకినాల రాంమోహన్‌లు ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూనే,మరోవైపు పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య కుదింపుకు ఉత్తర్వులు జారీ చేయడమేమిటని ప్రశ్నించారు. వేసవి కాలమంతా ఉపాధ్యాయులకు,అధికారులకు శిక్షణ మరియు బడిబాట పేరుమీద అనేక కార్యక్రమాలు చేపడుతూనే మరొకవైపు పిల్లలు తక్కువగా ఉన్నారన్న ఉద్దేశంతో టీచర్లను వేరే పాఠశాలలకు సర్దుబాటు చేయడం ద్వారా ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలపై తీవ్రమైనప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండాలని చాలా కాలంగా ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తలు, మేధావులు డిమాండ్ చేస్తున్నప్పటికీ, అందుకు భిన్నంగా విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను నియమించడం సరికాదని అన్నారు.

సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా, పదిమంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు అదేవిధంగా 60 మంది విద్యార్థుల వరకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండాలనడం పూర్తిగా అశాస్త్రీయం అసంబద్ధం అన్నారు. ఒకటి నుంచి 5వ తరగతులకు 18 సబ్జెక్టులు, 60 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యా బోధన సరైన రీతిలో చేయగలుగుతారని ప్రశ్నించారు.ఈ చర్యలన్నీ ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేటుకు అప్పగించే విధానాలే తప్ప మరొకటి కాదాన్నారు. అదే ప్రైవేటు పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండటం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు వైపు మొగ్గు చూపించడం జరుగుతున్నదన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా తరగతి ఒక ఉపాధ్యాయుడు,



ప్రతి తరగతికి ఒక గది ఉండేలాగా చూస్తూ వీటికి విరుద్ధంగా విడుదల చేసినటువంటి ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని లేకపోతే ఉద్యమ కార్యక్రమం చేపడతామని తెలియజేయడం జరిగింది.విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తి 1:30 అనేది కేవలం ఉన్నత పాఠశాలకే పరిమితం చేయాలని,ప్రాథమిక పాఠశాలకు ఈ నియమం వర్తింపజేస్తే ప్రాథమిక విద్య పూర్తిగా నిర్వీర్యం అవుతుందన్నారు.ఉన్నత పాఠశాలలో కూడా సెక్షన్ ల వారిగా ఉపాధ్యాయుల సంఖ్య నిర్ణయించాలని,భాషా ఉపాధ్యాయులను కూడా విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా సెక్షన్ ల ప్రకారం చూడాలన్నారు.ఈ చర్యలతో పాటుగా అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి,విద్యారంగానికి బడ్జెట్ పెంచి అవసరమైన మేరకు ఉపాధ్యాయుల నియామకం,మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

మొదటిపేజీ తరువాయి..

భాజపా కలవదు. కాంగ్రెస్-భారాస మాత్రమే కలిసి పనిచేశాయన్నారు. ఈ వ్యవహారంతో ప్రజలకు కూడా ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. ఈ అంశంపైచర్చించడం కూడా సరికాదన్నారు. కవిత లెటర్ పై చర్చ కాంగ్రెస్ డ్రామా.. బీఆర్ఎస్, బిజెపి పార్టీలో కలవదు.. కవిత అరెస్టుని అపడానికి బిజెపి తో కలవాలని చూసినప్పుడే దగ్గరికి రానివ్వలేదు.. కాంగ్రెస్ డైరెక్షన్ లో జరిగినదే కవిత లేఖ.. బీఆర్ఎస్ అవినీతి పార్టీ.. కుటుంబ పార్టీ మేము దగ్గరికి రానివ్వము.. కాంగ్రెస్, బిఆర్ఎస్ అడ్డుకున్నా బిజెపి ప్రస్థానం ఆగదు.. అందరికి అధికారం ఇచ్చాం.. బిజెపికి అవకాశం ఇద్దాం, అధికారం ఇద్దామన్న ఆలోచనలో తెలంగాణ సమాజం ఉంది.. కల్వకుంట్ల ఆర్ట్ ప్రోడక్షన్ లో తెలంగాణ చార్ పత్తా సినిమా నడుస్తుంది.. కవిత, కేటీఆర్, సంతోష్ , హరీష్ రావులు చార్ పత్తా అయితే కెసిఆర్ జోకర్ అని ఎద్దేవా చేశారు. మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. పాక్‌పై యుద్ధం ఇంకా కొనసాగుతుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు యుద్ధం కొనసాగుతుందని బండి సంజయ్ అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు భారత సైనికులని కించపరిచే విధంగా ఉంది.. అర్మీ ఛీఫ్ మీద మీకు విశ్వాసం లేదా అని ప్రశ్నించారు.. పహల్గాం సంఘటన



జరిగిన పదిహేను రోజులలోనే ఉగ్రవాదులని చంపాం.. ఉగ్రవాదం అంతమయ్యే వరకు యుద్ధం కొనసాగుతుంది.. అపరేషన్ సింధూర్ కొనసాగుతుంది.. పీవోకే ని కాంగ్రెస్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండిసంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోళ్ళ కోసం కేంద్రం నిధులు ఇచ్చింది.. అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్రానికి రెండు లక్షల కోట్లు ఇచ్చింది.. వరి, ఇతర పంటలకి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని తెలిపారు.. కాంగ్రెస్ వంద రోజులలో అరు గ్యారంటీ-లని అటకెక్కించింది.. అరు గ్యారంటీలు అడిగినప్పుడల్లా టాపిక్ డైవర్ట్ చేస్తుందని మండిపడ్డారు.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.. వరిధాన్యంకి బోనస్ ఇస్తానని సన్నధాన్యంకే బోనస్ ఇస్తుంది.. పద్దెనిమిది నెలల నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం, ఫార్ములా కేసు, డ్రగ్స్ ల కేసులు పత్తా లేకుండా పోయాయి.. మూటలు తీసుకెళ్ళి ఢిల్లీకి కప్పం కడుతున్నారని తెలిపారు.. రాజన్న కోడెల మరణాల విషయంపై మాట్లాడుతూ.. కోడెలని రక్షించాల్సిన బాధ్యత రాజన్న దేవస్థానందే.. కోడెలని రక్షించడానికి సరైనా ప్రణాళికలు రూపొందించాలి.. కోడెలు ఉంచే గదుల సంఖ్యలని పెంచాలని సూచించారు..వేములవాడ రాజన్న గోశాలలో కోడెలు చనిపోవడం బాధాకరం. ఈ ఘటనపై ఈవోతో మాట్లాడతాను. కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాలను విస్తరించాలి. రాజన్న ఆలయం నిధులను మాజీ సీఎం వేరే చోట ఖర్చు చేశారు.



# కేసీఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడిందన్నారు. తెలంగాణ తెచ్చినందుకా లేక తెలంగాణ కోసం పనిచేసినందుకా కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కెసిఆర్‌పై ఈగవాలినా సహించబోమని హెచ్చరించారు. జాగృతి సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయిందని, ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చామని, ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తామని అన్నారు. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలని డిమాండ్ చేశారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదన్నారు. కేసీఆర్‌కు రెండు కళ్లలా పనిచేస్తాం.. ఒక కన్ను భారాస అయితే, రెండోది జాగృతి సంస్థ. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్టే. ఈ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అంటూ నిప్పులు చెరిగారు. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్



నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. మహాధర్నాలో నోటీసుల కుట్ర మొత్తం వివరిస్తాం. గోదావరి-కావేరీ లింకేజీతో నదీ జలాలు తెలంగాణకు శాశ్వతంగా దూరమవుతాయి. బనకచర్ల ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లు తీసుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారు? నదుల అనుసంధానాన్ని కేసీఆర్ వ్యతిరేకించారు. తుపాకుల గూడెం వద్ద రివర్ లింకేజీ ఉండాలని ఆయన సూచించారు. ఇచ్చంపల్లి వద్ద రివర్ లింకేజీ పెడతామని కేంద్రం చెప్పింది. జూన్ 2న నదీ జలాలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టాలని డిమాండ్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్, కేసీఆర్ ఫొటోలతో తెలంగాణ జాగృతి బ్యానర్ పెట్టారు. కొత్త కార్యాలయంలో బీఆర్ అంబేడ్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా ఫులే, సావిత్రిబాయి ఫులే విగ్రహాలతో పాటు- అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు- చేశారు. తెలంగాణ అవతరణ దినోత్సవం నాడు అమరవీరులకు రేవంత్ నివాళు లర్పించాలి. నివాళులర్పించని వారికి కుర్చీలో కూర్చునే అర్హత లేదు. ఉద్యమకారులపైకి గన్ తీసుకెళ్లిన వాళ్లు.. ప్రస్తుతం రాష్ట్రానికి సీఎం అయ్యారు. తెలంగాణ పథకాలకు తెలంగాణ వారి పేర్లే పెట్టాలి. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి.. రాజీవ్ యువవికాసం అని కాదు. వేరే రాష్ట్రం తెలంగాణ నీళ్లు తీసుకెళ్తుంటే మాట్లాడలేని పరిస్థితి రేవంత్‌ది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై రేవంత్ ఎందుకు మాట్లాడటం లేదు. గోదావరి నీళ్లు శాశ్వతంగా దూరం కాబోతున్నాయి. ఏపీ ప్రయోజనాల కోసమే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పిడికిలి బిగిస్తేనే తెలంగాణ వచ్చింది. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ.. జూన్ 4న ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా చేపడుతున్నాం. గోదావరి జలాల్లో వాటా కాపాడకపోతే.. తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుందని అన్నారు. కేంద్రం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని,లేకుంటే రైలురోకోలాంటికార్యక్రమాకలు వెనకాడమని అన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో స్కామ్

మొదటిపేజీ తరువాయి..

అధ:పాతాళానికి వెళ్తున్నాయని ఆక్షేపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం తన అనుచరులకు ఇచ్చే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చాలామంది పేద పిల్లలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. అందరికంటే పెద్ద మాదిగ,పెద్ద మాల తానే అని రేవంత్ రెడ్డి అంటారని.. కానీ పేద పిల్లలు టాయిలెట్స్ వాళ్లే కడుక్కోవాలని ఐఏఎస్ అధికారితో ఎలా చెప్పిస్తారని ప్రశ్నించారు. ఎస్సీలు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని మాజీ సీఎం కేసీఆర్ గురుకులాలు ఏర్పాటు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తుచేశారు. రేవంత్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాల పట్ల వివక్షతో వ్యవహరిస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తల్లిదండ్రులను కూర్చోబెట్టి మాట్లాడలేని అధికారులను సాంఘిక సంక్షేమ శాఖలో ఎందుకు నియమించారని ప్రశ్నించారు. గురుకుల విద్యార్థిని ఆగసార నందినికి గోల్డ్ మెడల్ వస్తే సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు నగదు ప్రోత్సాహం ఇవ్వరని నిలదీశారు. గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాల సిబ్బందిని తొలగిస్తున్నారని చెప్పకొచ్చారు. గౌలిదొడ్డిలో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులను బయటకు పంపాలని ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నేతలం గురుకుల బాట చేపడితే తమను లోపలికి రానివ్వలేదని మండిపడ్డారు. ఇదేనా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగం చేతిలో పట్టు-కుని చెబుతున్న రాజ్యాంగ నీతి అని ప్రశ్నించారు. సంపన్న వర్గాల పిల్లలకు ఒక రూల్ పేద పిల్లలకు ఒక రూలా అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఎస్సీలకు బాయ్స్, గర్ల్స్‌కు ఒకే చోట తరగతులు ఉండకూడదని ప్రభుత్వం అంటోందని.. అమ్మాయిలకు భువనగిరిలో సైనిక స్కూల్ ఏర్పాటు- చేస్తే దాన్ని ఎందుకు మూసివేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 30 గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలను కేసీఆర్ ఏర్పాటు-చేశారని గుర్తుచేశారు. ఈ రోజు డిగ్రీ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదని అన్నారు. గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలు మూతపడే విధంగా రేవంత్ రెడ్డి, అలుగు వర్షిని



కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. గురుకుల భవనాలు కట్టడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం స్థలం ఇచ్చిందని గుర్తుచేశారు. గురుకుల ఇంటర్ కాలేజీల్లో విద్యార్థులు ఫెయిల్ అయితే ప్రభుత్వం ఎందుకు సప్లమెంటరీ ఫీజు కట్టలేదని ప్రశ్నించారు. గురుకులాల విద్యార్థులు రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ దగ్గరకు వెళ్తే ఆయన ఏం చేయలేకపోయారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. గురుకులాల అసిస్టెంట్ కేర్ టేకర్స్‌ను అలుగు వర్షిని తొలగించారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో గురుకులాల్లో సమ్మర్ క్యాంపులు పెట్టారని.. రేవంత్‌రెడ్డి పాలనలో సమ్మర్ క్యాంపులను రద్దు చేశారని ధ్వజమెత్తారు. అందాల పోటీలకు వచ్చిన వారికి 30 తులాల బంగారం ఇవ్వడానికి రేవంత్ ప్రభుత్వానికి బడ్జెట్ వస్తుంది.. కానీ పేద పిల్లల చదువుకు మాత్రం బడ్జెట్ లేదా అని నిలదీశారు. గురుకులాల్లో ఔట్ సోర్సింగ్, పార్ట్ -టైమ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. మంత్రులు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, ఎస్సీ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని ఎందుకు నిలదీయడం లేదని అడిగారు. కాంగ్రెస్‌లోని దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు బానిస బతుకులు ఎందుకు బతుకుతున్నారని ప్రశ్నించారు. పేద ప్రజలపై బాధ్యత లేని అధికారులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. గురుకులాలు రాష్ట్రంలో ప్రమాదంలో ఉన్నాయని హెచ్చరించారు. గురుకులాలను కాపాడుకోవాల్సిన అవసరం రాష్ట్రంలో ఉందని చెప్పారు. టాయిలెట్లను విద్యార్థులు కడగాలని ఆదేశాలు ఇచ్చిన అలుగు వర్షినిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలుగు వర్షినిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967